RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 45, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, మంగళవారం - 20 - మే - 2025 , వెల రూ.5/-

## 'మిమ్మల్ని క్షమాపణలు ఎవరు అడిగారు?'

మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై సుప్రీం తీవ్ర ఆగ్రహం

క్షమాపణలు చెప్పామంటే దానికో అర్థం ఉండాలి

విచారణ నుంచి తప్పించుకోవడానికి మొసలి కన్నీరు కార్చొద్దు




2లో

కల్నల్ ఖురేషిపై చేసిన వ్యాఖ్యలకు విచారణ ఎదుర్కోవాల్సిందే

ముగ్గురు ఐపీఎస్ అధికారులతో సిట్ ఏర్పాటు చేయాలంటూ ఆదేశం

## భారత్ ధర్మసత్రం కాదు

140 కోట్ల జనాభాతో ఇప్పటికే సతమతం



2లో

దేశ బహిష్కరణను ఆపాలన్న శ్రీలంక జాతీయుడి పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు

నెల రోజుల్లో అక్రమ వలసదారులను గుర్తించండి: రాష్ట్రాలకు కేంద్రం సూచన

## ఆపరేషన్ సిందూర్‌లో టీ-72 యుద్ధ ట్యాంకుల కీలక పాత్ర!

ఆ రోజు ఏం జరిగిందో చెప్పిన ఆర్మీ అధికారి

ఎల్ఓసీ వెంబడి టీ-72 ట్యాంకులు, బీఎంపీ-2 వాహనాల మోహరింపు



చొరబాట్లకు ఉపయోగిస్తున్న పోస్టులను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడి

ఆయుధ సంపత్తిని పరిమితంగా ఉపయోగించినట్లు వెల్లడి

## ఆపరేషన్ సిందూర్ అంశంలో జైశంకర్‌పై రాహుల్ వ్యాఖ్యలు..

### తీవ్రంగా స్పందించిన విదేశాంగ శాఖ



- ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ ఆరోపణల ఖండన
- దాడికి ముందే పాక్‌కు సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- జైశంకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందన్న కేంద్రం
- రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమన్న బీజేపీ, పీఐబీ
- ఆపరేషన్ మొదలయ్యాకే సమాచారం ఇచ్చామని వివరణ

ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్' కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఆపరేషన్ ప్రారంభానికి ముందే పాకిస్థాన్‌తో పాటు ఇతర దేశాలకు సమాచారం అందించారని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చెప్పినట్లుగా కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేసింది. ఇది పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్‌ను మిగతా..2లో



## ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధం ఫోన్‌లో మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్

మాస్కో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దాదాపు 2 గంటలపైనే ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. ఇటీవలే టర్కీలో రెండు దేశాల మధ్య నేరుగా చర్చలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. "రష్యా ఒక శాంతి ఒప్పందం కోసం ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంది. అందుకు అమెరికా అధ్యక్షుడు మిగతా..2లో

## సీఎం చంద్రబాబు చొరవను ప్రశంసిస్తూ బిల్ గేట్స్ లేఖ

- సీఎం చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ లేఖ
- బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వ ఒప్పందం
- ఒప్పందం కోసం సీఎం చూపిన



చొరవకు బిల్ గేట్స్ ప్రశంస

- వ్యవసాయం, పేదలకు విద్య, ఆరోగ్యంపై ఒప్పందం
- సీఎం దూరదృష్టి అమోఘమన్న బిల్ గేట్స్
- పాలనలో టెక్నాలజీ వినియోగంపై సీఎం ఆసక్తికి అభినందన

## రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

- సీఎస్, డీజీపీలకు పవన్ కళ్యాణ్ లేఖ
- తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్న పవన్
- రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరుల ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- దేశ భద్రత, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టీకరణ



అమరావతి: జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోలీస్ శాఖ, పరిపాలనా శాఖలకు సూచించారు. ఈ మేరకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, రాష్ట్ర డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం వచ్చిందనీ, దీనిపై సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని చెప్పారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐఎస్ తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘా వర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో మన రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటివారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తమై, ఎక్కడైనా ఉగ్ర నీడలు, మిగతా..2లో

## మరోసారి కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు పొడిగింపు



హైదరాబాద్: తెలంగాణ సర్కార్ మరోసారి కాళేశ్వరం కమిషన్ విచారణ గడువును పొడిగించింది. ఈనెల 31వ తేదీతో కమిసన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో దానిని జూలై 31వ తేదీ వరకూ పొడిగిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజి కుంగిపోయిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల బ్యారేజీల్లో అవకతవకలపై ఉమ్మడి ఏపీ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును మరోసారి పొడిగించింది. తొలుత ఈనెల(మే నెల)లోనే తుది రిపోర్ట్ ఇస్తామని కమిషన్ లీక్ ఇచ్చినప్పటికీ.. జూలై 31వ తేదీ వరకూ పొడిగించడంతో విచారణపై ఉత్కంఠ నెలకొంది. ప్రజాప్రతినిధులకు నోటీసులు ఇచ్చి విచారణ చేస్తారనే చర్చ నడుస్తోంది.



## కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు

2లో



## తెలంగాణలో 77 మంది డీఎస్పీల బదిలీలు

రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో పోలీసు అధికారుల బదిలీ

మొత్తం 77 మంది డీఎస్పీలు, ఏసీపీలకు స్థానచలనం

## రూ.12,600 కోట్లతో గిరిజన సంక్షేమ పనులు

- పహల్గామ్ ఘటన అనంతరం దేశవ్యాప్తంగా అదే చర్చ జరిగింది: రేవంత్ రెడ్డి
- నల్లమల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక
- నల్లమల రైతులకు ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు
- పోడు భూములను సాగులోకి తెచ్చేందుకు చర్యలు
- అచ్చంపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం




హైదరాబాద్: పహల్గామ్ ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ దేశవ్యాప్తంగా జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనతను గుర్తు చేశారు. 50 ఏళ్లు గడిచినా ఇందిరాగాంధీ పేరును ప్రజలు తలుచుకుంటున్నారంటే ఆమె పాలన ఎంత గొప్పదో అర్థమవుతుందన్నారు. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. నల్లమల ప్రాంత సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై 'నల్లమల డిక్లరేషన్'ను కూడా ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి, నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ. 12,600 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించారు. ఒకప్పుడు వెనుకబాటుకు నిలయంగా ఉన్న నల్లమల ప్రాంతం నుంచి ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడటం గర్వకారణంగా ఉందని, తన గుండె ఉప్పొంగిపోతోందని ఆయన అన్నారు. తాను పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని సగర్వంగా చెప్పుకుంటానని, కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు నిర్మించాలన్నా ఒకప్పుడు పాలమూరు బిడ్డలనే పిలిచేవారని, వారు నిర్మించిన ప్రాజెక్టులే నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయని సీఎం గుర్తుచేశారు. నల్లమల ప్రాంత రైతులందరికీ ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు అందిస్తామని, మిగతా..2లో

## నీళ్లు లేని ఫైరింజన్లు, మాస్కులు లేని సిబ్బంది

- చార్మినార్ గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన కేటీఆర్
- అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ భద్రతపై లేదని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్
- అగ్నిమాపక వ్యవస్థలో లోపాలున్నాయని, సమీక్షించాలని సూచన
- హోంమంత్రి హోదాలో సీఎం రావాలని, బాధితులకు భరోసా ఇవ్వాలన్న కేటీఆర్

హైదరాబాద్: గుల్జార్ హౌస్ లో అగ్నిప్రమాదం సంభవించిన ప్రదేశానికి ఫైరింజన్లు చేరుకున్నా వాటిలో నీళ్లు లేకపోవడం దారుణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర



ప్రభుత్వం అందాల పోటీలపై చూపిస్తున్న శ్రద్ధను అగ్ని ప్రమాదాల నివారణపై కూడా చూపాలని సూచించారు. ఇలాంటి దుర్ఘటనల్లో ఇంకో ప్రాణం పోకుండా చూడాల్సిన మిగతా..2లో

## అందాల పోటీలకు రూ. 300 కోట్లు... పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?

కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పుష్కర స్నానం ఆచరించిన బండి సంజయ్



2లో

పుష్కరాల ఏర్పాట్లకు రూ.35 కోట్లు చాలా తక్కువని విమర్శ

యూపీలో కుంభమేళాను బీజేపీ ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు

## అందాల పోటీలకు రూ. 300 కోట్లు...
# పుష్కరాలకు రూ. 35 కోట్లేనా?



హైదరాబాద్: పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో స్నానం చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద పుష్కర పండుగకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 35 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏర్పాట్లకు ఏమాత్రం సరిపోదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో జరిగిన కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు వస్తే, అక్కడి బీజేపీ ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించి ఘనంగా నిర్వహించిందని బండి సంజయ్ గుర్తుచేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే, పుష్కరాలను కుంభమేళా తరహాలో కోట్లాది మంది భక్తులను తరలించి ఎంతో వైభవంగా నిర్వహించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు. “అందాల పోటీలకు రూ. 300 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రూ.35 కోట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం?” అని ఆయన ప్రశ్నించారు. పుష్కరాలను కేవలం ఈ ప్రాంతానికే పరిమితం చేయడం సరైన పద్ధతి కాదని, వచ్చే పుష్కరాలకైనా ఎక్కువ బడ్జెట్ కేటాయించి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడంతో ఈ ప్రాంతానికి చెడ్డపేరు వచ్చిందని, కనీసం ఈ పుష్కరాల ద్వారానైనా మంచి పేరు రావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణలో 77 మంది డీఎస్పీల బదిలీలు

తెలంగాణ: రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో సోమవారం భారీ మార్పులు చోటుచేసు కున్నాయి. డీజీపీ జితేందర్ కీలక ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డీఎస్పీ, ఏసీపీ స్థాయి అధికారులను బదిలీ చేశారు. ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా కొందరికి నూతన పోస్టింగులు కేటాయించగా, మరికొందరిని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. పోలీసు శాఖలో పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన ఈ బదిలీల్లో పలువురు కీలక అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. జగిత్యాల సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్డీపీవో)గా ఎన్. వెంకటస్వామి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ విభాగం డీఎస్పీగా డి. రఘుచందర్‌కు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ నగరంలోని కీలక ప్రాంతాల్లో కూడా మార్పులు జరిగాయి. బాలానగర్ ఏసీపీగా పి. నరేశ్ రెడ్డి, శంషాబాద్ ఏసీపీగా వి. శ్రీకాంత్ గౌడ్, మాదాపూర్ ఏసీపీగా సీహెచ్ శ్రీధర్, చిక్కడపల్లి ఏసీపీగా సీహెచ్ శ్రీకాంత్‌లను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అదేవిధంగా, మేడ్చల్ ఏసీపీగా సీహెచ్ శంకర్ రెడ్డి, సంతోష్ నగర్ ఏసీపీగా సుఖ్‌దేవ్ సింగ్, మలక్‌పేట ఏసీపీగా సుబ్బరామిరెడ్డి, హుస్నాబాద్ ఏసీపీగా సదానందం, హైదరాబాద్ గాంధీనగర్ ఏసీపీగా ఏ. యాదగిరి బదిలీ అయ్యారు. కొంతమంది అధికారులను ప్రస్తుత స్థానాల నుంచి బదిలీ చేసి, డీజీపీ కార్యాలయంలో తక్షణమే రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. వీరిలో చిక్కడపల్లి ఏసీపీగా పనిచేస్తున్న ఎల్. రమేశ్ కుమార్, మేడ్చల్ ఏసీపీ బి. శ్రీనివాస్ రెడ్డి, సంతోష్‌నగర్ ఏసీపీ ఎండీ గౌస్, మలక్‌పేట ఏసీపీ జి. శ్యామ్ సుందర్, హుస్నాబాద్ ఏసీపీ వి. సతీశ్‌లు ఉన్నారు. ఈ బదిలీలు పోలీసు శాఖలో సాధారణ పరిపాలన ప్రక్రియలో భాగంగా జరిగినట్లు తెలుస్తోంది.

## ఆపరేషన్ సిందూర్‌లో టీ-72 యుద్ధ ట్యాంకుల కీలక పాత్ర!
## ఆ రోజు ఏం జరిగిందో చెప్పిన ఆర్మీ అధికారి

ఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన దారుణ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన “ఆపరేషన్ సిందూర్”లో టి-72 యుద్ధ ట్యాంకులు కీలక పాత్ర పోషించాయి. మే 7న జరిగిన ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని, వారి చొరబాటు మార్గాలను ధ్వంసం చేసినట్లు ఓ సీనియర్ ఆర్మీ అధికారి ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ చర్య వంద మందికి పైగా ఉగ్రవాదుల మృతికి దారితీసింది. భద్రతా కారణాల దృష్ట్యా పేరు వెల్లడించని ఓ కల్నల్ మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌కు ముందే టి-72 ట్యాంకులను, బిఎంపి-2 సాయుధ సిబ్బంది వాహనాలను నియంత్రణ రేఖ వెంబడి మోహరించినట్లు తెలిపారు. సైన్యం గుర్తించిన నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించడమే వీటి ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. “ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడే మార్గాలను ధ్వంసం చేయడం మా ప్రాథమిక లక్ష్యం. చొరబాట్లకు సహకరిస్తున్న శత్రు పోస్టులపై కూడా దాడి చేశాం. ఏయే పోస్టులను శత్రువులు చొరబాట్ల స్థావరాలుగా ఉపయోగిస్తున్నారో మాకు తెలుసు. పక్కా సమాచారంతోనే లక్ష్యాలను ఛేదించాం” అని ఆయన తెలిపారు. టి-72 ట్యాంకులు అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలవని, అయితే ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ఉండేందుకు వీటిని చాలా పరిమితంగా ఉపయోగించినట్లు కల్నల్ పేర్కొన్నారు. “టి-72 ట్యాంకులకు 125 ఎంఎం గన్లు అమర్చి ఉంటాయి. మా వద్ద 4000 మీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగల క్షిపణులు ఉన్నాయి. కాల్పుల విరమణ ఉల్లంఘనలను ఎదుర్కోవడానికి మా ఆయుధ సంపత్తిలో చాలా తక్కువ భాగాన్ని మాత్రమే ఉపయోగించాం. 300 ఎంఎం గన్లు, 4000 మీటర్ల రేంజ్ క్షిపణులు శత్రువుపై విధ్వంసకర ప్రభావం చూపగలవు” అని ఆయన చెబుతూ, భారత్ చాలా సంయమనంతో వ్యవహరించిందని సూచించారు. ఎప్పుడు ఆదేశాలు వచ్చినా రంగంలోకి దిగేందుకు సైనికులు, ఆయుధ సంపత్తి సిద్ధంగా ఉన్నాయని కూడా ఆయన స్పష్టం చేశారు.

# ‘మిమ్మల్ని క్షమాపణలు ఎవరు అడిగారు?’
## మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై సుప్రీం తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో కీలక భూమిక పోషించిన కల్నల్ ఖురేషీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు(సోమవారం, మే 19) విచారణలో భాగంగా విజయ్ షా చెప్పిన క్షమాపణలపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ‘క్షమాపణలు ఏమిటి..?, అవి ఏ రకమైన క్షమాపణలు. క్షమాపణలు చెబుతున్నామంటే దానికి ఎంతో కొంత అర్థం ఉండాలి. ఇది విచారణ నుంచి బయటపడటానికి కార్చే మొసలి కన్నీరా?, మీకు ఎలాంటి క్షమాపణ ఉంది?, మిమ్మల్ని కోర్టు క్షమాపణలు చెప్పమని అడిగిందా?, మరి ఎందుకు క్షమాపణలు చెబుతున్నారు?, మీరు ఆ మహిళా అధికారిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన తర్వాత మీరు నిజాయితీగా క్షమాపణలు కోరిన సందర్భం ఏమైనా ఉందా?, మరి ఇక్కడ ఎందుకు మాకు క్షమాపణలు చెబుతున్నారు?’అంటూ జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. అదే సమయంలో విజయ్ షాపై దర్యాప్తు చేపట్టేందుకు ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన స్పెషల్ ఇన్వెస్టిగేటింగ్ టీమ్(సిట్) ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఆ సిట్ ను రేపటి(మంగళవారం) ఉదయానికల్లా ఏర్పాటు చేయాలంటూ ఆదేశాల్లో పేర్కొంది. ఒక మహిళా అధికారిని నియమించి మే 28 నాటికి నివేదిక సమర్పించాలని కోర్టు స్పష్టం చేసింది.

అసలేమిటీ వివాదం?

మంత్రి విజయ్ షా గత మంగళవారం(మే 13వ తేదీ)ఓ సాంస్కృతిక కార్యక్రమంలో ప్రసంగించారు. కల్నల్ సోఫియా ఖురేషీ ఉగ్రవాదుల సోదరి అనే అర్థం వచ్చేలా మాట్లాడారు. ‘‘జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు హిందువుల బట్టలు విప్పి, మతం నిర్ధారించుకొని కాల్చి చంపారు. ఉగ్రవాదుల బట్టలు మనం విప్పలేకపోయాం. కాబట్టి వారి మతానికి చెందిన ఒక సోదరిని(సోఫియా ఖురేషీ) పంపించాం. మా సోదరీమణులను ఉగ్రవాదులు వితంతవులుగా మార్చారు. అందుకే మీ మతంలోని ఒక సోదరి మిమ్మల్ని వివస్త్రలుగా మారుస్తుంది. పహల్గాం ఉగ్రవాద దాడి పట్ల ప్రతీకారం తీర్చుకోవడానికి ఉగ్రవాదుల సోదరిని పాకిస్తాన్‌పైకి పంపవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరూపించారు”అని విజయ్ షా పేర్కొన్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆయన వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలకు అతీతంగా మాజీ సైనికాధికారులు కూడా ఖండించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# భారత్ ధర్మసత్రం కాదు
## 140 కోట్ల జనాభాతో ఇప్పటికే సతమతం

న్యూఢిల్లీ: ప్రపంచంలోని శరణార్థులకు ఆశ్రయం కల్పించడానికి భారత దేశం ధర్మసత్రం కాదని సుప్రీంకోర్టు సోమవారం వ్యాఖ్యానించింది. ఇప్పటికే 140 కోట్ల జనాభాతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంది. శ్రీలంకకు చెందిన తమిళ పౌరుడు దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం దోషి అని మద్రాస్ హైకోర్టు గతంలో తీర్పు చెప్పింది. ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.

ఈ శిక్షా కాలం పూర్తయిన తర్వాత ఆయనను దేశం నుంచి బహిష్కరించాలని ఆదేశించింది. ఈ తీర్పును పిటిషనర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై సుప్రీంకోర్టు సోమవారం విచారించింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, పిటిషనర్ శిక్షా కాలం అనంతరం దాదాపు మూడేళ్ల నుంచి నిర్బంధంలో ఉన్నారని చెప్పారు. ఆయనను దేశం నుంచి పంపించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. వీసాపై భారత్‌లోకి వచ్చిన ఆయన తిరిగి శ్రీలంకకు వెళితే, ఆయనకు తీవ్రమైన ముప్పు ఎదురవుతుందని చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, ‘ఇక్కడ స్థిరపడటానికి మీకు ఉన్న హక్కు ఏమిటి?’ అని ప్రశ్నించింది. న్యాయవాది బదులిస్తూ, పిటిషనర్ శరణార్థి అని, ఆయన భార్య, పిల్లలు ఇప్పటికే భారత్‌లో స్థిరపడ్డారని తెలిపారు. ధర్మాసనం బదులిస్తూ, పిటిషనర్‌ను చట్ట ప్రకారమే నిర్బంధించారని, ఈ విషయంలో రాజ్యాంగంలోని అధికరణ 21 ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేసింది. అధికరణ 19 ప్రకారం భారత దేశంలో స్థిరపడే హక్కు కేవలం భారత పౌరులకు మాత్రమే ఉందని వివరించింది. శ్రీలంకకు వెళ్లడం పట్ల ఆందోళన ఉంటే వేరొక దేశానికి వెళ్లాలని చెప్పి, పిటిషన్‌ను తిరస్కరించింది.

## నెల రోజుల్లో అక్రమ వలసదారులను గుర్తించండి: రాష్ట్రాలకు కేంద్రం సూచన

దేశవ్యాప్తంగా అక్రమ వలసదారుల గుర్తింపు, నిర్బంధం, బహిష్కరణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. బంగ్లాదేశ్, మయన్మార్‌ల నుంచి అక్రమంగా భారత్‌లోకి వచ్చినవారిని గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అనుమానిత అక్రమ చొరబాటుదారుల గుర్తింపు పత్రాలను తనిఖీ చేసేందుకు లేదా దేశం నుంచి బహిష్కరించే ప్రక్రియను ప్రారంభించేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు 30 రోజుల గడువు ఇచ్చింది. దీని కోసం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు గల చట్టబద్ధ అధికారాలను వినియోగించాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది.

# రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై అప్రమత్తత అవసరం

మొదటి పేజి తరువాయి



ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల పరిధిలో ఈ తరహా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో సుదీర్ఘమైన సముద్ర తీరం ఉంది. కాబట్టి తీర ప్రాంత నిఘా, తీర ప్రాంత రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం అని ఆ లేఖలో పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్ర దాడులు, తదనంతర పరిణామాలతో దేశ అంతర్గత భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకునే విషయంలో రాష్ట్రంలోని అక్రమ వలసదారులు, ఉగ్రవాద సానుభూతిపరులపై ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసరించి మరింత లోతుగా విచారణ చేపట్టాలని కోరారు. గతంలో రాష్ట్రంలో ఏవైనా ఉగ్ర కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై పూర్తి స్థాయి అప్రమత్తత అవసరం అని.. ఉత్తరాంధ్ర, గోదావరి, మన్యం జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. స్లీపర్ సెల్స్, తీవ్రవాద సానుభూతిపరుల ఉనికిని గుర్తించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా ఉంచి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని పవన్ తన లేఖలో తెలిపారు. తన లేఖలో రోహింగ్యాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గుంటూరుతోపాటు ఇతర జిల్లాల్లోనూ రోహింగ్యాల ఉనికిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. వీరిలో కొందరికి రేషన్, ఆధార్, ఓటర్ కార్డులు ఉన్నాయనే సమాచారం వస్తోందని.. ఇది ఆందోళనకర పరిణామం అని తెలిపారు. ఈ క్రమంలో కొన్ని సూచనలు చేశారు. అనుమానితుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ మొదలైన గుర్తింపు పత్రాలు కలిగి ఉన్నారా? లేదా? అనుమానిత వ్యక్తులు ప్రభుత్వ శాఖల నుంచి ఐడీ కార్డులు, ధ్రువపత్రాలు పొంది ఉంటే వాటిని ఎలా పొందారు? వారికి ఆశ్రయం ఎవరు ఇచ్చారు? స్థానికంగా వారికి ఎవరు సౌకర్యాలు కల్పిస్తున్నారు? వారికి సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థల గుర్తింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని స్పష్టం చేశారు. జాతీయ భద్రత, ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంతాంశంగా పరిగణించి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నేళ్ళ కిందట గుంటూరు, గతేడాది రాయలసీమ ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకుందని... ఈ విషయాన్నీ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన పోలీసులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దేశ భద్రత, రక్షణ అనేవి ఈ తరుణంలో అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని చెబుతూ... రాష్ట్ర పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలతోపాటు అంతర్గత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తే కేంద్ర ప్రభుత్వ చర్యలకి రాష్ట్రం సహకారం తోడవుతుందన్నారు.

గతంలోనూ ప్రస్తావించిన పవన్ కల్యాణ్

కానాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణా అంశంపై గతేడాది నవంబర్ నెలలో పరిశీలనకు వెళ్ళిన సందర్భంలోనూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ అంతర్గత భద్రతను ప్రస్తావించారు. కాకినాడ జిల్లా రెవెన్యూ, పోలీస్, పోర్టు అధికారులతో మాట్లాడుతూ తీర ప్రాంతంలో నిఘా వ్యవస్థ సక్రమంగా లేని పక్షంలో అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ వెంటనే సానుకూలంగా స్పందించింది. అందుకు అనుగుణంగా కేంద్ర నిఘా వర్గాలు తక్షణమే చర్యలకు ఉపక్రమించాయి.

# నీళ్లు లేని ఫైరింజన్లు, మాస్కులు లేని సిబ్బంది

మొదటి పేజి తరువాయి



ప్రాణం పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలోని గుల్జార్‌హౌస్ లో జరిగిన ఘోర అగ్నిప్రమాద స్థలాన్ని కేటీఆర్ సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “రాజకీయాలు చేయడానికి నేను ఇక్కడికి రాలేదు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడటంపై ప్రధానంగా దృష్టి సారించాలి” అని స్పష్టం చేశారు. కేవలం ఐదు లక్షల రూపాయల పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదని, ప్రాణ నష్టం జరగకుండా చూడటమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. “ముఖ్యమంత్రే హోం శాఖను కూడా పర్యవేక్షిస్తున్నందున, ఆయన స్వయంగా ఇలాంటి ఘటనా స్థలాలకు వస్తే అధికారులు మరింత బాధ్యతాయుతంగా, చురుగ్గా పనిచేయడానికి ఆస్కారం ఉంటుంది” అని కేటీఆర్ సూచించారు. వేసవి కాలం ప్రారంభం కావడానికి ముందే అగ్నిమాపక శాఖ అధికారులతో ప్రభుత్వం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఆయన కోరారు. “అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ, వాటిలో నీళ్లు లేవని తెలిసింది. అలాగే, సిబ్బందికి సరైన రక్షణ మాస్కులు కూడా అందుబాటులో లేకపోవడం విచారకరం. ప్రమాద స్థలానికి వచ్చిన అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం” అంటూ కేటీఆర్ ప్రభుత్వ లోపాలను ప్రస్తావిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగర చరిత్రలో ఇదే అత్యంత భారీ అగ్ని ప్రమాదమని పేర్కొన్న కేటీఆర్, “నిన్నటి రోజు అత్యంత దుర్భరమైనది. బాధితులు, మృతుల కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణించడానికి కూడా మాటలు రావడం లేదు” అని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుటుంబ సమేతంగా శ్రీ ఆంజనేయ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు ముఖ్యమంత్రి గారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ముఖ్యమంత్రి గారు రాక సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దామోదర రాజనర్సింహ గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, జూపల్లి కృష్ణారావు గారు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, కొండా సురేఖ గారు, పొన్నం ప్రభాకర్ గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, ధనసరి అనసూయ సీతక్క గారు, లోక్‌సభ సభ్యులు మల్లు రవి గారు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చొరవను ప్రశంసిస్తూ బిల్ గేట్స్ లేఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుడు బిల్ గేట్స్ లేఖ రాశారు. ఏపీ ప్రభుత్వం ఇటీవల బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇండియాతో కీలక ఒప్పందం చేసుకోవడంలో సీఎం చంద్రబాబు చూపిన చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పలు రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని బిల్ గేట్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇండియా విభాగంతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవలే ఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటన విజయవంతం కావడం, కీలక ఒప్పందాలు కుదరడం పట్ల బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేకంగా లేఖ రాసి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి, రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకోవడం చంద్రబాబు విజన్ కు నిదర్శనమని బిల్ గేట్స్ తన లేఖలో కొనియాడారు. పరిపాలనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించి, వాటి ద్వారా ప్రభుత్వ సేవలను మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఆసక్తి చూపుతున్నారని బిల్ గేట్స్ ప్రస్తావించారు. గేట్స్ ఫౌండేషన్‌తో కుదిరిన ఈ ఒప్పందం ద్వారా ఎంపిక చేసుకున్న రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అద్భుతమైన పురోగతి సాధిస్తుందన్న పూర్తి విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫౌండేషన్ నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కూడా బిల్ గేట్స్ హామీ ఇచ్చారు.

## ఆపరేషన్ సిందూర్ అంశంలో జైశంకర్‌పై రాహుల్ వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన విదేశాంగ శాఖ

మొదటి పేజి తరువాయి



ఇది పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన తొలి దశలోనే, అంటే ఆపరేషన్ మొదలైన తర్వాత, పాకిస్థాన్‌తో పాటు ఇతర సంబంధిత దేశాలకు సమాచారం అందించినట్లు కేంద్రమంత్రి జైశంకర్ తెలిపారని విదేశాంగ శాఖ వివరించింది. అయితే, దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లిందని, దీనివల్ల పాకిస్థాన్ అప్రమత్తమైందని కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ ఆరోపించడం పూర్తిగా నిరాధారమని పేర్కొంది. జైశంకర్‌పై రాహుల్ గాంధీ చేస్తున్నవి అసత్య ఆరోపణలని తెలిపింది. బీజేపీ కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టింది. కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇటువంటి వ్యాఖ్యలు చేస్తోందని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను బీజేపీ ఈ సందర్భంగా గుర్తు చేసింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా, భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం హెచ్చరించినట్లు లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నారని బీజేపీ తెలిపింది. కేంద్రమంత్రి జైశంకర్ విదేశాల్లో ఉన్న సమయంలో ఆయనపై కాంగ్రెస్ ఇలాంటి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ మండిపడింది. మరోవైపు, పీఐబీ సైతం కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి జైశంకర్ ఆపరేషన్‌కు ముందు సమాచారం ఇచ్చినట్లు ఎక్కడా ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ, ‘ఆపరేషన్ సిందూర్’ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని, పాకిస్థాన్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా చేయడం వల్ల పాకిస్థాన్ ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆయన ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం గట్టిగా ఖండించింది.

## ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించేందుకు సిద్ధం
# ఫోన్‌లో మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్

మొదటి పేజి తరువాయి



‘‘రష్యా ఒక శాంతి ఒప్పందం కోసం ఉక్రెయిన్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంది. అందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో అంగీకరించాము. అయితే శాంతి స్థాపనకు సంబంధించి పలు నియమాలు ఉన్నాయి. అందులో ఈ ఒప్పందం ఎప్పటికి జరగవచ్చో వంటి అంశాలు సైతం ఉన్నాయి” అని రిపోర్టర్లతో పుతిన్ పేర్కొన్నారు. శాంతి స్థాపన పురోగతికి కాల్పుల విరమణ ఒప్పందం నిబంధనలు సైతం నిర్ణయించాల్సి ఉంటుందని పుతిన్ తెలిపారు. అందులో దాని వ్యవధి ఉంటుందన్నారు. మరోవైపు ఉక్రెయిన్, దాని మిత్రదేశాలు తక్షణమే 30 రోజుల పాటు కాల్పులు విరమణ చేయాలని రష్యాను కోరాయి. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలు ప్రారంభానికి మద్దతు ఇచ్చినందుకు ట్రంప్‌నకు పుతిన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. శాంతి స్థాపన పురోగతికి పలు సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ రష్యా నిబద్ధతను ట్రంప్ అంగీకరించినట్లు పుతిన్ తెలిపారు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య చర్చలు సరైన దిశలోనే సాగుతున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే శాంతి స్థాపన అనేది సంఘర్షణలకు మూల కారణాలను పరిష్కరించడంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇరుదేశాల్లో శాంతి కోసం ఉత్తమమైన మార్గాలను వెతకడం ప్రస్తుతం ముఖ్యమని పేర్కొన్నారు. ఈ ఫోన్ కాల్ అనంతరం ట్రంప్ స్పందించారు. రష్యా, ఉక్రెయిన్‌లు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా అధ్యక్షుడితో ఫోన్ కాల్ అద్భుతంగా సాగినట్లు తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పంద అంశం పురోగతిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యూరోపియన్ నేతలతో ట్రంప్ మాట్లాడారు. ఈమేరకు సోషల్ మీడియాలో అమెరికా అధ్యక్షుడు పోస్టు చేశారు. ‘రెండు దేశాల మధ్యే కాల్పుల విరమణ ఒప్పందం చర్చలు జరగాలి. వారికి ఈ చర్చలు గురించి పూర్తిగా తెలుసు” అని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు పుతిన్ నిజాయతీని యూరోపియన్ నేతలు అనుమానిస్తున్నారు. ఉక్రెయిన్‌కు సంబంధించి బలవంతమైన శాంతి ఒప్పందం కోసం ట్రంప్ ప్రయత్నించవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య మూడేళ్లుగా ఈ యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. 2022 ఫిబవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యతో ఇది ప్రారంభమైంది. ఇరువైపుల వేల మంది మరణించారు. ఊహించని రీతిలో ఆస్తినష్టం జరిగింది. ఉక్రెయిన్‌లోని పలు నగరాలు నామరూపాల్లేకుండా తయారయ్యాయి.

# రూ.12,600 కోట్లతో గిరిజన సంక్షేమ పనులు

మొదటి పేజి తరువాయి



నల్లమల ప్రాంత రైతులందరికీ ఉచితంగా సౌర విద్యుత్ పంపుసెట్లు అందిస్తామని, వంద రోజుల్లోగా సోలార్ విద్యుత్ మోటార్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. శిల్పారామం వద్ద మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు, దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా స్టాళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వారి ఆనందంలో పాలుపంచుకున్నానని, నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్నబియ్యం అందుతోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ఇప్పటివరకు తమ ప్రభుత్వం రూ.60 వేల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, అందరికీ భూములు పంచి ఆత్మగౌరవం నింపాలన్నదే తమ పార్టీ సిద్ధాంతమని ఉద్ఘాటించారు. అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, “తెలంగాణను దేశానికే ఆదర్శంగా, నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని పదిహేడు నెలల్లో నిరూపించాం. ఇది సరిపోదు. ఇంకా ఎంతో ముందుకు వెళ్లాలి. అందుకు ప్రజలందరూ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. డిక్లరేషన్‌లో ప్రకటించిన అంశాలను అమలు చేసి చూపిస్తాం. ప్రతి రైతుకు సోలార్ పంపుసెట్టు ఇవ్వడం ద్వారా విద్యుత్ అవసరం లేకుండా స్వయంగా ఆదాయాన్ని పెంచుకోవడానికి అచ్చంపేటలో చేసిన తరహాలో తెలంగాణ రాష్ట్రంలో చేయడానికి ప్రణాళికలు రూపొందించాలి. నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రత్యేకమైన ప్రణాళికలు రచించాలి. ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేస్తుంది. ఈ ప్రాంతానికి సాగునీరు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. పోడు భూములకు హక్కులు కల్పించి పంట భూములుగా మార్చి గిరిజనులను ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని, ఈ రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యతను స్థానిక రైతులు, గిరిజనులు ఇక్కడికి విచ్చేసిన వేలాది మంది రైతులు బాధ్యతగా తీసుకోండి. ప్రపంచానికే అచ్చంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం ఈ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, కళాశాల వంటి పనులకు అధికారులు ప్రణాళికలు రూపొందించిన తర్వాత వాటిపై అవసరమైన నిర్ణయాలు తీసుకుంటా. ఈ ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. రుణమాఫీ, బోనస్, రైతు భరోసా, ఉచిత విద్యుత్, 200 యూనిట్ల లోపు గృహ వినియోగంలో ఉచిత విద్యుత్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టడమే కాకుండా సన్న బియ్యం అందిస్తున్నాం...” అని ముఖ్యమంత్రి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రిమండలి సభ్యులు, పలువురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను లబ్ధిధారులకు అందించిన కొలికపూడి..



తిరువూరు,మే 19 (నేటి శుభోదయ):- సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను లబ్దిదారులకు తన కార్యాలయం వద్ద కొలికపూడి శ్రీనివాసరావు అంధించారు,ఇ సందర్బంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దెగ్గర నుండి పేదల ఆరోగ్య విషయమై ఎక్కడ కూడ రాజీ లేకుండా మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా చూడటానికి ఎంతో కృషి చేస్తుంది అని,ఎక్కడ కూడ పేద ప్రజలు ఆరోగ్య విషయమై ఆర్థికంగా అప్పులు పాలు అవ్వకుండా ఉండటానికి కూటమి ప్రభుత్వం సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వార ఎంతో సహాయ పడుతుంది, అందులో భాగముగా ఈ రోజు 7,46,560 /- రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేసాము అని తెలియజేసారు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.

## రక్షకభటులకి చలువ కళ్ళద్దాలు బహుకరించిన ముత్తంశెట్టివంశీ





విస్సన్నపేట:నేటి శుభోదయం(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండలం రక్షకభటులకి తమ తాతగారి పేరున మరియు ముత్తంశెట్టి వంశీ పుట్టిన రోజు సందర్భంగా వంశీ మాడుతూ చిన్నప్పటి నుండి పోలీసు శాఖ అంటే అత్యంత గౌరవం ఇష్టం ఉండేదని పోలీసు ఉద్యోగం అంటేనే నిత్యం ఉరుకులు పరుగులు తీసేదని ఒక్కో సారి కుటుంబాన్ని సైతం దూరంగా గడపాల్సిన అనేక సందర్భాలు ఉంటాయని ఇవన్నీ నిరంతరం ప్రజాహితం కోసం ఎండా వాన అని చూడకుండా తమ బాధ్యతలను కాపాడుకుంటూ నిద్రలేని రాత్రులను గడిపే మహనీయులుగా భావిస్తాను అని మండుటెండలో సైతం శ్రమించి పనిచేస్తూ ఒక ప్రక్క ట్రాఫిక్ నియంత్రణ మరో ప్రక్క అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన ఇంకో ప్రక్క అంతే కాక లా అండ్ ఆర్డర్ పాటిస్తూ ప్రజలకు ప్రశాంతంగా ఉండటానికి రక్షణ కల్పిస్తూ ఎంతటి బాధలనైన గుండెలలో దాచుకొని చిరునవ్వు నవ్వు మాత్రమే పైకి కనిపించేలా తమ కర్తవ్యానికి బాధ్యులుగా నిబద్ధతతో పని చేసే నిరంతర శ్రమ జీవి పోలీస్ మాత్రనే అని న్యాయానికి చట్టానికి ప్రతిరూపంగా కనిపించే గొప్ప వ్యక్తులు పోలీసువారు అని మండు వేసవిని దృష్టిలో పెట్టుకొని తన వంతుగా మానవత్వంతో కూలింగ్ గ్లాస్ కళ్ళద్దాలు బహుమతిగా స్థానిక ఎస్ ఐ రామకృష్ణ,రాయల సుబ్బారావు,వల్లభనేని వెంకటేశ్వరరావు మరియు స్నేహితుల చేతుల మీదుగా పోలీసు సిబ్బందికి ఇవ్వటం జరిగింది,ఈ కార్యక్రమంలో వంశీ స్నేహ బృందం పాల్గొన్నారు.



# తోటి మిత్రునికి ఆర్థిక సాయం



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు మండలం శంకర్ కొండ గ్రామ పంచాయతీ పరిధిలోని దయ్యాలబోడు తాండకు చెందిన వి.వినోద్ కు కడుపులో ఇన్ఫెక్షన్ సోకింది. దాని వలన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓవైసీ హాస్పిటల్ లో చేరటం జరిగింది.చికిత్స పొందుతున్న వినోద్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తోటి మిత్రులు వైద్య ఖర్చుల కోసం సాయపడాలని నిర్ణయించుకొని రూ.16000/-లు జమ చేసి హాస్పిటల్లో వినోద్ అమ్మానాన్నలకు స్నేహితులు అందజేశారు.వినోద్ కు సహాయం చేసిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.సాయం చేసిన వారిలో రాజు,రాజేష్,శ్రీను, నవీన్, ప్రవీణ్,రవి,శ్రీనివాస్,పూల్ సింగ్,జైలాల్,లలిత శ్రీను,విజయ్,సాయి కుమార్,రమేష్,వినోద్, స్వరుణ్, సుమన్,రాజా ఉన్నారు.

# పాటలను గాయపరుస్తున్న గాయకులు

## విసుగు చెందుతున్న పాటల ప్రియులు

ఖమ్మం, కల్చరల్,**(నేటి శుభోదయ):** ( విద్యాసాగర్) ::: సినీ నేపథ్యగాయకులు ఎప్పుడో పాడిన పాటలు నేటికీ పాటల ప్రియులను అలరిస్తున్నాయి.తరాలు మారుతున్నా ఆ పాటలకు ఆదరణ ఏమాత్రం తగ్గడంలేదు. తగ్గదు కూడా . అటువంటి ఆణిముత్యాలను నిత్య నూతనంగా వుండే విధంగా గాయకులు ప్రాణం పెట్టి పాడారు.నేడు వేదికలపై పాటలు వినిపించే గాయకులనబడేవారు ఒరిజినల్ గాయకుల్లా ప్రాణం పెట్టి పాడైపోయిన పర్లేదు కానీ ఆ పాటలను ఖూనీ చేయకుంటే చాలని శ్రోతలు కోరుకుంటున్నారు.ఏదైనా పాట పాడేటపుడు ఆ పాట ఒరిజినాలిటీ దెబ్బతినకుండా పాడితేనే ఆకట్టుకుంటుంది.ఒరిజినల్ గాయకుల మాదిరిగా గొంతును అనుకరించి పాడితే సగటు ప్రేక్షకుడు ఆనందపడతాడు. అనుకరించి అచ్చం ఒరిజినల్ గాయకుని గొంతుతో పాడలేకపోయినప్పటికీ తనకున్న గొంతుతో పాట లక్షణం,ధర్మం చెడిపోకుండా పాడితే సంగీత ప్రియులు ఆమోదిస్తారు. అలా కాకుండా ప్రేక్షకులు ఆశించినదానికి భిన్నంగా సొంత రాగాలు,కల్పిత ఎఫెక్టులిస్తే ఆ ప్రదర్శన వికటిస్తుంది.ఇటీవలి కొందరు గాయకులు తనకు తెలిసిన పాటలేనని,ఎన్నోసార్లు పాడానని,ప్రాక్టీస్ దేనికని మితిమీరిన విశ్వాసంతో ఎలా ఎకిన వేదిక ఎక్కి అపశృతులు పలుకుతూ లేని రాగాలతో పాటలను సర్వ నాశనం చేస్తున్నారు.శృతి,లయలు గాడితప్పి పాట నడక మారుతోంది.దీంతో సదరు గాయకుల పాటలంటే ప్రేక్షకులలో అసహనం పెరిగింది. ప్రేక్షకులకు విసుగు తెప్పిస్తున్న ఆ కొందరి పేర్లు సంగీత విభావరుల్లో వినిపించినా కరపత్రాలలో కనిపించినా ఏకంగా ప్రోగ్రాంలకు రావడమే మానేశారు కళాభిమానులు.

### కళా సంస్థలు జాగ్రత్త వహించాలి

పాటలను గాయాలు పాల్జేస్తున్న కొందరు గాయకుల కారణంగా కళా సంస్థలపై వున్న విశ్వాసం రోజురోజుకూ సన్నగిల్లుతుంది .దీంతో ప్రేక్షకులు నేరుగా సంస్థల బాధ్యులను కలిసి పలానా గాయకుల వలన మీ సంస్థ ప్రతిష్ట మసకబారుతోందని,వారికి మీరు అవకాశాలు కల్పించవద్దని,సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరు శాతం తగ్గడానికి కారణం వీరేనని చెబుతుండడం గమనార్హం. సంగీత విభావరి నాణ్యంగా వుండి ప్రేక్షకుల మెప్పు పొందాలంటే ప్రేక్షకుల అభిరుచి, అభిప్రాయాలకనుగుణంగా నిర్వాహకులు నడుచుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలావుండగా సాంస్కృతిక కార్యక్రమాలను వాణిజ్యమయం చేసినపుడు ఆ కార్యక్రమం నాసిరకంగానే వుంటుంది.ఏ మాత్రం సంగీత పరిజ్ఞానం లేనివారు సైతం ఆర్థికంగా సంస్థకు సహాయపడి వేదికనెక్కి గాయకునిగా కూనిరాగాలు తీస్తే,ఇలాంటి వారిని సంస్థలు ప్రోత్సహిస్తే నిరాదరణ తప్పదు అటువంటి సంస్థల మనుగడకూడా ప్రశ్నార్థకమవుతుందని సంగీత అభిమానులు హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిస్టా దత్తాత్రేయులు ఆకస్మిక మృతి



గుడివాడ, మే 19 (అజయ్ నారగాని - నేటి శుభోదయ): గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శిష్టా దత్తాత్రేయులు ఆకస్మిక మృతి చెందారు. హైదరాబాదులో ఆదివారం రాత్రి 9 గంటలకు గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శిష్టా దత్తాత్రేయులు ఆకస్మిక మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు దత్తాత్రేయులు పార్థివదేహాన్ని గుడివాడ రాజేంద్ర నగర్లోని ఆయన స్వగృహానికి తరలించారు. సోమవారం దత్తాత్రేయులు భౌతిక కాయానికి మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరరావు, స్టేడియం మాజీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, పలు పార్టీల నాయకులు, అభిమానులు నివాళులర్పించారు.

# భవిష్యత్తు కు ప్రజాప్రతినిధి ఈ పట్టువదలని పట్టాభి

ఖమ్మం, సత్తుపల్లి,**(నేటి శుభోదయ):** ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయల్లో మెరుపు వేగంతో వెలిగిపోతున్న ఒక యువ నాయకుడు పట్టాభి తనదైన శైలిలో ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేస్తున్నాడు. తన అభిమాన నాయకుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితుడు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే, అందరి అభిమాన నాయకుడు, పిలిస్తే పలికే నాయకుడు, మీకోసం నేను వున్నాను. అనే నాయకుడు సండ్ర వెంకట వీరయ్య అడుగు జాడల్లో అడుగులు వేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన కొద్దిపాటి కాలంలోనే తన అభిమాన శ్రేణిని నిర్మించుకోవడమేగాక, ప్రత్యర్థి పార్టీ వాళ్లకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యే స్థాయి లో ప్రజల మద్దతును సంపాదించడమంటే సామాన్యమైన విషయం కాదు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి తనను కాపాడినది ప్రజల దీవెనలే అని పట్టాభి చెప్పడం మనసును తాకే మాట. "ఇంత మంది ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు, అభిమానిస్తున్నారు, ప్రేమిస్తున్నారు కాబట్టే నేను ఈ రోజు ఇలా ఉన్నాను అని ఆయన చెప్పిన మాటలు ఒక నాయకుడిలో ఉండాల్సిన వినమ్రతకు నిదర్శనం. తెలంగాణలో మే నెల వేడి ఎంత వున్నా, ఖమ్మం జిల్లాలో మాత్రం పట్టాభి హాట్ టాపిక్ గా మారడం విశేషం. దేవరపల్లి నాగప్రసాద్ వారసుడిగా లింగాల గ్రామానికి చెందిన పట్టాభి, ఇప్పుడే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన కొద్ది నెలలోనే ఆయనకు ప్రజల్లోని ఆదరణ చూసి చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. కల్లూరు మండలంలో చర్చలు ఒక్కటే "ఈ యువకుడు రేపటి మనకు కాబోయే ప్రజా ప్రతినిధి నా !" అని. పట్టాభి యువతను చైతన్య పరుస్తున్నాడు, యువత రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉండాలో పట్టాభి ఒక ఉదాహరణ . మాటలకంటే చేతలే మిన్న అన్న తత్వాన్ని పాటిస్తూ, నియోజకవర్గంలో తన సొంత గుర్తింపును ఏర్పరచుకుంటున్నాడు. సత్తుపల్లి నియోజక వర్గంలో జలగం, తుమ్మల, సండ్ర వెంకట వీరయ్య, పొంగులేటి వంటి బలమైన నాయకుల తర్వాత ఇలాంటి క్రేజ్ సంపాదించే అవకాశం ఉన్న వారిలో పట్టాభి పేరు ముందుంటుందని స్థానికులు భావిస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలపై అవగాహనతో, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్న యువ నాయకుడు పట్టాభి. తనకంటూ కేడర్ నిర్మించుకోవడంలో పట్టాభి చూపిస్తున్న



చాతుర్యం, సోషల్ మీడియా నుండి ప్రజా సమావేశాల వరకు ప్రతి స్థాయిలో తన ప్రభావాన్ని చాటుకుంటూ వెళ్తున్న తీరు ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. ప్రజాబంధువు సండ్ర వెంకట వీరయ్య వలే, ఆయన ఆలోచనలకు అనుగుణంగా పాలకులతో గళమెత్తి మాట్లాడే ధైర్యం, అధికారులను ఒత్తిడిపెట్టి సమస్య పరిష్కరించే శ్రమ, అణకువ, వినయం, ప్రజల పట్ల నిజమైన ప్రేమ అన్నీ పట్టాభిలో ఉన్నాయి. ఎప్పుడు ప్రజల మధ్యే ఉండాలి అన్నది పట్టాభి లక్ష్యం, ప్రజలకు సేవ చేయటమే తన పరమావధి అని మాటల్లో స్పష్టంగా తెలుస్తోంది. అధికారాల్లో లేకున్నా అధికారినే మించి పని చేయగల సత్తా పట్టాభిలో ఉంది. లింగాల గ్రామం నుంచి ప్రారంభమైన ఈ ప్రజా ప్రస్థానం, ఇప్పుడు ఖమ్మం జిల్లా దాటిపోయి ఓ నవ శకానికి బీజం వేసింది. పట్టాభి అనేవాడు ఒక వ్యక్తి కాదు. ప్రజాసేవకు పట్టు వదలని విక్రమార్కుడు. అతని సంకల్పం ప్రజల కోసం అతని గమ్యం అభివృద్ధి కోసం, తన ప్రజల బాగు కోసమే తన ప్రతి అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాడు. ప్రస్తుత రాజకీయాల్లో ఒక యువనేత ఎలా ఉండాలో ఆయనను చూసి నేర్చుకోవాలి. రాజకీయాల్లోకి వచ్చేవారు 'పదవి కోసం కాదు, బాధ్యత కోసం రావాలి' అన్న మాటలు పట్టాభిని చూస్తే నిజమవు తున్నాయని చెప్పగలం. ముందు కాలంలో మరింత ప్రజాసేవలో, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి తన నాయకత్వాన్ని చాటే నాయకుడిగా పట్టాభి ఎదుగుతాడన్న నమ్మకం ప్రజల్లో ఉంది. ట్రబుల్ షూటర్ , యువత అండ దండలతో 'ఆర్' నూరు అయినా రాజకీయాల్లో 'కే'క పుట్టిస్తున్నా పట్టాభి ఖమ్మం జిల్లాకు ఓ కొత్త నాయకుడి రూపంలో వెలుగొందుతూ, రేపటి ప్రజాప్రతినిధిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాడనే ఆశాభావం - ప్రతి చర్చలో వినిపిస్తున్నది. ఇది ప్రారంభం మాత్రమే, ప్రజల ఆశీస్సులు



ఉంటే, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో ఎన్ని 'ఆటు పోట్లు' అడ్డొచ్చిన ఈ పట్టాభి దూసుకుపోతాడు అనటంలో ఏలాంటి సందేహం అవసరం లేదు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న ఏపీ

**త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు ప్రారంభం**

**కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైను మంజూరు ద్వారా ప్రజల చిరకాల నెరవేరబోతుంది**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కోటమి ప్రభుత్వం నెరవేర్చుతోంది**

**రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం**

**రూ.450 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ఏలూరు జిల్లా లింగపాలెం మినీ మహానాడులో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

చింతలపూడి, ఏలూరు ,**(నేటి శుభోదయ):** సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. చింతలపూడి నియోజకవర్గం లింగపాలెంలో ఆదివారం రాత్రి జరిగిన మినీ మహానాడుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా



హాజరయ్యారు. ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, చింతమనేని ప్రభాకర్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, నియోజకవర్గం పరిధిలోని నాయకులతో కలిసి ఆంధ్రుల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, చింతమనేని ప్రభాకర్ ఎనలేని కృషి చేస్తున్నారని, వారికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో చేపట్టిన ఎమ్మెస్ఎంఈని చింతలపూడి నియోజకవర్గానికి మంజూరు చేయగా, 70 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈకి ఇటీవల శంకుస్థాపన చేసామని,



త్వరలోనే పనులు ప్రారంభమవుతున్నట్లు ఎంపీ ప్రకటించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్ల నిలిచిపోయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించి, పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎంపీ పేర్కొన్నారు. పర్యావరణ అనుమతులకు సంబంధించిన చిక్కుముడి ఉందని, అది పరిష్కారం కాగానే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎంపీ తెలిపారు. అలాగే ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన కొవ్వూరు- భద్రాచలం రైల్వే లైన్ కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభమవుతాయని ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు తాను కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళు తున్నట్లు ఎంపీ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పుణ్యమా అని తనలాంటి యువతకు కూడా చట్టసభలో అడుగపెట్టే అవకాశం కలిగిందని, పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన మరుక్షణం పామాయిల్ రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిట్టుబాటు ధర కల్పించామని, అలాగే పొగాకు రైతులకు పరిమితి నిబంధనలు సదలించడం ద్వారా రూ.106 కోట్లకు పైగా లబ్ధి చేకూర్చామని ఎంపీ వివరించారు. కోకో రైతులు సమస్యలు కూడా ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి గిట్టుబాటు ధర కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన మరుక్షణం రాష్ట్రంలోని రహదారుల రూపురేఖలు మారి నూతన శోభను సంతరించుకున్నాయని, అదేవిధంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో చాలా వరకు రహదారులను అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిన రహదారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబడుతున్నట్లు ఎంపీ హామీ ఇచ్చారు. చింతలపూడి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సమస్య కొలిక్కి వచ్చిందని, త్వరలోనే పరిష్కారమవుతుందని ఎంపీ తెలిపారు. ఇప్పటికే చింతలపూడి నియోజకవర్గం పరిధిలో ఎంఎస్ఎంఈ ఏర్పాటు చేస్తుండగా, మరో నాలుగు నియోజకవర్గాలకు త్వరలోనే పరిశ్రమలు రానున్నట్లు ఎంపీ ప్రకటించారు. విద్యార్థులు,





ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు మొదటి విడతగా ఏలూరు జిల్లాలోని 50 ఉన్నత పాఠశాలలకు రూ.2 కోట్ల విలువైన ల్యాబ్ పరికరాలు



ఇటీవల పంపిణీ చేశామని, ఇది కూడా తమ కూటమి ప్రభుత్వం ఘనతగా ఎంపీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రైల్వే ఓవర్ బ్రిడ్జిలు అవసరమైన ప్రాంతాల్లో నిర్మించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించగా, మొదటి విడతగా ఉంగుటూరు నియోజకవర్గంలో రూ.450 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు ఆర్ఓబిలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో మరికొన్ని ఆరోబీల నిర్మాణానికి అవసరమైన రూ.700 కోట్ల నిధులు రాబడుతున్నట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఎమ్మెల్యేలతో కలిసి తాను చేసిన కృషి వల్ల కొల్లేరు ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యకు కాస్త వెసులుబాటు లభించిందని, త్వరలోనే తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతుందని ఎంపీ భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారని ఎవరైనా అడిగితే ఎప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులను సగర్వంగా ప్రజలకు వివరించాలని ఎంపీ శ్రేణులకు సూచించారు. నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గతంలో జాబ్ మేళా నిర్వహించి, 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, కనీసం 6 వేలకు పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం జూన్ 6న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. ప్రజల ఆశీస్సులతో గెలిచిన తాము వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన వానపాముల, జమీదింటకుర్రు వద్ద గోతులు

## గుడివాడ - మానికొండ రోడ్డు కొంత వేశారు, మరికొంత మరిచారు

గుడివాడ, మే 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ - మానికొండ - విజయవాడ రోడ్డుని వేశామని డప్పాలుకోట్టుకునే నాయకులు ఈ రోడ్డులో ప్రయాణం చేస్తే వానపాముల, జమీ దింటకుర్రు గ్రామాల వద్ద పెద్ద పెద్ద గోతులు ఉన్న విషయం తెలిసేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నిత్యం ఈ గోతుల్లో ద్విచక్రవాహన దారులు పడి గాయల బారిన పడుతున్నారు. గుడివాడ నుంచి విజయవాడ వెళ్లే రహదారిని పూర్తి చేసేశామని ప్రజాప్రతినిధులు









చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వానపాముల, జమీదింటకుర్రు, కలవపాముల పాలిటెక్నికల్ దగ్గర, మానికొండ జడ్పీ హైస్కూల్ సమీపంలో రోడ్డు అద్వానంగా ఉన్నా పనులు చేపట్టక పోవడం పట్ల ప్రజలు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడివాడ - మానికొండ - విజయవాడ రోడ్డు



గుడివాడ,పామర్రు,గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో ఉంది. నలుగురు శాసన సభ్యులు ఉన్నా ఈ రోడ్డు నిర్మాణానికి మోక్షం కలగకపోవడం పట్ల దురదృష్టకారమన్నారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు పూర్తిస్థాయిలో అద్వాన్నంగా తయారుకావడం, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రోడ్డు పనులు చేపట్టారు. అయితే గుడ్డిలో మెల్ల చందంగా తయారైంది. రోడ్డుపూర్తి స్థాయిలో చేపట్టకుండా వానపాముల, జమీదింటకుర్రు, కలవపాముల, మానికొండ జడ్పీ హైస్కూల్ వద్ద రోడ్డు పనులు చేపట్టకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికయినా ప్రజాప్రతినిధులు, ఉన్నతధికారులు స్పందించిఆయాగ్రామాలక్యాడ్డరోడ్డుపనులు చేపట్టాలని కోరుతున్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,(నేటి శుభోదయ): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి



రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాధగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి వారి నిశ్చితార్థ వేడుకల్లో బైరెడ్డి,దారపనేని, పెండ్యాల



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజు, శ్రీమతి బుజ్జమ్మ దంపతుల కుమార్తె దివ్య, నెల్లూరు జిల్లా వింజమూరు వాస్తవ్యులు జలగం వెంకటరత్నం, శ్రీమతి దొరసాని దంపతుల కుమారుడు చిరంజీవి వెంకట నరేంద్ర ల నిశ్చితార్థం వేడుకలు నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ దంపతులు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. గుత్తి అనిల్ ,లక్ష్మీ యశస్విని దంపతులు, తిరుమల శెట్టి అశోక్, కల్పన దంపతులు,కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఊస మధుసూదన్ రావు, నరసింగు సాంబశివరావు, దరిశి రాము, సుబ్రహ్మణ్యం, ఓగూరి నరసింహారావు, గుత్తి వారి కుటుంబ సభ్యులు, జలగం వారి కుటుంబ సభ్యులు, పామూరు పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీ షాప్ యజమానులు, తదితరులు భారీ సంఖ్యలో నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# దొండపాడు సర్పంచ్ సురేఖ మృతి బాధాకరం

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## దివంగత సురేఖ భౌతికకాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



గుడివాడ, మే 19 (అజయ్ నారగాని - నేటి శుభోదయ): ప్రమాదవశాత్తు మరణించిన గుడివాడ మండలం దొండపాడు గ్రామ సర్పంచ్ చోరగుడి సురేఖ అకాల మృతికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం సురేఖ కుటుంబ సభ్యులను ఫోన్ చేసి పరామర్శించారు. సురేఖ కుటుంబ సభ్యులకు ఫోన్లో ఎమ్మెల్యే రాము మనోధైర్యం చెప్పారు. సోదరి సురేఖ మరణ వార్త తనను కలచి వేసిందని ఓ ప్రకటన ద్వారా ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సురేఖ అకాల మరణం, ప్రజలకే కాక టిడిపికి తీరని లోటన్నారు.సురేఖ కుటుంబ సభ్యులకు గుడివాడ తెలుగుదేశం పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము సురేఖ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు. మండల నాయకులు మరియు సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్, పలువురు టిడిపి నాయకులు దొండపాడు గ్రామంలోని సురేఖ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.



# మజ్జిగ పంపిణి చేసిన పులిగడ్డ సర్పంచ్ విజయకుమార్



అవనిగడ్డ, మే 19(అజయ్ నారగాని - నేటి శుభోదయ): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగను పంపిణి చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పులిగడ్డ గ్రామపంచాయతీ ఎదురుగా గ్రామ సర్పంచ్ పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు సుమారు 200 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ విజయకుమార్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలకు ఉపశమనం కలిగే విధంగా ఉండాలని మజ్జిగ పంపిణి చేయడం జరిగిందన్నారు.



పంచాయతీ కార్యాలయం ఎదుట చలివేద్రం ఏర్పాటు చేసి పాదచారులకే కాకుండా వాహనదారులకు సుమారు 200 మందికి మజ్జిగ పంపిణి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరావు, వార్డ్ మెంబర్స్ మండలి విజయలక్ష్మి, చెన్ను రమేష్ ,చెన్ను బాబురావు, చెన్ను వెంకటేశ్వరరావు ,వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్ ,మహిళా పోలీస్ నవ్య, పంచాయతీ సిబ్బంది, వాహనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మజ్జిగ పంపిణీ చేయడం పట్ల వాహనదారులు సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దిగ్విజయంగా కొనసాగుతున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం

## శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం మరియు శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 1000 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ

## వేసవి నేపథ్యంలో గత రెండు నెలలుగా ఉచిత చల్లటి మినరల్ వాటర్, మజ్జిగ పంపిణీ

గుంటూరు జిల్లా మంగళగిరి(నేటి శుభోదయ): శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం మరియు శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరి గౌతమబుద్ధా రోడ్డు వద్ద శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం కార్యాలయం ప్రాంగణంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ చైర్మన్, శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ప్రతి సోమవారం నాడు నిర్వహించే ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఈ సోమవారం కూడా జరిగింది ఈ సందర్భంగా 1000 మంది పాదచారులకు, వాహనదారులకు, ఆర్టీసీ బస్సుల ప్రయాణికులకు చల్లటి మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం సంఘ అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో సేవాగుణంతో వేసవి నేపథ్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభం నుండి గత రెండు నెలలుగా నిర్విరామంగా ప్రతిరోజు పాదచారులకు, వాహనదారులకు, ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు ఉచితంగా చల్లటి మినరల్ వాటర్ ను అందించడంతోపాటు దాతల సహకారంతో ప్రతి సోమవారం 1000 మందికి పైగా పాదచారులకు, వాహనదారులకు ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సేవా దృక్పథంతో తమ ట్రస్ట్ ద్వారా అనేక ధార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్న దాతలు, సంఘ సభ్యులకు, ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, దుంపల సోములు,పంచల శివన్నారాయణ,పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, కగ్గ శ్రీనివాసరావు, పండలనేని కోటేశ్వరరావు, ఉద్దంటి మురహరిరావు, సయ్యద్ కాలేషా, బేతపూడి మధుబాబు, నల్లమోలు నాగరాజు, రెడ్డి వీరరాఘవులు,నంద్యాల గోపాలకృష్ణ, పందేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# నెలాఖరులోగా అక్రిడేషన్ కార్డ్ లు ఇవ్వాలి

## 50 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి

## రాష్ట్రవ్యాప్తంగా మూడోవంతు చార్జీతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలి

## హెల్త్ కార్డులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి

## సమీప పొరుగు రాష్ట్రాలలో రాష్ట్ర సరిహద్దు నుంచి 25 కిలోమీటర్లు ఉచిత ప్రయాణం కల్పించాలి

## ఇళ్ల స్థలాలు పక్కాగ్రహాలు తక్షణమే మంజూరు చేయాలి

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై పి. జి. ఆర్. ఎస్.లో ఏపియంపిఏ జగ్గయ్యపేట కమిటీ వినతి



జగ్గయ్యపేట, మే 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : జగ్గయ్యపేట పట్టణం బి- కన్వెన్షన్ హాల్ నందిగామ రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశ కి ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్(ఏపియంపిఏ) జగ్గయ్యపేట కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని అర్జి యూనియన్ నేతలు ఇచ్చారు. ఏపియంపిఏ అధ్యక్షులు కాకరపర్తి రమేష్ ,కార్యదర్శి గడ్డం రాంబాబు కలెక్టర్ తో మాట్లాడుతూ కొత్త అక్రిడేషన్ కార్డులను ఈ నెలాఖరు లోగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టులకు సమీపంలోని పొరుగు రాష్ట్రాలకు 20కి.మీ.ల పరిధిలో పట్టణాలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 1/3 చార్జీతో ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.జిల్లా కి సరిహద్దు గా తెలంగాణ ప్రాంతం ఉంది.ఏపి.యస్.ఆర్.టి.సి బస్సులలో సరిహద్దు రాష్ట్రంలో సుమారు 25 కిలోమీటర్ల మేర ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.ఆగిపోయిన రైల్వే పాస్ లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, పక్కా గృహాలు అంద చేయాలని, జగ్గయ్యపేట పట్టణంలో మరియు మండలాల కేంద్రాల పరిధిలో ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం కోసం మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటం కోసం మీడియా పాయింట్ కోసం స్థలాన్ని కేటాయించాలని , అవసరమైన భవనాలు ఇతర సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.జర్నలిస్టుల హెల్త్ స్కీం ద్వారా విజయవాడ లో గల ప్రైవేటు హాస్పిటల్స్ లో వారి కుటుంబానికి ఉచిత ట్రీట్మెంట్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో కార్పోరేట్ మరియు ప్రైవేటు స్కూల్స్, కాలేజిలలో ఉచిత విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు వృత్తి అవసరాల నిమిత్తం ప్రోత్సాహకాలుగా ప్రభుత్వం సబ్సిడీ తో కూడిన రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని, 50సం.లు నిండి, 25సంవ.లు అనుభవం ఉన్న సీనియర్ జర్నలిస్టు లకు ఫించన్ సౌకర్యాని కల్పించాలని కోరారు. జర్నలిస్టుల వాహనాలకు ఉచిత టోల్ గేట్ సౌకర్యాన్ని కల్పించాలని మరణించిన జర్నలిస్టు కుటుంబాని కి మట్టి ఖర్చుల నిమిత్తం 25,000 రూపాయలను,చంద్రన్న భీమా ద్వారా రెండు లక్షల రూపాయలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపియంపిఏ జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్య ప్రకాశ రావు, జిల్లా సభ్యులు యం మల్యాద్రి(వంశీ), జిల్లా పిఆర్ఓ మెటికల శ్రీనివాసరావు,స్థానిక కమిటీ సభ్యులు బేతు రంగా, తాళ్ళూరి దుర్గారావు, శ్రీ రామ్ సింగ్, కరిసే మధు తదితరులు పాల్గొన్నారు.

# మైలర్ దేవ్ పల్లి డివిజన్ వినాయక్ నగర్ సమస్యలు పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులను కోరుతూ. బిఆర్ఎస్ నేతల వినతులు



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే19(నేటి శుభోదయ): మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ బస్తీ ప్రధాన రహదారి బిటి రోడ్డు కొంత మేరకు గుంతల మయంగా మారిఅలాగే మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేయాలంటూ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్, వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు నేతలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బస్తిలోని ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ఇంటి నంబర్ 8-5-5/26 నుండి 8-5-5/113 దాదాపు గ (25) మీటర్ల వరకు మరమ్మత్తులు చేసి వినాయక్ నగర్ రహదారిని బాగు చేయవలసిందిగా కోరారు.అదేవిధంగా స్ట్రీట్



లైట్ మరమ్మతులు చేయలేని కారణంగా అంధకారంలో వినాయక నగర్ బస్తిలో దొంగలు పడి ఇళ్ల లోని సామాగ్రిని దోచుకెళ్తున్నారు అన్నారు.స్ట్రీట్ లైట్ మరమ్మతులు చేయించగలరని కోరుకుంటున్నాము అదేవిధంగా కొన్నిచోట్ల సీసీ గాని బిటి గాని రోడ్డు లేక వినాయక్ నగర్ ప్రజలు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని అధికారులు వినాయక్ నగర్ బస్తి సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి లో సర్కిల్ డిసి రవి కుమార్ కు విన్నపించిన నేతలు అనంతరం...

### వాటర్ వర్క్స్ జీఎం సాయి లక్ష్మి కి వినతి పత్రం ఇచ్చిన నాయకులు

మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో మంచినీరు, శివరేజ్ పైప్ లైన్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాటర్ బోర్డు జిఎం కు వినతి పత్రం అందజేశారు. పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని పరిస్థితీ ఇప్పటికైనా వినాయక్ నగర్ ప్రజలపై దృష్టి సరించి శివరెజ్ పైప్ లైన్ తో పాటు వినాయక్ నగర్ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడగలరని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు నోముల రాము యాదవ్, యూత్ అధ్యక్షులు అక్కం రాఘవేందర్ యాదవ్, మంచర్ల చిరంజీవి, జాజుల నరేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, భూదేవి అశోక్ కుమార్, సురేష్ ముదిరాజ్, పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ మంజూరు చేయాలి

## టియస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన




ఖమ్మం,(నేటి శుభోదయ): సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రెమ్యునరేషన్, ఎస్ఎస్సి స్పాట్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2024 నవంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ




సర్వేలో నెల రోజులు ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఆరు నెలలు పూర్తి అయినప్పటికీ రెమ్యునరేషన్ ఇంతవరకు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కుబేర్ నందు పెండింగ్ లో ఉంచి ఇంతవరకు పైకం చెల్లించక పోవటం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే రెమ్యునరేషన్ పైకం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2022 ఎస్ఎస్సి స్పాట్ విధులు నిర్వహించిన ఆంగ్లం, గణితం ఉపాధ్యాయులకు ఇప్పటివరకు స్పాట్ బకాయిలు విడుదల కాకపోవటం బాధాకరమన్నారు. అదనపు బడ్జెట్ కోసం రాష్ట్ర కేంద్రానికి ప్రతిపాదనలు పంపి వెంటనే పైకం చెల్లించాలని, 2025 స్పాట్ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు స్పాట్ పైకం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం గ్రీవెన్స్ లో ఉన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే రెమ్యూనరేషన్ జూన్ 15 వ తేదీలోగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి.వెంకన్న, కోశాధికారి వల్లంకొండ.రాంబాబు, జిల్లా కార్యదర్శులు నాగేశ్వరరావు,ఉద్దండ్ షరీఫ్, విజయ్ కుమార్, దామోదర్, శ్రీనివాసరావు, కృష్ణారావు, ప్రసాద్, గురవయ్య, లాల్ సయ్యద్, బాబు, రాంచంద్, రంగారావు, కోటయ్య, వేణు, హనుమంతరావు, యన్.వి, సుధాకర్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

## ఎల్లమ్మ, పోచమ్మ, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న రాజేందర్ రెడ్డి



గండిపేట ప్రతినిధి.మే19(నేటి శుభోదయ): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ, పీరం చెరువు పరిధిలో శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ అంగరంగ వైభావంగా నిర్వహించారు. ఇకార్యక్రమంలో ముఖ్య అతిధిగా కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు , దేవాలయం కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించిన వార్షికోత్సవం పూజ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారల నడుమ ఘనంగా జరిగించారు. ఈకార్యక్రమంలో 16వ వార్డు ఇంచార్జి టింకు రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్, మాజీ వార్డు మెంబర్ రవికాంత్ రెడ్డి,ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య

### మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్




రాజేంద్రనగర్ ప్రతినిధి.మే19(నేటి శుభోదయ): స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతంగ పోరాట యోధులు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ అన్నారు. సోమవారం కాటేదాన్ లోని మండల నాయకులు కల్లేపల్లి ప్రకాష్ అధ్యక్షతన సుందరయ్య 40 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరుకు ఆదర్శ్యమని కొనియాడారు సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుంచి అంటరానితనం కుల వివక్ష అసమాతలను సహించేవారు కాదన్నారు కుల వ్యవస్థను మార్చాలన్న ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్నా గొప్ప సామాజిక స్పహ కలిగిన మంచి నాయకులు అన్నారు. పార్లమెంటుకు సైకిలు మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని గుర్తుచేశారు. అప్పటి ప్రధాని సుందరయ్యకు సైకిల్ పెట్టుకోవడం కోసం పార్లమెంటులో ఒక పార్కింగ్ కూడా ఏర్పాటు చేశారు అన్నారు. వందల ఎకరాల భూములను పేదల ప్రజలకు పంచినలి మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యనే పేర్కొన్నారు. తనకు పిల్లలు పుడితే డబ్బులు సంపాదించాలి బంగ్లాలు సంపాదించాలి ఆస్తులు సంపాదించాలని తనలో స్వార్థం ఏర్పడుతుందని ఒకే ఒక ఆలోచనతో తన భార్యకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించిన మహోన్నమధ్యమైన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. అలాంటి వ్యక్తి నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజేంద్రనగర్ మండల నాయకులు బలరాం అంజయ్య,పకీర, బి, అంజయ్య, కృష్ణ, రమేష్,లక్ష్మణ్, ఆఫీసర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఈనెల 24వరకు శంషాబాద్ విద్యాధికారి కార్యాలయంలో వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు





శంషాబాద్ ప్రతినిధి.మే19(నేటి శుభోదయ): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శంషాబాద్ మండలంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉపాధ్యాయులకు అందరికీ రేపు అనగా 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులు వృత్యంతర శిక్షణ ఎడిపై తరగతులు నిర్వహించబడుతాయన్ని సంబంధిత అధికారులు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.పాఠశాల శంషాబాద్ నందు నిర్వహించబడతాయని ఉపాధ్యాయులందరూ ఇట్టి శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి ఆదేశాలు జారీ చేసారు. శిక్షణా తరగతులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే చేపట్టినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఇట్టి శిక్షణ యందు మండల విద్యాధికారి, కోర్స్ డైరెక్టర్, ఎనిమిది మంది రిసోర్స్ పర్సన్స్ పాల్గొంటారని పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో విద్యాభివృద్ధి : మంత్రి కందుల దుర్గేష్

### "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను లాంచ్ చేసిన మంత్రి దుర్గేష్

### డీఎస్సీ అభ్యర్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని విషయ నిపుణులు బాలరాజుకు సూచన




అమరావతి,**(నేటి శుభోదయ):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్ లో తన ఛాంబర్ లో మంత్రి కందుల దుర్గేష్ తన చేతుల మీదుగా ఎంతో మందిని టీచర్లుగా తీర్చిదిద్దిన "ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్" వారి డీఎస్సీ ట్రై మెథడ్స్ మెటీరియల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అకాడమీ పాఠ్యపుస్తకాల ఆధారంగా, ప్రస్తుత సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞాన, సాంఘిక శాస్త్రం ట్రై మెథడ్స్ మెటీరియల్ ను రూపొందించిన విషయ నిపుణులు బాలరాజును మంత్రి దుర్గేష్ అభినందించారు. దీంతో పాటు 1500కు పైగా బిట్స్ కలిగిన బుక్ లెట్ సైతం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నఅభ్యర్థుల్లో స్వీయ లోపాలు సవరించుకునే ప్రాక్టీస్ బిట్స్ తో పాటు గత పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నాపత్రాలతో ఉన్న మెటీరియల్ అభ్యర్థులకు ఉపకరిస్తుందని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో ఎస్జీటీ అభ్యర్థులకు మేలు చేసేలా మెటీరియల్ రూపొందించారని ప్రశంసించారు. రాష్ట్ర విద్యార్థులకు రాయితీపై మెటీరియల్ అందించాలని, అదే విధంగా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న శిక్షణా తరగతుల్లో డీఎస్సీ అభ్యర్థులకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. సమాజాభివృద్ధిలో విద్యారంగానిది కీలకపాత్ర అని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి సర్కార్ తీసుకువచ్చిన విప్లవాత్మక సంస్కరణలతో విద్యారంగానికి పునర్వైభవం వచ్చిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## ప్రజల నుంచి అందే అర్జీలకు ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలి

### ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ




మచిలీపట్నం మే 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సానుకూలంగా సకాలంలో పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, ఆర్డిఓ కే స్వాతి, సర్వ శిక్ష ఏపీసీ మిదినీసింగ్ లతో కలసి మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్లో మొత్తం 157 అర్జీలు అందాయి. వాటిలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి పెడన మండలం తోటమూల గ్రామానికి చెందిన దివ్యాంగులు వల్లభ ఆదినారాయణ అర్జీ ఇవ్వడానికి రాగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ స్వయంగా వేదిక నుండి క్రిందకి దిగివచ్చి అతని సమస్యను ఎంతో ఓపికగా ఆలకించి అతను కోరిన అంత్యోదయ అన్న యోజన పథకం



కింద రేషన్ కార్డును మంజూరు చేయాలని డి.ఎస్.ఓ పార్వతికి సూచించారు. మచిలీపట్నం నగరంలోని చిలకలపూడి నివాసి కే దేవి మాట్లాడుతూ తనకు ఇళ్ల స్థలము లేదని, ఇళ్ళ స్థలం కోసం సచివాలయంలో అర్జీ పెట్టుకున్నామని, ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదని, తనకు చేయి కూడా విరిగిందని, తాము అద్దె ఇంట్లో నివసిస్తున్నామని అద్దెలు కట్టుకోలేక పోతున్నామని ఇళ్ల స్థలము ఇవ్వవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. కోడూరు మండలం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి ఆవుల బసవయ్య మాట్లాడుతూ రామకృష్ణాపురం రెవిన్యూ లో ఇరాలి మేజర్ మురికి కాలువ ఉన్నదని, దాని కింద చిన్న సన్నకారు రైతులు ఆక్వా సాగు చేస్తున్నారని, కొంతమంది మత్స్యకారులు వేట ద్వారా జీవనం సాగిస్తున్నారని, మోపిదేవి భాస్కరరావు చెరువు నుండి పాలకాయ తిప్ప అవుట్ ఫాల్స్ వరకు డ్రైనేజీ కట్ట గండ్లు పడి, ముళ్ళ తుమ్మ చెట్లతో మూసుకుపోయి నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని, ఆ గండ్లను పూడ్చి ముళ్ళ మండలను తొలగించాలని ఆక్వా రైతులు, మత్స్యకారులు నడవడానికి సౌకర్యం కల్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు. గూడూరు మండలం ముక్కోలు ఎస్సీ కాలనీ వాసులు శాకల మహేష్, ఎస్ వాసు, ఎన్ ప్రభాకర్ రావు, గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు తమ గ్రామంలో కర్ర సూరమ్మ అనే మహిళకు జగనన్న కాలనీలో ఇళ్ళ స్థలం మంజూరు చేశారని, ఇంటి నిర్మాణం కోసం 40 సిమెంట్ కట్టలు, 30 ఇనుప చువ్వలు, 10 టన్నులు ఇసుక గ్రామ సచివాలయం ద్వారా ఇచ్చారని ఆ సామాళీగ్రిని ఆమె కుమారుడు జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం చేయకుండా ముక్కోలు ఎస్సీ కాలనీ వెళ్లే రహదారి పక్కన పిడబ్ల్యూ కాలువ గట్టుమీద ఇంటి నిర్మాణం చేశారని, ఆ నిర్మాణానికి రోడ్డు కానించి దడీ కట్టారని మనుషులు పశువులు దడి పక్కకి వెళ్తుంటే నానా దుర్భాషలాడుతున్నారని, వాహనం రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉందనీ, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగపరిచిన అధికారుల మీద శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, సొమ్ము తిరిగి వసూలు చేయాలని, పట్టాను రద్దు చేయాలని, మార్జిన్ లేకుండా ఆక్రమించుకున్న స్థలాన్ని తిరిగి మార్జిన్ ఇప్పించాలని ఫిర్యాదు చేస్తూ అర్జీ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి బిక్షాలు అర్జీ అందజేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీహెచ్ఏ మేల్ గా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం ఉత్తర్వులు అనుసరించి ప్రస్తుత పిహెచ్సిఎల్ నుంచి తప్పించి ఎన్ వి బి డి సి పి ప్రోగ్రాం నందు పనిచేయుట కోసం రీడిప్లయ్మెంట్ ద్వారా సర్దుబాటు చేస్తున్నారని ఈ విషయంలో ఎస్సీ కేటగిరి నందు అభ్యర్థులను నూతనంగా అమలు జరుగుతున్న ఎస్సీ- ఏబీసీ- వర్గీకరణ ప్రకారం చేయాలని కోరారు. అంతకుమునుపు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఐ గాట్ కర్మయోగి ఆన్లైన్ శిక్షణ తరగతుల కింద 8 కోర్సులను ప్రతి ఒక్క ఉద్యోగి పూర్తిచేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ తరగతుల పైన త్వరలో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్ష జరుగుతున్నారని, ప్రస్తుతం కృష్ణాజిల్లా 18వ స్థానంలో ఉందని ఈనెల 20వ తేదీ మంగళవారం లోగా అందరూ ఉద్యోగులు శిక్షణ తరగతులు పూర్తిచేసి జిల్లాను ముందంజలో నిలిపేలా చొరవ చూపాలన సూచించారు. జిల్లాలో గత సంవత్సర కాలంగా వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిపై ఒక పుస్తకం తయారు చేస్తున్నామని ఇందుకు సంబంధించిన వివరాలను ఇంకా చాలామంది అధికారులు ఇవ్వలేదంటూ ఈ సోమవారం సాయంత్రం కల్లా సిపిఓ కు ఆ నివేదికను అందజేయాలని సూచించారు .రాష్ట్ర ప్రభుత్వం బదిలీలను అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆ ఉత్తర్వుల మేరకు అధికారులందరూ వారి పరిధిలో బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం పై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఈనెల 20వ తేదీ మంగళవారం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారని ఆలోగా పెండింగ్లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 22,770 అర్జీలు రాగా అందులో 20,865 అర్జీలు పరిష్కరించబడ్డాయని ఇంకా 1905 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా సకాలంలో పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా 13 గడువు మీరిన అర్జీలు ఇంకా అపరిస్కృతంగా ఉన్నాయని వాటిలో పంచాయతీరాజ్ శాఖలో 5, ఆర్డబ్ల్యూఎస్ శాఖలో 6 అర్జీలు ఉన్నాయని వాటిని ఇంకా ఎందుకు పరిష్కరించకుండా ఉంచారని ప్రశ్నిస్తూ వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. కోర్టుకు సెలవులు అయినప్పటికీ కోర్టు జారీ చేసిన చివరి ఉత్తర్వులను ఇంకా అమలు చేయలేదని వాటిని కచ్చితంగా సంబంధిత అధికారులు అమలు చేయాలన్నారు. జలవనరుల శాఖలో ఇంకను 11 కేసులు కౌంటర్లు దాఖలు చేయలేదని వాటికి వెంటనే కౌంటర్లు వేయాలని



ఆదేశించారు. పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం 2013కు సంబంధించి గోడపత్రాలను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ చట్ట ప్రకారం అన్ని ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోములు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు,ఆసుపత్రులు, సహకార సంస్థలు, విద్యాసంస్థలు కార్పొరేషన్ తదితర ప్రదేశాల్లో పని చేసే చోట 10 మంది కన్నా తక్కువగా ఉన్నా సరే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి చోట అంతర్గత కమిటీలను నియమించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 45 వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో శిబిరానికి 5000 రూపాయలు విలువచేసే క్రీడా సామాగ్రిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డ్వామా,డిఆర్డిఏ పి డీలు శివప్రసాద్, హరిహరనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, డిఎస్ఓ పార్వతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, డిటి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, ఏపీఎంఐపీ పి డీ విజయలక్ష్మి,ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్ వాణి, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మల్కారం గ్రామంలో జరిగిన శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బుక్క



శంషాబాద్ ప్రతినిధి.మే19(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పాల్గొన్నారు.ఈసందర్భంగా శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం



కన్నుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొన్న వేణుగోపాల్ స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు, అయన ఆశీషులు పొందారు. ఈ సందర్భంగా బొక్క వేణుగోపాల్ మాట్లాడుతూ మల్కారం గ్రామంలో నిర్వహించిన బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగిందని స్వామి వారు ప్రతి ఒక్కరిని చల్లంగా చూడాలని ఆయన ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. గృహప్రవేశం లోపాల్గొంటు..... భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండలం సీనియర్ నాయకులు సిద్దు రెడ్డి నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొక్క వేణుగోపాల్ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న బుక్క వేణుగోపాల్ స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నానవల్ల కుమార్ యాదవ్,మల్కారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ జంగయ్య, ఎలాగని నగేష్ గౌడ్, బూరుకుంటా సంజీవ, మెండే కుమార్, మామిళ్ళ మల్లేష్, కనకమామిడి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన హుండీ ఆదాయం...రూ.4.71 లక్షలు



గుడివాడ, మే 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ పట్టణం మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం హుండీలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి.సుధాకర్ పర్యవేక్షణలో సోమవారం తెరిచి లెక్కించారు. భక్తులు మరియు ధార్మిక సంస్థల సభ్యులచే అధికారుల పర్యవేక్షణలో జరిగిన లెక్కింపు ప్రక్రియను దేవస్థానం మండపంలో నిర్వహించారు. మూడు నెలల 16 రోజుల తర్వాత హుండీని తెరిచి లెక్కించగా 4 లక్షల, 71వేల,048 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాదయ శాఖ అధికారులు సుధాకర్, ఈవో యార్లగడ్డ వాసు తెలియజేశారు. హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని బ్యాక్ ఖాతాలో జమ చేసి, వైదిక కార్యక్రమాల నిర్వహణ, దేవస్థాన అభివృద్ధికి వినియోగిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు సాయన రాజేష్ తెలిపారు. భక్తులు దేవస్థానం అభివృద్ధిలో భాగస్వాములు కావాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మురళి, నారాయణ, పలు ధార్మిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షణ చేయాలి

### కొణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,**(నేటి శుభోదయ):** పైలెట్ గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఇండ్ల లబ్ధిదారులతో నిర్మాణంలో సాదకబాదకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలి, ఇసుక, మట్టి అందుతుందా అడిగి తెలుసుకున్నారు. సిమెంట్, స్టీల్ తదితర సామాగ్రి గ్రూప్ గా ఏర్పడి, ఒకేచోట కొంటె తక్కువ ధరకు దొరుకుతుందని సూచించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 20 మండలాల నుండి ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. పైలట్ గ్రామాల్లో 875 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు. మంజూరు ఇండ్లలో 568 ఇండ్లు పునాదుల స్థాయి, 442 బేస్మెంట్ పూర్తి, 70 ఇండ్లు రూఫ్ స్థాయి, 5 స్లాబ్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. 420 మందికి చెల్లింపులు చేసినట్లు కలెక్టర్ అన్నారు.



పునాది పూర్తయిన తర్వాత రూ. లక్ష, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత రూ. లక్ష లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామని కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా డబ్బు ఇప్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. చిన్నగోపతి గ్రామంలో 52 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 43 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు. 5 ఇండ్లు రూఫ్ స్థాయి, 10 ఇండ్లు లేంటల్ స్థాయి, మిగతావి బేస్నెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు.



అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఇంచార్జ్ తహసీల్దార్ రాము, హౌజింగ్ డిఇ పి. సాయిరాం రెడ్డి, ఏఇ ఉమామహేశ్వర రావు, చిన్నగోపతి పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ సన్నిధిలో ఇంటూరి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు ...





నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( బాపట్ల/సింగరకొండ): బాపట్ల జిల్లా అద్దంకి మండలం శింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వద్ద నూతన ధ్వజస్తంభం, ఆలయ కలిశ పునఃప్రతిష్ట, మహా కుంభాభిషేకం కార్యక్రమాలలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ, ఆలయ వేద పండితులు ఇంటూరి దంపతులకు ఘన స్వాగతం పలికారు.. అనంతరం ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన పీఠాధిపతుల వద్ద ఇంటూరి కుటుంబం ప్రత్యేక ఆశీర్వచనాలు తీసుకున్నారు. శింగరకొండ జరుగుతున్న దైవందిత కార్యక్రమాలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారు ,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు...



## మణికొండ నేతాజీ పార్క్ వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి పునరనిర్మాణం

### కస్తూరి నరేందర్.




మణికొండ ప్రతినిధి.మే19(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ పార్క్ అలాగే వాకింగ్ ట్రాక్ ను అభివృద్ధి పునరనిర్మాణం చేయు టకు సహకరించిన మణికొండ మునిసిపల్ మాజీ ఛైర్మెన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ ను మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి లను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని పంచే పార్కును డెవలప్మెంట్ చేయడం అది ప్రజలకు ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు. అందుకు సహకరించిన కస్తూరి నరేందర్, అలాగే మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. ప్రజా ప్రతినిధులు అంటే ఎప్పుడూ ప్రజల మేలుకోరే నేతలుగా ఈ విధంగానే ఉండాలని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు నేతాజీ పార్క్ వాకర్స్ అందరూ పాల్గొన్నరు.

## నూతన బస్ సర్వీస్ ను స్వయంగా నడిపి ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి






నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కందుకూరు) : కందుకూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు నూతనంగా కందుకూరు నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నకు బస్ సర్వీస్ ను సోమవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా బస్ సర్వీస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆర్టీసీ అధికారులు, తెలుగునాడు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానానికి నడుపుతున్న ఈ నూతన బస్ సర్వీసును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు ఆర్టీసీ అధికారులు కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య తెలుగు నాడు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అధనపు కట్నం కేసులో 3 సంవత్సరాలు జైలు శిక్ష

ఖమ్మం లీగల్,**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా, ఏన్కూరు మండలం కు చెందిన నామా నరేష్ కు ( 30 ) అధనపు కట్నం కేసులో 3 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు జరిమాన 10,000/-రుపాయలను విదిస్తూ మొదటి అధనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి శివరంజని సోమవారం తీర్పు చెప్పారు. శ్రీనివాసరావు కధనం ప్రకారం నాకూతురని నిందితుడికి 27-5-2011 న వివాహం జరిగింది. వీరి సంసారం కొన్ని సంవత్సరాలు మంచిగానే జరిగింది. తర్వాత కాలం నుండి అధనపు కట్నం తీసుకొని రమ్మని వేదిస్తున్నాడని, ఆ వేధింపులు కు తాళ్ళ లేక నిందితుడి బార్య 9-6-2019 న భర్త ఇంటి లోనే ఉరి వేసుకొని చనిపోయిందని ఏన్కూరు పోలీస్ లకు పిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేసి నారు. అట్టి కేసు ను విచారించిన న్యాయమూర్తి మొత్తం సాక్షలను విచారించి నిందితుడి పై నేరం ఋజువు కావడంతో పై విదంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. మిగతా నిందితుల పైనా కేసు కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరుపున పి. పి. స్వప్నా వాదించగా, లైజన్ ఆఫీసర్ కె. శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ భరత్ హెూంగార్డ్ శ్రీనివాసరావు లు సహకరించారు.

## మున్సిపల్ కార్మికుడు హరి కుమారుడు సోమశేఖర్ మృతిపై జరపాలి

### సోమశేఖర్ మృతిపట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 19, (నేటి శుభోదయ): కొత్తగూడెం మున్సిపల్ శాఖలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మేడి హరి కుమారుడు మేడి సోమశేఖర్ (15) అనుమానాస్పద మృతిపై న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంబంధిత పోలీస్ శాఖా అధికారులను కోరారు. సోమశేఖర్ మృతదేహాన్ని సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో సందర్శించి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి దైర్యం చెప్పారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సోమశేఖర్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ అనుమానాలను నివృత్తి చేయాలనీ, న్యాయ విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలనీ కోరారు. తల్లిదండ్రులకు కడుపుకోత తీర్చలేనిదని, తల్లిదండ్రులు దైర్యంగా ఉండాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, బత్తుల నాగరాజు, నవీన్, సుధాకర్ తదితరులు వున్నారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి గొట్టిపోలు రామ సుబ్బారెడ్డి 50,116/రూపాయలు విరాళం

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (గుడ్లూరు/ నెల్లూరు): నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం 54 అడుగుల ఎత్తు విరాట్ ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి తిరుపతి జిల్లా గూడూరు వాస్తవ్యులు కీర్తిశేషురాలు స్వర్గీయ గొట్టిపోలు రాధా రాణి జ్ఞాపకార్థం భర్త రామసుబ్బారెడ్డి , వారి కుమారుడు సోమనాథ్ దీపక్, కోడలు తేజస్విని, మనుమడు ఓ మానుష్ కార్తికేయ లు 50 వేల 116 రూపాయలు విరాళం అందించారు. గూడూరు లోని ఆయన నివాసంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు కు ఆ మొత్తం అందజేశారు. ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం, భక్తులకు తిరుమలలో, జపాలిలో అందజేస్తూ నిరంతరం ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుఙ్ఞ సహిత సువర్చల ఆంజనేయ స్వామి సేవలో, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవలో తాను తరిస్తూ అందరిని తరింప చేయాలని సత్సంకల్పంతో అందరిని భక్తి మార్గం వైపు నడిపించడంలో తన వంతుగా కరపత్రాలు రూపంలో హనుమాన్ చాలీసా పారాయణము,



గోవింద నామాలు ముద్రించి భక్తులకు ఉచితంగా పంపిణీ చేయడం విశేషం. స్థానికంగా ఉన్న ఆలయాలలో భజనలు, హనుమాన్ చాలీసా పారాయణం, నిర్వహిస్తూ భక్తులను సొంత ఖర్చులతో తిరుమల జపాలి క్షేత్రానికి తీసుకువెళ్లి అక్కడ 108హనుమాన్ చాలీసా పారాయణం, తిరుమల శ్రీవారి దర్శనం, స్థానిక ఆలయాలలో ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆధ్యాత్మిక మార్గంలో భావితరాలకు ఆదర్శంగా గొట్టిపోలు రామసుబ్బారెడ్డి నిలుస్తున్నారు. పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి విరాళం అందించడమే కాకుండా హనుమాన్ చాలీసా పారాయణం స్థూపం లో ఉంచే ఓమ్ హనుమతే నమః అనే మంత్రం రాసి ఉంచే రాగి రేకు యంత్రాలను భక్తులతో రాయించే కార్యక్రమంలో స్వయంగా పాల్గొనటం చూస్తే హనుమసేవకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యం మనకు కనిపిస్తుంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. వారికి ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుఙ్ఞ పరివారదేవతా సమేత శ్రీ సువర్చల పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున వారికి హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

## నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### రాబోయే తరాలకు కేజీబీవీ విద్యార్థినులు రోల్ మోడల్ గా నిలవాలి
### కొణిజర్ల బస్వాపురం కేజీబీవి పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్











ఖమ్మం,**(నేటి శుభోదయ):** విద్యార్థినులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కొణిజెర్ల మండలం బస్వాపురం గ్రామంలోని కేజిబీవి పాఠశాలలో జిల్లాలోని కేజీబీవి విద్యార్థినులకు చేపట్టిన వేసవి శిక్షణా శిబిరంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కెజిబివి విద్యార్థినులచే రూపొందించిన పెయింటింగులు, ఆకర్షణీయమైన కాగితపు బొకేలు, వస్తువులను పరిశీలించి, విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అసమానతలు తగ్గాలంటే చదువు చాలా ముఖ్యమని, మన తల్లితండ్రులకు, పూర్వీకులకు చదువుకునే అవకాశం లేదని, ప్రస్తుతం మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎక్కడ పుట్టాం, కులం, మతం, కుటుంబ స్థితిగతులు మన చేతిలో లేవని, మనం ఏం సాధిస్తామనేది మాత్రమే మన చేతిలో ఉందని అన్నారు. మైండ్, బాడీ ఏకీకృతం చేసి కృషి చేస్తేనే విజయం సాధ్యం అవుతుందని, పేదలు పైకి రావాలంటే కేవలం చదువుతో మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థిలో మంచి టాలెంట్ ఉందని, సరైన సమయంలో కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. మొక్కకు సరైన సమయంలో నీరు పోయకుండా ఉంటే ఎలా ఎండిపోతుందో, జీవితం కూడా సరైన సమయంలో కృషి చేయకపోతే వృధా అవుతుందని అన్నారు. జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చినా పట్టుదలతో సాధించాలని, ఇతరులు అనే మాటలు ఎప్పుడూ పట్టించుకోవద్దని, ఎంతమంది మనల్ని నిరుత్సాహపరిచినా, ఎగతాళి చేసినా కూడా లక్ష్యం వైపు మాత్రం దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్ష పూర్తి స్థాయిలో తొలగించేలా కేజీబీవీ విద్యార్థినులంతా జీవితంలో గొప్ప విజయాలు సాధించాలని, రాబోయే రోజుల్లో ఆడపిల్లలకు, వారి తల్లిదండ్రులకు మీరంతా రోల్ మోడల్ లాగా ఎదగాలని అన్నారు. అనంతరం విద్యార్థినులు కేజీబీవి లలో ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. విద్యార్థినులు చెప్పిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, కెజిబివి జిల్లా కోఆర్డినేటర్ తులసి, కెజిబివి ఎస్ఓ, కొనిజర్ల ఇంచార్జ్ తహసీల్దార్ రాము, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 19, (నేటి శుభోదయ): 2024-25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈసారి పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం7635 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారికి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయినుంచిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పత్రాల బండల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలో కి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా నిర్ణీత ప్రాంతాలకు జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అందరు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీ. సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి సిహెచ్ వెంకటేశ్వరరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి, పోలీస్ శాఖ నుండి ఎస్ బి ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ట్రాన్స్ కో, పోస్టల్ శాఖ ఏ ఎస్ పి చిన్న యాకయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్, జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి రమణారావు మరియు వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

### వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 19, (నేటి శుభోదయ): జిల్లాలో ఉన్న వాహనాలన్నిటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయ పరిశీలనకు విచ్చేసిన వరంగల్ డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్ణీత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని లేనియెడల అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ మరియు పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, కొత్తగూడెం ఎం వి ఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎం వి ఐ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదోళ్లకు అండగా రాజనర్సింహ ఫౌండేషన్

### త్రిషమ్మ ఆదేశాల మేరకు చెక్కును అందజేసిన నాయకులు



(నేటి శుభోదయ) ప్రతినిధి శ్రీనాథ్ చారి, మెదక్ జిల్లా,మే19,: మండల కేంద్రంలోని రేగోడు గ్రామానికి చెందిన మెతుకు దత్తు చారి కుటుంబానికి రాజనర్సింహ ఫౌండేషన్ ద్వారా సోమవారం నాడు చెక్కును పంపిణీ చేశారు. వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరియు త్రిషమ్మ గార్ల ఆదేశాలతో రేగోడ్ మండల కేంద్రంలోని దత్తు కుటుంబానికి ఫౌండేషన్ తరపునా మరణించిన వాణి కుటుంబానికి చెక్కును పంపిణీ చేసిన నాయకులు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాజనర్సింహ ఫౌండేషన్ ద్వారా చాలామంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ పేద కుటుంబాలకు మేమున్నామంటూ భరోసాను కల్పిస్తున్న రాజనర్సింహ ఫౌండేషన్ అనీ రేగోడ్ నాయకులు ఫౌండేషన్ ద్వారా వస్తున్న చెక్కులను మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్థిక బాధపడుతున్న విషయం తెలుసుకుంటూ త్రిషమ్మ నేనున్నా అంటూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారని రేగోడు కాంగ్రెస్ నాయకులు అన్నారు.రాజనర్సింహ ఫౌండేషన్ కీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో , పిఎస్సిఎస్ మాజీ చైర్మెన్ శ్యామ్ రావు దొర, కాంగ్రెస్ పార్టీ కో ఆప్షన్ నెంబర్ చోటు మియా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్, శ్రీధర్ సెట్, ఫాజిల్, క్రిష్ణ సెట్ ,శ్రీనివాసరెడ్డి, దశరథ్, శివకుమార్, మహేష్, హరీష్ కుమర్, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

హైదరాబాద్

మంగళవారం - 20 - మే - 2025

# ‘తీరు మారదా’ ....?

## మొండి తనంతో ఉద్యోగులకు దూరం అవుతున్న

## “ కళావతి” నచ్చితే ఇలా నచ్చకపోతే వేరోలా

ఖమ్మం,(**నేటి శుభోదయ**): ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి మొండి తనంతో ఉద్యోగులకు ఆమె రోజు రోజుకు దూరం అవుతోంది అనడానికి ఎలాంటి సందేహం అవసరం లేదు. గతంలో ఆమె ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి గా పని చేసిన కాలంలో పని తనం బాగా లేక, మరోవైపు శాఖ పై పూర్తి స్థాయిలో పట్టు లేకపోవడం కారణంగా సూర్యాపేట జిల్లా కు సరెండర్ చేశారు. అయితే ఆమె ఎదో విధంగా పైరవీ చేసుకుని మళ్ళీ ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి గా వచ్చారు. వచ్చిన నాటి నుంచి వైద్య ఆరోగ్యశాఖ లో పని చేసే సిబ్బంది, ఉద్యోగులను సమన్వయం చేసుకోవడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కనీసం విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవడం లో ఘోరంగా వైఫల్యం చెందారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. నిత్యం విధులకు హాజరైన వారిపై ఆమె ప్రతాపం ఎక్కువే మరి. ఇటీవల ఓ ఉద్యోగి కి మెమో జారీ విషయం లో వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉన్న వర్గ విభేదాలు తారా స్థాయికి చేరుకుంది. మరోవైపు ఎన్ హెచ్ ఎం, ప్రోగ్రాం ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న బిందు రోజు వారిగా విధులకు హాజరు కాక పోయినా ఆమె పై చర్యలు తీసుకోవాల్సిన అధికారిణి మీనా మీసాలు లెక్కిస్తున్నారు. ఆమె మిర్యాలగూడ నుంచి అఫ్ అండ్ డౌన్ చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈ శాఖ లో విధులు నిర్వహిస్తున్న ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ కూడా నిత్యం సూర్యాపేట నుంచి రావడం జరుగుతుంది. ఇరువురు కూడా సూర్యాపేట, మిర్యాలగూడ పట్టణంలో సొంత ఆసుపత్రులను నిర్వహిస్తు రెండు చేతులా సంపాదిస్తున్నారు. రెండు దశాబ్దాల పైగా విధులు నిర్వహిస్తున్న ఓ చిరు ఉద్యోగి పై కక్షసాధింపు గా వ్యవహరిస్తూ ఉండటం వల్ల మిగతా ఉద్యోగులు, సిబ్బంది కి ఈ అంశం మింగిడు పడటం లేదు. ఇదిలా ఉండగా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణికి శాఖ పై క్షేత్ర స్థాయిలో పట్టు లేకపోవడం వలన ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం షరా మామూలే మరి. శాఖ లో జరుగుతున్న పలు లోపాలపై సంబంధించిన అధికారులు దృష్టి సారించక పోవడం ఒక కారణం అని చెప్పక తప్పదు. వైద్య ఆరోగ్యశాఖ కు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని శాఖ అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనుల కార్యచరణను

## రైతుల వ్యవసాయ భూములకు అనుసంధానం చేయాలి

### నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసి, రైతుల సంక్షేమం కోసం పాటుపడాలి

### ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం ఇవ్వాలి

### ఫీల్డ్ అసిస్టెంట్స్ ధనలక్ష్మి, శ్రీలక్ష్మి కు ఘన సత్కారం

### : ఆర్.పి.వి. ఫౌండర్, సయ్యద్ సాదిక్ అలి



ఖమ్మం, (**నేటి శుభోదయ**): జాతీయ ఉపాధి హామీ కూలీ పనుల కార్యక్రమం రైతుల వ్యవసాయ భూములకు భూముల పనులకు అనుసంధానం చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. సోమవారం పలు కార్మిక, కర్షక ఇతర విభాగ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఖమ్మం జిల్లాలోని రూరల్ మండలం ప్రాంతంలో గల కాచిరాజు గూడెం, గూడూరుపాడు గ్రామాలలో ఉపాధి హామీ కూలీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఈ మేరకు సయ్యద్ సాదిక్ అలీ ఉపాధి హామీ కూలీల జీవన స్థితిగతులు వారికి అందుతున్న వేతనాల అంశంపై అక్కడే ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ధనలక్ష్మి, శ్రీలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలి పనులను వ్యవసాయ భూముల పనులకు అనుసంధానం చేసి రైతుల సంక్షేమానికి పాటు పడితే అన్నదాతలు ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిలో రాణిస్తారని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోచన చేయాలని ఆయన కోరారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అన్నం పెట్టే రైతన్నకు అన్నపూర్ణగా పిలిచి పిలుస్తున్న ప్రభుత్వాలు అండగా నిలవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన కోరారు ఈ అంశం పట్ల త్వరలో తెలంగాణ రాష్ట్ర మంత్రులకు వినతి లో విన్నవించినట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీల పనుల అంశంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ లకు శాలువాతో ఆయన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రూరల్ మండలం కార్యవర్గ సభ్యులు పెంటు సాహెబ్, రిటైర్డ్ ఆర్మీ మదార్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.



## వివాదాలకు దూరంగా, సంతోషకర వాతావరణం లో

## పెద్దమ్మతల్లి తిరునాళ్ల వేడుకలు జరగాలి

### ఎం బీమా నాయక్ (సర్కిల్ ఇన్స్పెక్టర్ పామూరు)





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (సిఎస్ పురం /కనిగిరి): ఈనెల 30వ తేదీ నుంచి జూన్ 5 వరకు సి ఎస్ పురం పట్టణంలో వైభవంగా జరుగు రాచూరి పెద్దమ్మతల్లి తిరునాళ్ల వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో, స్థానిక నాయకులతో, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తిరునాళ్ల వేడుకలు భక్తిశ్రద్ధలతో, వివాదాలకు దూరంగా, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. మద్యం మత్తు పదార్థాలకు దూరంగా చట్టబద్ధంగా చట్ట పరిధిలో వ్యవహారాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుమన్, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

## రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ(నేటి శుభోదయ): వెల్దండ మండలం సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ కుమారుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ (హైజాక్),పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,సురమళ్ళ సుభాష్,రాఘయిపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొండల్ యాదవ్,గిరి,కిరణ్ నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మహోన్నోత వ్యక్తి ‘వస్తానవి’

ఖమ్మం,(**నేటి శుభోదయ**): చిన్న పెద్దా తార తమ్యం లేకుండా ప్రతి ఒక్కరి నీ చిరు నవ్వు తో పలకరిస్తూ, వారి సమస్యలను వింటూ , వాటిని పరిష్క రించేందుకు ప్రయత్నాలు చేస్తూ, మానవ జన్మ ఫలిత కర్మ కార్య కార్యక్రమాలు ఆచరిస్తూ, ఇహ పరా లోకాలలో సద్గతి కు అర్హత సాధించిన మహోన్నోత వ్యక్తి హజరత్ మౌలానా గులామ్ మహమ్మద్ వస్తానవి (రహ్) అని వక్తలు కొనియాడారు. ఆదివారం రాత్రి స్థానిక సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో కరస్పాండెంట్ దారుల్ ఉలుమ్ హైదరాబాద్ , ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యుడు హజరత్ మౌలానా హుస్సాముద్దిన్ సాహెబ్ అధ్యక్షతన వస్తానవి సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కరస్పాండెంట్ మిస్బాహు ల్ హైదరాబాద్ , హజరత్ మౌలానా బషీర్ హుసామి మాట్లాడుతూ జీవితం యొక్క అర్థం , పరమార్థం తెలిసి , సంపూర్ణ మానవుడిగా సాఫల్యత సాధించిన మహోన్నత వ్యక్తిత్వం వస్తానవి ది అని కొనియాడారు. మనం ఒక





పని చేసి , ఒక గొప్ప పని చేశామని భావిస్తుంటాము. కానీ ఆయన తన జీవితకాలంలో ఎన్నో గొప్ప పనులు చేసినప్పటికీ సగటు మనిషిలా మసులుకునే వారనీ తెలిపారు. ఉత్త చేతులతో వచ్చాము , ఉత్త చేతులతో పోతాము అనే విషయాన్ని చెప్పడమే కాకుండా దానిని ఆచరించిన మహోన్నత వ్యక్తి వస్తా నవి అని పేర్కొన్నారు. తన జాతి , తన జన్మభూమి రుణం తీర్చు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తన జీవిత ప్రస్థానాన్ని ఉదాహరణగా చూపించారు. దేశంలో నెలకొన్న కాలమాన పరిస్థితుల నేపథ్యంలో ప్రేమాభిమానాలను కురిపించాల్సిన అవసరం , ఆవశ్యకత ఉందని ... చెప్పడం మాత్రమే కాదు ఆచరించిన వ్యక్తి ఆయన అని తెలిపారు. ఆయన జీవిత చరిత్ర ద్వారా మనం కూడా ప్రతి ఒక్కరిపై ప్రేమాభిమానాలను కురిపించాలని పిలుపునిచ్చారు. అల్లా అతడికి ఇచ్చిన బాధ్యతలు పూర్తిగా నెరవేర్చిన వ్యక్తి వస్తానవి అని స్పష్టం చేశారు. అతడి జీవితం అతడిది కాదని అతడు జీవించిన జీవితం ప్రజలదని , దీని నుండి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పొందటమే కాకుండా మనిషిగా పుట్టిన వ్యక్తి మనిషి గా తన బాధ్యతాయుత మైన జీవితాన్ని గడపాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన హజరత్ మౌలానా హుస్సాముద్దిన్ సాహెబ్ ప్రసంగిస్తూ సామాన్య వ్యక్తిగా పుట్టి , సామాన్య వ్యక్తిగా ఎదిగిన హజరత్ మౌలానా గులామ్ మహమ్మద్ వస్తానవి ధన్యజీవి అని



కొనియాడారు. దైవం మానవజాతిని అకారణంగా సృష్టించలేదని , తనను ఆరాధించమని , తనను ప్రార్థించమని అనే ఉద్దేశంతో మానవజాతిని సృజించడం జరిగిందని తెలిపారు. అల్లా ఉద్దేశాన్ని అక్షరాల తన జీవితంలో ఆచరించిన మహోన్నత వ్యక్తి వస్తా నవి అంటూ పేర్కొన్నారు. దేశంలో ధార్మిక విద్యా ను ప్రోత్సాహం కల్పించడంలో వస్తానవి గురుతర బాధ్యతను చేపట్టారని తెలిపారు. పనిని ప్రారంభించడం నీ విధి , దానిని పూర్తి చేయడం దైవం పని... కాబట్టి పనిని ప్రారంభించడం మాత్రం మాన కూడదనే సూత్రం ఆధారంగా వస్తానవి దేశంలో ... ఇంజనీరింగ్ , ఫార్మసీ , లా కళాశాలలను విస్తృతంగా స్థాపించారని వివరించారు. దైవం ఏ ఉద్దేశ్యం తో ఆయన ను దివి నుండి భూమికి పంపించారో ఆ కర్తవ్యాన్ని నెరవేర్చిన వ్యక్తి వస్తానవి అని వెల్లడించారు. చిరునవ్వు



నవ్వుతూ ప్రతి ఒక్కరి సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ఆ పని పూర్తిచేసే వరకు విశ్రమించటం ఆయన గొప్పతనం అన్నారు. ఆయన జీవితం నుండి ప్రతి అంశంలో మనము స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. వస్తానవి సంతాప సభ నిర్వహణ బాధ్యతలను వహించిన హాఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ కూడా మాట్లాడుతూ వస్తానవిజీవితం ,ప్రస్థానం , ఆయన చేసిన కార్యక్రమాలను వివరిస్తూ ధార్మిక రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఆయననుండి స్ఫూర్తిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ జలాలుద్దీన్ ఖా స్మి , ముఫ్తీ ఆసిఫ్ అలీ ఖా స్మి , హాఫిజ్ జక్కీ ఉల్లా ,ముఫ్తీ అబ్దుల్ ఖలేక్ ఖా స్మి , హాఫిజ్ సయ్యద్ సలీమ్ , మౌలానా ముజాహిద్ ఇషాతి , ముఫ్తీ ఇజ్రాయిల్, ముఫ్తీ షుజా ఉద్దీన్ ఇషాతి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### ఎప్పటికప్పుడు పంట మార్పిడి చేసుకోండి

### వ్యవసాయ శాఖ అధికారుల సూచన

### చెట్లను పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి



ఏన్కూరు,(**నేటి శుభోదయ**): తక్కువ యూరియాను వాడుకొని సాగు ఖర్చును తగ్గించుకోవాలని రైతులకు డాక్టర్ కే రవికుమార్



సూచించారు .సోమవారం ఏన్కూర్ మండల మండల పరిధిలోని నాచారం గ్రామం రైతు వేదికలు “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” అనే కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె రవికుమార్ మాట్లాడుతూ...... రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వల్ల నేల తల్లిని కాపాడుకోవచ్చు అని సూచించారు. రైతులు పంట మార్పిడి చేసుకోవడం వల్ల దిగుబడి



ఎక్కువగా వస్తుందని, ఫెర్టిలైజర్ షాపుల దగ్గర్నుంచి రసీదులు తీసుకుని , భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చు అని తెలిపారు. పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉద్యానవన శాస్త్రవేత్త వి చైతన్య మాట్లాడుతూ... తాగు నీటినీ ఆదాయం చేయాలని దీనివల్ల భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అన్న అంశాలపై వివరించారు. భూమిలోని భూసార పరీక్షలు వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు తెలిపారు . అనంతరం జిల్లా రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... పంట మార్పిడి వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అన్నారు .మార్కెట్ కి అనుకూలమైన మంచి ధర వచ్చే పంటల గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వైరా డివిజన్ వ్యవసాయ సంచాలకులు తుమ్మల కరుణ శ్రీ మాట్లాడుతూ... రాబోయే వర్షాకాల సీజన్లో పంటలు వేసుకున్నాక వ్యవసాయ పద్ధతులు గురించి పూర్తిగా విశ్లేషణ చేశారు. ఏన్కూరు వెటర్నరీ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ.... పశువుల పెంపకం ,పశుగ్రాసం పై ఏ విధంగా అవగాహన పెంచుకోవాలో రైతులకు తెలిపారు. ఉద్యాన అధికారి వేణు మాట్లాడుతూ... రైతులకు ఫామ్ ఆయిల్ సాగుపై ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సబ్సిడీలు గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటలపై మొగ్గు చూపాలని సూచించారు. ఎరువులు, పురుగుల మందుల వాడకం తగ్గించుకోవాలని చీడ,పీడ నివారణ మార్గాల గురించి పలువురు శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అనంతరం ఏన్కూర్ వ్యవసాయ శాఖ అధికారి ఏ నరసింహారావు రైతులు అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు మేలైన దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం రైతులు అడిగిన పలు సందేహాలను శాస్త్రవేత్తల స వివరంగా వివరించారు . ఈ కార్యక్రమంలో విత్తన అధికారి తేజశ్రీ, మాజీ ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, ఏ ఈ ఓ కమలాకర్, భాగ్య లహరి ,నవ్య, భవ్య, వ్యవసాయ విద్యార్థులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రీయ సాగు పంటల ఆర్గానిక్ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఖమ్మంలో సహజ సిద్ధమైన ఉత్పత్తుల హెల్త్ మార్కెట్ ఏర్పాటు

### రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకునేలా ఏర్పాట్లు

### అర్గానిక్ ఉత్పత్తులు అమ్మే వారికి, కొనుగోలుదారులకు లాభం వచ్చే విధంగా చర్యలు

### వీడియోస్ కాలనీ సమీకృత మార్కెట్ లో ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం మార్కెట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,(**నేటి శుభోదయ**): సేంద్రీయ పద్దతుల్లో సాగు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వల్ల ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం ఎన్ఎస్పీ రోడ్, వీడియోస్ కాలనీ లోని సమీకృత మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరుపయోగంగా ఉన్న నాన్ వెజ్ మార్కెట్ ను ఆర్గానిక్ ఉత్పత్తుల మార్కెట్ గా ఏర్పాటు





చేసేందుకు అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సహజ సిద్దంగా పండించే పండ్లు, బియ్యం, పలు రకాలైన ఉత్పత్తులను విక్రయించేందుకు మార్కెట్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని, మార్కెట్ కు ఆకర్షనీయమైన రంగులు వేయాలని, రైతులకు స్టాల్స్ కేటాయించాలని, వివిధ రకాల సూచనలు చేస్తూ వారం, పది రోజులలోపు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రసాయనాల వాడకాల ఉత్పత్తుల వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, దళారులు లేకుండా రైతులు నేరుగా అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, ఇప్పుడు ఉన్న కాలంలో మాత్రం మన ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతున్నాడమని అన్నారు. అర్గానిక్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, సరైన వేదిక కోసం ఖమ్మం జిల్లాలో వారం, పది రోజులలోపు ఆర్గానిక్ ఉత్పత్తులతో హెల్త్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు



నేరుగా వినియోగదారులకు అమ్ముకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, మార్కెట్ కార్యదర్శి శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడు అజెండా నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం..!

## శాఖల పరంగా అభివృద్ధి,అన్ని వర్గాలకు సమతుల్య సంక్షేమం, అందే విధంగా తీర్మానాలు..!

## కోటి సభ్యత్వాలు కలిగిన పార్టీ తెలుగుదేశం..!

## తెలుగుదేశం పార్టీ, అభివృద్ధి, సంక్షేమంపై, సుదీర్ఘంగా మాట్లాడిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర ) (వింజమూరు/ ఉదయగిరి): ఉదయగిరి నియోజకవర్గం మినీ మహానాడు అజెండా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం, ధ్యేయంగా తీర్మానాలను ఆమోదించారు. సోమవారం వింజమూరు మండల కేంద్రం లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న ఎస్వీఎస్ కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా వందనం చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, వివిధ కారణాలతో, అసువులు బాసిన వారికి, మరియు పహాల్గంలో ఉగ్రవాదుల చేతుల్లో అమరులైన వారికి, పాకిస్తాన్ దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులర్పిస్తూ, రెండు



నిమిషాలు మౌనం పాటించారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, అన్ని వర్గాలకు సమతుల్యంగా సంక్షేమ పథకాలు, అన్ని శాఖల పరంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా, తీర్మానాలు చేశారు. పార్టీ విధివిధానాలు, తెలుగుదేశం పార్టీ స్థాపించడానికి గల కారణాలు, స్థాపించిన తర్వాత జరిగిన పురోగ అభివృద్ధి, సంక్షేమం, ఎదుర్కొన్న ఆటుపోట్లు, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన నష్టం, టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పది నెలల కాలంలో చేసిన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పోలవరం, అమరావతి, పెట్టుబడులు, పరిశ్రామిక రంగ అభివృద్ధి, నియోజకవర్గంలోని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, జరిగిన అభివృద్ధిపై, టిడిపి నేతలు ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవం



కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన పార్టీని స్థాపించారు అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.ఎన్నో సంస్కరణలు చేశారన్నారు.కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 97 వేల సభ్యత్వాలు 56 శాశ్వత సభ్యత్వాలు మనం సాధించిన ఘనత అని తెలియజేశారు. 175 నియోజకవర్గాల్లో మన నియోజకవర్గం 12వ స్థానంలో ఉందన్నారు. 143 పంచాయతీలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నానని తెలిపారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నానన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటికే రెండు కోట్ల రూపాయలు విరివిరిగా బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని నాలుగు సంవత్సరాలలో రెవిన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఘటిక సిద్దేశ్వరం, ఉదయగిరి కోట, శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానాలను కలుపుతూ టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. దీని ద్వారా ఉపాధి అవకాశాలతో పాటు ఆదాయ వనరులు చేకూరుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో, పెన్షన్ దారులకు 4000 పింఛన్, ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం డీఎస్సీ ఏర్పాటు చేసిందన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు అందజేస్తున్నారు అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వం ప్రారంభించనున్నదని తెలిపారు.ముఖ్యంగా మహానాడులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, వెటర్నరీ కళాశాల, ఆయుర్వేద కళాశాల, ఎం ఎస్ సి పార్క్ ఏర్పాటు, సీతారాంపురం హై స్కూల్ నుండి హైవే వరకు డబుల్ రోడ్డు, ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయుట, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించుట, రైతు బజార్లు, రైతులకు సబ్సిడీ ద్వారా మందు పిచికారి డ్రోన్లు అందజేయుట, సోమశిల హై లెవెల్ కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుట, 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందజేయుట, బీసీ వసతి గృహాలకు నిధులు కేటాయించి వసతులు కల్పించుట, మైనార్టీ, ఎస్సీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాలను జిల్లా కమిటీకి అందజేయడం జరుగుతున్న అన్నారు. మినీ మహానాడులో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వరదల నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ పరిశీలకులు వికాస్ హరికృష్ణ, జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ వారందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు ముఖ్యంగా జమ్మలపాలెం సర్పంచి బుర్రి శ్రీ వేణి వింజమూరు సర్పంచ్ నల్లగొండ సృజన వింజమూరు వైస్ ఎంపీపీ ఆనంగి రమణయ్య ఉదయగిరి మైనార్టీ నాయకులు సౌరుద్దీన్ సీతారాంపురంలోని కరుడుగట్టిన వైసిపి 15 కుటుంబాలు తెలుగుదేశం



లో చేరారు.ఎంతో కన్నుల పండుగగా జరిగిన మినీ మహానాడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఉదయగిరి తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వికాస్ హరి కృష్ణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు



యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కాకర్ల వెంకట్, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య,రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని వెంకట రామారావు, బీసీ సెల్ అధికార ప్రతినిధి, గంజాం రాఘవేంద్ర, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి టీఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మోట్ల సత్యం వాణిజ్య విభాగ కార్యదర్శి, చంద్ర అబ్బయ్య నాయుడు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, వంటేరు జయచంద్రారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి యారవకృష్ణయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రావిళ్ళ నాగేంద్ర, మాజీ జడ్పిటిసి సభ్యులు పాముల సుబ్బరాయుడు, దామా మహేష్, చీదర్ల మల్లికార్జున, గువ్వాడ శ్రీనివాసులు, కలివేల జ్యోతి, జలదంకి మండలం ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, కలిగిరి ఎంపీపీ మెట్టుకూరి శిరీష, వింజమూరు మండలం మాజీ ఎంపీపీ చల్లా భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వర్లు, ఏపీ గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ, జిల్లా టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసు మల్లి వెంకటసుబ్బయ్య, జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కాకి ప్రసాద్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఓబులాపురం దేవ ప్రసన్న, మండల కన్వీనర్లు కప్పు ప్రభాకర్ రాజు, చింతనబోయిన బయన్న, పేలపూడి వెంకటరత్నం, చంద్ర మధుసూదన్ రావు, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మావిళ్ళపల్లి ఓంకారం, పులిగుంట్ల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు, యన్నం రామచంద్రారెడ్డి, గూడా నర్సారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, చేజర్ల భాస్కర్ రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, గురజాల వెంకటరమణయ్య, షేక్ ఖాజావలి, ఉండేలా గురువారెడ్డి, బాల గురువారెడ్డి, జిఎంకే రాయుడు, ఎంపీటీసీ సభ్యులు, వనిపెంట హైమావతి, యాకసిరి భవాని,దేవన బోయిన మధు, నియోజకవర్గంలోని మాజీ ఎంపీటీసీలు సర్పంచులు క్లస్టర్ యూనిట్, బూతు, కన్వీనర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారత వీర సైనికులకు వందనం

### సైనికుల వీరోచిత పోరాటాలకు యావత్ దేశం గర్విస్తుంది

### డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు) : జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు దీటుగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైనికులు దాడులు చేసి విజయవంతంగా ఉగ్రవాదులను మట్టుపెట్టిన సందర్భంగా భారత సైనికులకు సంఘీభావంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలో వేలాదిమంది తో తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ పతాకాలను ప్రతి ఒక్కరూ చేతబూని భారత్ మాతాకు జై, జయహొ భారత్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు పాల్గొని సైనికులకు సంఘీభావం తెలిపారు

# మే 22 నుంచి మే 28 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

### అదనపు కలెక్టర్ డి.వేణు



మంథని /పెద్దపల్లి, మే -19,**(నేటి శుభోదయ):** జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుండి మే 28 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ...పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 2538 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 1692 మొత్తం 4230 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరా నిఘాలో పరీక్ష ప్రశ్నాపత్రాలు తెరువాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతర విద్యుత్తు, వైద్య సదుపాయాలు కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు మున్సిపాలిటీ 14వార్డు మాజీ వార్డ్ సభ్యులు వస్పుల సాయిలు అమ్మ ఇటీవల మరణించడం జరిగింది.ఆ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్.ఆయన వెంట ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.నేనావత్ పత్య నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,ఖలీల్,సైదులు గౌడ్,భాస్కర్,జంగయ్య, తదితరులు ఉన్నారు

# ఎం వెంకటాయపాలెంను మండల కేంద్రంగా ప్రకటించాలి

### ఏదులాపురం నూతన మున్సిపాలిటిగా రూపాంతరం చెందిన నేపధ్యంలో నూతన ఎం.వి.పాలెం ను మండలాన్ని కేటాయించాలి

### పరిపాలన సౌలభ్యం కోసం మండల కేంద్రాన్ని అందించాలి

### రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సూచన

ఖమ్మం, **(నేటి శుభోదయ):** పరిపాలన సౌలభ్యంలో భాగంగా నూతనంగా నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడాగా ఎం వెంకటాయపాలెం గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం



రూరల్ మండల కేంద్రంలో గల కాశీరాజుగూడెం గ్రామంలో రైతులు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ సాదిక్ అలితో కలిసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పరిపాలన సౌలభ్యంలో భాగంగా ఎం.వెంకటాయపాలెం గ్రామంను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు వసతులు, అందుబాటులో ఉంటాయని, తద్వారా ప్రజల ఇక్కట్లు దూరం అవుతాయని సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.



నూతనంగా ఏర్పాటైన ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు హర్షణీయమని ఆయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఎం వెంకటాయపాలెం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని రైతులు ముక్తకంఠంతో నినదించారు. జాతీయ రహదారులైన 365 ఏ ఈ గ్రామం మీదుగా నేషనల్ హైవే వెళు_ందని, అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ హైవే కూడా మంగళ గూడెం ప్రాంతం నుంచి తీర్థాల వైపుకు వెళుతున్న నేపథ్యంలో మండల కేంద్రం అనివార్యమని ఆయన ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లా కేంద్రంనీకి రెండు వైపులా వెంకటాయపాలెం గ్రామాలు ఉన్నాయని, అర్బన్ ప్రాంతంలో గల వేపకుంట్ల గ్రామం చెంతన ఉండడంతో వేపకుంట్ల వెంకటాయపాలెం గా (వివిపాలెం ) అనే నామకరణంతో పిలుస్తారని, ఖమ్మం రూరల్ మండలంలో వెంకటాయపాలెం గ్రామం ముత్తగూడెం గ్రామం చెంతనే వుండటం వలన ముత్తగూడెం వెంకటాయపాలెం (ఎం వి పాలెం )అని నామకరణం ఉందని ఆయన పేర్కొన్నారు. గత రూరల్ మండలంలో 28 గ్రామ పంచాయతీలు గలవని, అందులో 12 గ్రామపంచాయతీలు నూతన మున్సిపాలిటీ ఏదులాపురంలో అంతర్భాగమయ్యాయని, మూడు గ్రామాలు మినహాయించి 18 గ్రామాలు ఖమ్మం రూరల్ మండలంలో కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ముత్తగూడెం వెంకటాయపాలెం మండల కేంద్రంగా ప్రకటించాలని గతంలో అసెంబ్లీలో కూడా ప్రకటన చేశారని ఆయన గుర్తు చేశారు.ముత్తగూడం వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 20 పడకల ప్రభుత్వ వైద్యశాల సేవలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వీటితోపాటు వెంకటాయపాలెం కేంద్రంగా ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్ నిర్మించి ప్రజలకు పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. పాలేరు నియోజకవర్గం, ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ, రూరల్ మండలం జనాభా వివరాల అంశానికి వస్తే మొత్తం జనాభా 76 357 మంది ఉన్నారని ఎస్ సి, ఎస్ టి జనాభాతో పోల్చి చూస్తే ముస్లిం మైనారిటీల సంఖ్యా బలం కూడా రూరల్ మండలంలో అధికంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటయ్య పాలెం సిపిఎం కార్యదర్శి వై వెంకట్రామయ్య, కాచిరాజుగూడెం న్యూ డెమోక్రసీ మాస్ లైన్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, సిపిఎం కాచిరాజుగూడెం మాజీ గ్రామ సర్పంచ్ తిరుమలయ్య, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

# పాఠ్యపుస్తకాలు పంపిణీ ప్రారంభించిన

### డిఇఓ సామినేని సత్యనారాయణ



ఖమ్మం,**(నేటి శుభోదయ):** రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. ఖమ్మం లోని పాఠ్యపుస్తకాల గోదామును జిల్లా సీఎంవో య లగందుల రాజశేఖర్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠ్యపుస్తకాల సరఫరా రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠ్యపుస్తకాలు పంపిణీకి సంబంధించి ఆయన సీఎం ఓ రాజశేఖర్ కు పాఠ్య పుస్తకాల గోదాం మేనేజర్ రఫీకి పలు సూచనలు చేశారు. అనంతరం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా డీఈవో సత్యనారాయణ ప్రారంభించారు. వారం రోజుల్లో పాఠ్య పుస్తకాలను అన్ని మండల కేంద్రాలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఎంఈఓ లు మండల కేంద్రం నుంచి పాఠశాలలకు ఈ





నెలాఖరులోగా పాఠ్యపుస్తకాలను సరఫరా చేస్తారని తెలిపారు. జిల్లాకు మొత్తం ఈ విద్యా సంవత్సరానికి గాను ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 492970 పుస్తకాలు అవసరం కాగా ఇప్పటివరకు 376380 పుస్తకాలు జిల్లాకు చేరాయి . మిగిలిన పుస్తకాలు వర్క్ బుక్కులు ఒక వారం రోజుల్లోపు పూర్తిస్థాయిలో చేరే అవకాశం ఉంది . ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలలకు నోటు బుక్స్ ను నేరుగా హైదరాబాదు నుంచి పాఠశాలలకే చేర్చడం జరిగిందని డీఈవో సామినేని సత్యనారాయణ తెలిపారు.

# నేడు ఎలిగేడు లో రెవెన్యూ, ఐటీ శాఖ మంత్రుల పర్యటన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని /పెద్దపల్లి, మే -19,**(నేటి శుభోదయ):** నేడు (మంగళవారం )ఎలిగేడు మండలంలో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు (మంగళవారం) మధ్యాహ్నం 12.15 నిమిషాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ వద్దకు రెవెన్యూ శాఖ, ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఎలిగేడు మండలంలోని ముప్పిరి తోట గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా మంత్రులు చేరుకుంటారని కలెక్టర్ తెలిపారు. నేడు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం 2025 రెవెన్యూ సదస్సు అవగాహన కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మంత్రులు ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని స్థానిక ఎమ్మెల్యే నివాసంలో భోజనం చేసి మధ్యాహ్నం 3 గంటల 15 నిమిషాలకు పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్ ద్వారా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బయలు దేరుతారని, మంత్రుల పర్యటనకు జిల్లాలో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మినీ మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి యువ నాయకులు అంచూరి వెంకటరెడ్డి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి): సోమవారం కనిగిరిలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మినీ మహానాడుకు పామూరు మండలం నుంచి భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గోపాలపురం టిడిపి యువ నాయకులు అంచూరి వెంకటరెడ్డి మిత్రులతో కలిసి మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అంచూరి మాట్లాడుతూ కడపలో జరుగు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## కనిగిరి లో అంగరంగ వైభవంగా జరిగిన

# టిడిపి మినీ మహానాడు

### భారీగా తరలివచ్చిన తెలుగుదేశం శ్రేణులు





నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడుకు ముందస్తుగా ప్రతి నియోజకవర్గంలో సోమవారం మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా కనిగిరి లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎం.బి.కె కళ్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం కనిగిరి నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులతో అత్యంత వైభవంగా ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గాని పలు సమస్యలను కేవలం





ఒక్క సంవత్సరం సమయంలోనే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పరిష్కరించి నియోజకవర్గంలో తనదైన ముద్రను వేశాడని వారన్నారు. ఉగ్ర



అంటే అభివృద్ధి అంటే ఉగ్ర అనే విధంగా కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యారవ శ్రీనివాసులు,యారవ రమాదేవి, బొల్లా నరసింహారావు, చుంచు కొండయ్య,తడికమల్ల సుబ్బారావు, డివి మనోహర్, మెంటా నరసింహారావు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, ఆర్ఆర్ రఫీ, యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, కోటిరెడ్డి, అంచూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని /పెద్దపల్లి, మే -19,**(నేటి శుభోదయ):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి అర్జీలను స్వీకరించారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన ఈ. ప్రతాప్ గ్రామ శివారు సర్వే నెంబర్ 48 లో గల 27 గుంటల భూమి మాజీ సర్పంచ్ ఆకుల గట్టయ్య అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ మంథని కు రాస్తూ సమస్య పరిష్కారానికి విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం బందారి కుంటకు చెందిన ఏ. శ్రీధర్ 34వ వార్డులో ఉన్న తన భూమిని అంజయ్య అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని సెట్ బ్యాంక్ లేకుండా నిర్మాణం చేశారని, దీనిపై విచారించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రద్దుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కొదురుపాక రైతులు చెరువు కట్ట నుంచి పొలాలకు వెళ్లే రోడ్డుకు బండలు అడ్డు వేసి రాకపోకలు నిలిపి వేస్తున్నారని వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన షహీదా బేగం తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని పదవ తరగతి వరకు చదివానని తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ రాష్ట్ర అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన

## ఎఎంసి చైర్మన్ యారవ దంపతులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి): సోమవారం కనిగిరిలో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మినీ మహానాడుకు పామూరు మండలం నుంచి భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన యారవ రమా శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా యారవ దంపతులు మాట్లాడుతూ కడపలో జరుగు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

### వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



ఏన్కూరు, **(నేటి శుభోదయ):** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సోమవారం ఏన్కూరు మండల పరిధిలో నీ నాచారం గ్రామానికి చెందిన అద్భుత వెంకటేశ్వర స్వామి కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .పూజా కార్యక్రమాల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం బద్రు తండా గ్రామానికి చెందిన బానోతు శంకర్ కూతురు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై



నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ , మేడ ధర్మారావు , మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, ముక్తి వెంకటేశ్వర్లు,సేవ్య, బగ్గ, నాగరాజు, చందమామ నర్సింహా రావు, గూగుల్ తూ శోభన్ నాయక్, చిన్న స్వామి, సామెల్,సురేష్, నాగేశ్వరావు, రవి, రాంబాబు, శ్రీను, లఘుపతి,కుమార్ , కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రిల్లో అర్హులు కాని వారే వైద్యులుగా కొనసాగున్నారా...!

### నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ రక్త పరీక్షా కేంద్రాలు నడుస్తున్నాయా
### ట్రామా కేర్ల లో సైతం అల్లోపతికి సంబంధం లేని వైద్యులు కొనసాగింపు
### రోగి మరణంకు శాస్త్రీయ పరమైన వైద్య కారణాలు చెప్పక పోవటం దారుణం

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రిల్లో ప్రతి మరణం వెనుక వైద్యల నిర్లక్ష్యం వుంటుందనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రుల్లో కొనసాగుతున్న ఎక్కువ శాతం వైద్యులు చైనా వైద్య విద్య ఎమ్ బి బి ఎస్, ల వారితోనే వైద్య సేవలు అందిస్తున్నారని , చైనా వైద్య విద్య అంటేనే డాక్టర్ కు ఎక్కువ కాంపౌండర్ కు తక్కువ అన్నట్టుగా ఉంటారని , చైనా లో డాక్టర్ పట్టా పొందిన వారు భారత్ లో అర్హత పొందే ప్రభుత్వ ఎగ్జామ్ వ్రాయాలని , అనేక మంది ఎగ్జామ్ వ్రాయకుండానే చైనా పట్టాతో ప్రైవేట్ , కార్పొరేట్ ఆసుపత్రుల్లో తక్కువ జీతాలకు వైద్యులుగా కొనసాగుతున్నారు . చైనా లో వైద్య పట్టా పొందిన అనేక మంది డాక్టర్లకు వైద్యం పట్ల పూర్తి స్థాయి అవగాహన ఉండకపోగా సరైన అనుభవం కూడా ఉండటం లేదని, రోగి నుండి లక్షలకు లక్షలు ఫీజు వసూలు చేస్తున్నారని , ఈ అద్దాల ఆసుపత్రిల్లో మెరుగైన వైద్యం కన్నా మరణ వైద్యమే జరుగుతుందని , రోగి రోగం తగ్గటం ఎటున్నా రోగి మాత్రం ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు జీవిత కాలం రోగిగా ఆ ఆసుపత్రులకు ధన ఆహారంగా మారుతున్నారు . కొన్ని కొన్ని ఆసుపత్రుల్లో యాజమాన్యం తరుపు నుండి వైద్యులే కాని వారు కూడా వైద్యులుగా రోగుల బంధువులను నమ్మిస్తు భారిగా డబ్బులు దోచుకుంటున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. అనేక ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అర్హత గల వైద్యులు కన్నా ఏ అర్హత లేని నకిలీ వైద్యుల హవానే ఎక్కువగా నడుస్తుందనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

ఈ మధ్య కాలంలో కార్పొరేట్ రక్త పరీక్షా కేంద్రాలు పుట్ట గొడుగుల్లాగ పుట్టుకోస్తున్నాయి .

ఆన్ లైన్ ప్రచారాల ద్వారా తక్కువ ధరలకే అన్ని రక్త పరీక్షలు అంటు రోగులకు దగ్గరవుతున్నారు .

ఈ తరహా రక్త పరిక్షా కేంద్రాలు రోగుల జీవితాలకు ఎంత మేరకు సురక్షితమో సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం చెప్పక పోవటం , చోద్యం చూడటం బాధాకరం. రోగి నుండి తీసుకుంటున్న రక్త నమూనాలు రోగ నిర్ధారణతో పాటుగా ఇతర శాస్త్రీయ పరమైన ప్రైవేట్ ప్రయోగాలకు చేరుతున్నట్టు అభియోగాలు వ్యక్తమవుతున్నాయి . రక్త పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్స్ కు పూర్తి స్థాయి అర్హత గల వారే రక్త పరీక్షలు చేస్తున్నారా ! లేక ల్యాబ్ ల్లో పని చేస్తున్న అనుభవం గల వారితో రక్త పరీక్షలు జరుపుతున్నారా అనే అనుమానాలు రోగులను వెంటాడుతున్నాయి . అనేక రక్త పరీక్షా కేంద్రాల్లో పొంతన లేని రిపోర్టులు వస్తున్నట్టుగా అనేక ఫిర్యాదులు వెళ్ళు వెత్తుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవటంపై రోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రక్త పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తే మెజార్టీ కేంద్రాలాన్ని నిబంధనలకు విరుద్ధంగాను , అర్హత లేని కేంద్రాలుగాను కొనసాగుతున్నాయానే నిజాలు భహిర్గతం అవుతాయని అనటంలో ఏమాత్రం సందేహం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న రక్త పరీక్షా కేంద్రాలను , కార్పొరేట్ ఆన్ లైన్ రక్త పరీక్షా కేంద్రాలు చట్ట బద్ధంగాను , నిబంధనల మేరకు కొనసాగుతున్నాయా ! అనే సందేహాలను నివృత్తి చేయాల్సిన భాధ్యత ప్రభుత్వంపై వుందే నగ్న సత్యం. అనేక ప్రైవేట్ , కార్పొరేట్ ఆసుపత్రి లలో గల అత్యవసర (ట్రామా సెంటర్స్) విభాగాల్లో సైతం అల్లోపతి వైద్యానికి ఏమాత్రం సంబంధం లేదని , అర్హత లేని వైద్యులతో రోగి పర్యవేక్షణను నడిపించేస్తున్నారని , రోగికి అవసరం అనుకుంటేనే సంబంధిత ముఖ్య వైద్యులను అవసరం మేరకు పిలస్తుంటారని , ఈ మధ్యలో రోగి ఆరోగ్యం క్షీణ దశకు చేరుకొని మరణిస్తున్న ఘటనలు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో కోకొల్లలని , వైద్యులుగా కొనసాగుతున్న వారి నిర్లక్ష్యానికి చిన్న చిన్న రోగాలకే మరణిస్తున్నారు. ఆసుపత్రిలో జరిగిన మరణానికి శాస్త్రీయ పరమైన విచారణ నివేదిక తప్పనిసరి కాకపోవటం ఈ తరహా నిర్లక్ష్య మరణాలకు, వైద్య సేవలకు కారణంగా బావించాలి . ఖమ్మం కి సంబందించిన ఒక ప్రముఖ ఆసుపత్రితో పాటు, మరికొన్ని ఆసుపత్రిలో ఇటీవల కాలంలో అత్యవసర విభాగంలో ప్రాణాలు కోల్పోయారు. ఇలా జరిగితే పోలీస్ పిర్యాదు వరకు వెళ్లినా ఆసుపత్రి యాజమాన్యం ఒత్తిడితో పోలీస్ చర్యలు నేటికి కానరాక పోవటం విశేషం . కొన్ని ఆసుపత్రిల్లో రోగి ప్రాణాలకు , వస్తువులకు కూడా భద్రత లేకుండా పోతుంది . సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం , పోలీస్ వారు ఒక్కటిగా ఈ తరహా నేరాల్లో వారి అవినీతి ఐఖ్యతను చాటుకుంటున్నారు . అల్లోపతి వైద్యుల స్థానంలో హోమియోపతి వైద్యులతో తక్కువ జీతలకు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిల్లో వారి సేవలను, శ్రమను దోచుకుంటున్నారని , రోగుల నుండి మాత్రం లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు అడుగు అడుగున వినిపిస్తున్నాయి. ప్రైవేట్ , కార్పొరేట్ ఆసుపత్రి ల్లో జరిగే ప్రతి మరణం వెనుక ఆసుపత్రి నిర్లక్ష్యం వుంటుందని , ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఉన్నప్పటికి అవినీతి ముడుపులకు బానిసలుగా మారి ఆసుపత్రి మాఫియా లకు గులాం గిరి చేస్తున్నారని , ఆసుపత్రిల్లో సి సి కెమెరాలు ఆసుపత్రి అవసరాల మేరకు మాత్రమే ఉపయోగ పడుతున్నాయని , రోగుల అవసరార్థం ఏ మాత్రం ఉపయోగ పడటం లేదని , ప్రభుత్వం తరుపున రోగుల సహాయార్ధం ఆరోగ్యశ్రీ, హెల్ప్ డెస్క్ లు ఉన్నప్పటికి ఆసుపత్రి యాజమాన్యం సూచనల మేరకే వారు పనిచేస్తు రోగులకు నిరాశ కల్గి ఇస్తున్నట్లు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిల్లో జరిగే ప్రతి మరణానికి సంబందించి శాస్త్రీయ పరమైన నివేదికను , రోగి చేరిన నుండి డిచ్చార్జ్ వరకు జరిపిన వైద్యం, వాడిన మందులకు సంబందిత సి సి పూటేజీ లను రోగి బందువులకు అప్పగించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక మైన చర్యల ద్వారా సముచిత ఆదేశాలను జారీ చేయించాల్సి అవసరం ఎంతైనా ఉంది మరి.

## ఆకుపాటి ఆధ్వర్యంలో భారీగా జరిగిన అన్నదాన కార్యక్రమం

### భారీగా హాజరైన భక్తులు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ హనుమంతుని పాడు) : కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలంలోని



నందనవనం గ్రామంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ నాగపరివార సమేత పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా పామూరు పట్టణ కాపు నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుపాటి రమణయ్య ,రాములమ్మ, మరియు ఆకుపాటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రతి ఏటా నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆకుపాటి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు

# హ్యాపీ బర్త్ డే టూ యూ సర్...

### అడిషనల్ ఎస్పీ రామోజీ రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు..

### ఆర్ పి వి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి..



ఖమ్మం మే 19.**(నేటి శుభోదయ):** ఇంటెలిజెన్స్ విభాగ అదనపు ఎస్పి రామోజీ రమేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలో అడిషనల్ ఎస్పీ రామోజీ రమేష్ కు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా పోలీసు విభాగంలో మరెన్నో ఉన్నత ఉద్యోగోన్నతులు అలంకరించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన ఆకాంక్షించారు.. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టు జానీ పాషా తదితరులున్నారు

## కడపలో జరుగు మహానాడు కార్యక్రమం ను జయప్రదం చేయాలి

### చుంచు కొండయ్య (మోపాడు రిజర్వాయర్ చైర్మన్)



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): సోమవారం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి లో జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి పామూరు మండలం నుంచి భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, టిడిపి శ్రేణులతో కలిసి మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చుంచుకొండయ్య మాట్లాడుతూ కడపలో జరుగు మహానాడు కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించి విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు

## జిల్లా ఎస్పీని కలిసిన శ్రీనివాసులు, రామకృష్ణ



పులిచెర్ల, మే 19,(నేటి శుభోదయ) : అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణ లు సోమవారం ఎస్పీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం ఎస్పీతో పాలకుంట శ్రీనివాసులు సత్యాల రామకృష్ణులు జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై అందులో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి అలసత్వం లేకుండా అట్రాసిటీ కేసుల్లో చార్జిషీట్ లను నిర్ణీత కాలవ్యవధిలో దాఖలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని బాధితులకు స్వతర న్యాయం చేయాలని చర్చించడంతో సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ గారు ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ అధికారులకు పలు సూచనలు చేయాలని అడిషనల్ ఎస్పీ గారికి ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు.

## ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చుంచు కొండయ్య



**నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పామూరు మండల టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు**

## చుంచు కొండయ్య ఆధ్వర్యంలో మినీ మహానాడుకు బయలుదేరిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలో జరిగిన మినీ మహానాడు కార్యక్రమానికి మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నం రమణయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

## సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి....

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ప్రజావాణిలో 104 ఫిర్యాదులు స్వీకారణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలక విజయ్ కుమార్: మే 19 (నేటి శుభోదయ): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్,ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు పత్రాలు అందజేత....



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 19 (నేటి శుభోదయ): ఇందిరమ్మ లబ్ధిదారులకు బాల్కొండ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొద్దిరి స్వామి,పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చి ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువకులు,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ మేనేజర్,మున్సిపల్ ఏఈ, వార్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

### శ్రీశ్రీశ్రీ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత



యాడికి మే 19 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం 100 సంవత్సరాల పూర్వం నిర్మించిన ఈ ఆలయం ఒకానొక సమయంలో పాడుబడి ఉండెడిది. రెండు సంవత్సరాల కిందట భక్తులందరూ కలిసి దాతల సహకారంతో చిట్స్ వేసి వచ్చిన డబ్బులతో గుడి గోపురం , ప్రహరీ గోడ నిర్మాణము , దేవస్థానం అంతా టైల్స్ వేయించి అభివృద్ధి చేసినారు. ఇంకా కొన్ని కార్యక్రమాలు చేసేవి ఉన్నాయని దాతలు ఎవరైనా ముందుకు వస్తే అభివృద్ధి చేస్తామని కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది . సోమవారం నాడు పాండురంగ స్వామి దేవస్థానానికి తనికంటి కృష్ణవేణి , శేషాచలపతి జ్ఞాపకార్థం వారి కుమారుడు విజయకుమార్ 25వేల రూపాయలు పాండురంగ స్వామి కమిటీకి అందజేయడం జరిగింది. ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధి కి తోడ్పాడలని అలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు..

# చదువు ఉద్యోగ కోసమేననే బావన ఉండద్దు

**సమాజంలో మార్పుకు చదువు ఉపయోగపడాలి**

**రేపటి తరంలో బీదరికం లేకుండా ఆలోచన చేయాలి**

**సేవ చేయాలనే మునిపల్లి ఫణీత ఆలోచన చాలా గొప్పది**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్(చేరాల రవీందర్ మంథని ఆర్సి ఇంచార్జ్)**



మంథని/కరీంనగర్, మే-19,(**నేటి శుభోదయ):** ఉద్యోగం కోసమే చదువుకుంటున్నామనే భావన యువతలో రావద్దని, ఉద్యోగం రాకపోతే జీవితం వృధా అనే ఆలోచన ఉండకూడదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శ్రీ సేవా మార్గ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు మునిపల్లి ఫణీత అమిత్‌బాబు వివాహ వార్షికోత్సవం రోజున ఇచ్చిన హామీ మేరకు సోమవారం కరీంనగర్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో పోటీ పరీక్షలకు సిద్దం అవుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగం సంపాదించుకోవాలనే ఆలోచన చేస్తున్నారని, ఆ దిశగానే తల్లిదండ్రులు సైతం ఉన్నారని అన్నారు. కానీ చదువు అనేది అనేక రకాలుగా ఉపయోగపడుతుందని, మన కాళ్లపై మనం నిలబడేలా చేస్తుందని, సమాజంలో మార్పు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే మునిపల్లి ఫణీత ఏనాడు బీదరికం అనుభవించలేదని, గొప్పగా చదువుకుని విదేశాలకు వెళ్లి అక్కడి స్థితి గతులు, మన దేశంలోని పరిస్థితులను అర్థం చేసుకున్నారని అన్నారు. దేశంలోని హిందు ముస్లిం క్రైస్తవుల ఆరాధించే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లో పొందుపర్చినట్లుగా మన సంపాదనలో కొంతైనా ఇతరులకు సాయం చేయాలని సేవలు అందించాలని ఉంటుందని, ఆ సూక్తులను ఆమె పాటిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. బీదలకు సేవ చేయాలని ఫణీత ఆలోచన చాలా గొప్పదన్నారు. ఉన్నత చదువులు చదవి ఉద్యోగాలు చేసే వారిలో తమ ఉద్యోగాన్ని మానవీయకోణంలో చూసే వాళ్లు గొప్పగా పని చేస్తారనే విషయాన్ని గుర్తించాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్‌లో అనేక మంది బీదవాళ్లే చదువుకుంటున్నారని, రాబోయే రోజుల్లో ఉద్యోగాలు సాధించి రేపటి తరంలో బీదరికం ఉండకూడదనే ఆలోచనతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.





# అనారోగ్యంతో గ్రామ రెవెన్యూ సహాయకుడి మృతి

**అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందచేత**





యాడికి మే 19 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక. ): మండలం లోని కొనుప్పులపాడు గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న పెద్ద కంబన్న సోమవారం అనగా 19/05/2025 వ తేదీన మధ్యాహ్నం 12 గంటల సమయము లో అనారోగ్యంతో మృతి చెందడం జరిగినది. ఈయనకు భార్య సంజమ్మ మరియు సంతానము కూతురు లక్ష్మీదేవి, కంబగిరి అనే కుమారుడు , వరలక్ష్మి కుమార్తె కలరు. వీరు ఎస్సీ మాదిగ కులానికి చెందినవారు. వీరి భార్య సంజమ్మ కి తహసిల్దార్ కార్యాలయం యాడికి వారు అంత్యక్రియల నిమిత్తం రూ 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినదని యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి తెలియజేశారు....

# నూతన వస్త్రధారణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్**

**నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు**



మే 19:(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి):సంగారెడ్డి జిల్లా:ఆందోల్ నియోజకవర్గం లోని రేగోడ్ మండల పరిధిలోని జ్యాగిరాల గ్రామానికి చెందిన దుర్గయ్య (గడ్డం ప్రసాద్ కుమార్ వ్యక్తి గత కుటుంబ సహాయకుడు డీ కుమారుడు కుమార్తె యొక్క నూతన వస్త్రధారణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జెసి వై యం పి ఎల్ క్రికెట్ టోర్నమెంటు



యాడికి మే 19 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయం తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హై స్కూల్ వద్ద ఉన్న ప్లేగ్రౌండ్ లో జేసీ అస్మిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జెసి వై ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం రోజు ఉత్సాహంగా కొనసాగింది. సోమవారం మొత్తం నాలుగు మ్యాచ్లు జరిగాయని నిర్వాహకులు తెలియజేశారు. వివరాలలోకి వెళితే మొదటి మ్యాచ్లో చేనేత లెవన్స్ 10 ఓవర్ లలో 88 పరుగులు చేయగా పండు జట్టు 8.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి 6వికెట్ల తేడా తో చేనేత లెవెన్స్ పై విజయం సాధించింది.రెండవ మ్యాచ్ నందు రామరాజు పల్లి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 82 పరుగులు చేయగా లక్ష్మంపల్లి జట్టు 71 పరుగులు చేయగా రామరాజు పల్లి 11 పరుగుల తేడాతో విజయం సాధించింది . మూడో మ్యాచ్ రాయలచెరువు డాన్ జట్టు పది ఓవర్లలో 94పరుగులు చేయగా పెద్ద పేట శ్రీ ఆంజనేయం జట్టు 60 పరుగులు చేయగా,రాయలచెరువు డాన్ జట్టు 34 పరుగుల తేడా తో విజయం సాధించింది. నాలుగో మ్యాచ్లో నరేష్ లెవెల్స్ నిర్ణీత 10 ఓవర్లలో 67 పరుగులు చేయగా, దేవా ఆర్మీ జట్టు 6.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో దేవా ఆర్మీ జట్టు విజయం సాధించింది.





# లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న నిరసన ప్రదర్శనలు నిర్వహించండి

**ఐ ఎఫ్ టి యు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ.నరేష్,బి అశోక్**



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:19: లేబర్ కోడ్స్ రద్దుకై మే 20న నిరసన ప్రదర్శనలు నిర్వహించండి అని ఐఎఫ్టియు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ నరేష్, ఐ కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ కోడ్స్ రద్దు, కాంట్రాక్టు- ఔట్సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీ కరణ,బొగ్గుగనుల అమ్మకాలను రద్దుచేయాలని,ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణను నిలిపివేయాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్స్ విధానాన్ని అమలుచేయాలని,కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని,స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తిస్తూ కనీస వేతనం అమలు చేయాలని, హమాలి,బీడీ,భవననిర్మాణం,ఆటో అండ్ మోటార్ తదితర రంగంలో పనిచేస్తున్న సంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఈఎస్ఐ,పిఎఫ్,ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్న డిమాండ్లపై మే 20న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఐఎఫ్ టి యు కార్మిక వర్గం పిలుపునిస్తుంది అన్నారు.అయితే మే 20న జరగవలసిన సమ్మె దేశం లో నెలకొని ఉన్న పరిస్థితుల దృష్ట్యా సార్వత్రిక సమ్మెను వాయిదావేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించా లని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయి.కానీసరిహద్దులో కాల్పుల విరమణ చేస్తున్నట్లు ఇరు దేశాలు ప్రకటించిన నేపథ్యంలో దేశంలో సాధారణ పరిస్థితులు నెలకొన్న స్థితిలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వాయిదా వేయటం సరికాదని ఐఎఫ్ టియు భావిస్తుంది.ఒకవేళ వాయిదా వేయవలసి వస్తే కేంద్ర కార్మిక సంఘాలు మే 9న ఢిల్లీలో సమావేశమైన సందర్భంలోనే నాటి నిర్దిష్ట పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకుని ఉంటే కార్మికులకు వాయిదా విషయాల్ని అర్థం చేయించడానికి అవకాశం ఉండేది అన్నారు.దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరిగి,కార్మిక వర్గం సమ్మెకు సన్నద్ధమై ఉన్న తరుణంలో అకస్మాత్తుగా సమ్మెను వాయిదా వేయడం వలన కార్మికుల్లో నిరాశ నిస్పృహ చోటు చేసుకున్నది అన్నారు.ఈ నిర్ణయం కార్మిక వర్గంలో కార్మిక సంఘాల పట్ల విశ్వాసం సన్నగిల్లడా నికి దోహదం చేస్తుందని భవిష్యత్ కాలంలో కార్మిక వర్గం సమ్మెలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు.మోడీ ప్రభుత్వం కార్మికవర్గంపై దాడి ని మరింత ముమ్మరం చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.ఇప్పటికే టోకెన్ సమ్మెలు,ఒకరోజు సమ్మెలు వలన కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై తగిన ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం లేకుండా పోతున్న నేపథ్యంలో కార్మిక వర్గంలో క్రమంగా మిలిటెన్సీ ని పెంచుతూ నిరవదిక సమ్మెల వైపు కార్మికవర్గాన్ని సన్నద్ధం చేయాల్సిన కర్తవ్యాన్ని కలిగి ఉండి కార్మిక సంఘాలు ముందుకు పోవాల్సిన తరుణంలో ఈ తరహా సమ్మెలను కూడా నిర్మాణాత్మకంగా నడపకపోతే కార్మికుల నుండి కార్మి క సంఘాలు దూరమయ్యే ప్రమాదం ఉంటుంది అన్నారు.సమ్మెవాయిదాపట్ల ఐఎఫ్ టియుకు బిన్నాభిప్రాయం ఉన్నప్ప టికీ ఐక్య కార్యాచరణ పట్ల ఉన్న గౌరవం,ఐక్య ఉద్యమాలకున్న ప్రాధా న్యత దృష్ట్యా ఐక్య కార్యచరణలో నిర్దేశించుకున్న పద్ధతులకు కట్టుబడి ఉండే సంస్థగా కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన ఈ ఉమ్మడి పిలుపులో మా సంస్థ కూడా భాగస్వామిగా ఉన్నందున మే 20న జరగవలసిన సార్వత్రిక సమ్మెను జులై 9 కి వాయిదా వేస్తూ చేసిన నిర్ణయానికి కట్టుబడి మే 20న జరగవలసిన నిరసన ప్రదర్శనల కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్ని జిల్లాల్లో మా సంస్థ చురుకైన పాత్ర పోషిస్తుందని తెలియజేస్తూ రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు నిరసన కార్యక్ర మాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఐఎఫ్ టియు పెద్దపల్లి జిల్లా కమిటీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# "ఆపరేషన్ సిందూర్" విజయవంతం సందర్భంగా "తిరంగా యాత్ర"

**విజయవంతంగా తిరంగా యాత్ర..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 19 (నేటి శుభోదయ): తిరంగా యాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందనీ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. దేశ భద్రత కు అంకితమైన మన భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల గర్వంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయం త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఇందూరు జిల్లా అధ్వర్యంలో సోమవారం సాయంత్రం శివాజి చౌక్(ఆర్.ఆర్. చౌరస్తా)నుంచి గాంధీచౌక్ వరకు "తిరంగ యాత్ర" నిర్వహించారు.ఈ యాత్రకు ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణతో పాటు నగరంలోని పలు కుల సంఘాల నాయకులు,యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.... దేశ ప్రధానీ నరేంద్ర మోదీ శక్తివంతమైన నాయకత్వం లో భారత్ తమ ప్రజల రక్షణ కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు.ఈ విజయనికి కారకులైన ప్రతి జవాన్ కు వారి కుటుంబాలకు జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మోడీ ప్రభుత్వం దేశ భద్రతను అత్యున్నత ప్రాధాన్యత గా తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా సైన్యంలో పని చేస్తున్న జవాన్ ల సేవలను ప్రశంసించారు. దేశ శత్రువులకు గట్టి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తికావడం భారతదేశానికి గర్వకారణమన్నారు.ఈ నేపథ్యంలో జాతీయ గౌరవాన్ని స్మరించుకునేలా నగరంలో తిరంగా యాత్ర నిర్వహించడం అందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.భారత సైన్యం చరిత్రలో మరో గర్వకారణమైన ఘట్టంగా నిలిచిన ఆపరేషన్ సిందూర్ దేశానికి గౌరవాన్ని తెచ్చిందనీ, ఈ విజయం వెనుక ఉన్న సైనికుల ధైర్యం,దేశభక్తి పట్ల ప్రతి పౌరుడిలో గౌరవం కలగాల్సిన అవసరం ఉందన్నారు.ఈ యాత్రకు ఇంతటి స్పందన రావడం గొప్ప విజయం అన్నారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు,యువకులు, మహిళలు,ప్రజాప్రతినిధులు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.





# కాంగ్రెస్ గిరిజనుల పార్టీ....

**రూరల్ ఎమ్మెల్యే చొరవతో తాండలో సిమెంట్ రోడ్ల నిర్మాణం**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే.... రేకులపల్లి భూపతి రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 19 (నేటి శుభోదయ): కాంగ్రెస్ గిరిజనుల అభ్యున్నతిని పెంచే పార్టీ అని, గిరిజనుల అభివృద్ధి కోసం అహర్నిశలు ఆలోచిస్తుందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. సోమవారం ధర్పల్లి మండలంలోని మొండి చింతల తాండ లో నూతనంగా నిర్మించిన జగదంబా మాతా ఆలయ ప్రారంభోత్సవంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.పెద్ద మనుషులు,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,మహిళలు ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ....అమ్మవారి దయతో అందరూ బాగుండాలని,తాను ఎమ్మెల్యేగా గెలిచాక మూడు సార్లు తండాకు రావడం జరిగిందని,గుడి నిర్మాణం కోసం ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి గుడి నిర్మాణం జరిగేలా చూశానని,తాండ వాసుల కోరిక మేరకు గుడి చుట్టూ ప్రహరీ గోడ కు,కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సైతం నిధులు కేటాయిస్తానని అన్నారు.తండాలో ఇప్పటికే 25 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కుడా ఇండ్లు మంజూరు చేస్తామని,తాండలో ఇండ్లు లేని వారు ఎవరు ఉండవద్దని అన్నారు.కాంగ్రెస్ గిరిజనుల పార్టీ అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని,పదేళ్ల బీ అర్ ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని,రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బంజారా సేవా సంఘం నాయకులు చంద్రు నాయక్, తండా కు చెందిన పలువురు మాట్లాడుతూ..గుడి నిర్మాణం కోసం గత మూడు,నాలుగు సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులతో చాలా ఇబ్బందులు పడ్డామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేసుకున్నామని అన్నారు.ఎమ్మెల్యే చొరవతో తండాలో 60 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగిందని,ఇంకొన్ని అభివృద్ధి పనులు కూడా పూర్తి చేసుకున్నమన్నారు.నూతనంగా నిర్మించిన ఆలయం లో కాంపౌండ్ వాల్,కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే ను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ చైర్మన్ తార చంద్ నాయక్, మునిపల్లి సాయిరెడ్డి,మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్,చెలిమెల శ్రీనివాస్,ఏలాల గంగారెడ్డి,తిరుపతి,తండా పెద్ద మనుషులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ వెంకటేశ్వరా స్వామి విగ్రహా ప్రతిష్టపన



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 19(నేటి శుభోదయ)డొంకేశ్వర్ : డొంకేశ్వర్ మండలం నీకాళ్పూర్ గ్రామంలో మే 14 నుండి ఈరోజు వరకు శ్రీ వెంకటేశ్వరా స్వామి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమాలు అంగరంగ వైభవం గా జరిగాయి.ఈ ఐదు రోజులు ఊరు అంత పండుగ వాతావరణం ల మారింది.ప్రతి రోజు ఉదయం,రాత్రి కి ఆలయ,గ్రామ అభివృద్ధి కమిటీలా ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ప్రతి రోజు వేద పండితుల మంత్రోచ్ఛ రానులతో,భక్తుల భజనలతో,గోవిందా గోవిందా నామస్మరణ లతో ఊరంతా మార్మోగింది.అలాగే ఆలయ నిర్మాణానికి తోడ్పాటుగా విరాళాలు ఇచ్చిన వారిని శాలువాలతో సత్కరించారు. ప్రతిరోజు మహిళలు మంగళ హారతిలతో పూజాలో అదిక సంఖ్య లో పాల్గొన్నారు. గ్రామంలోని యువకులు మాల ధారణ చేసుకొని నిత్యం స్వామి వారి పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్కడెక్కడో ఉంటున్నటువంటి ఈ ఊరి పుట్టింటి బిడ్డలని అందరిని పిలిపించుకొని తల్లి గార్లు బట్టలు చేశారు. ఈ ఐదు రోజులు పూజా కార్యక్రమంలో చుట్టుపక్కల నుండి వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.





# తొండకూర్,కంఠం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 19 (నేటి శుభోదయ): నందిపేట మండలంలోని కంఠం గ్రామం, డొంకేశ్వరం మండలంలోని తొండకూర్ గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కంఠంలో మంజూరైన 24 ఇండ్లకు ఏఎంసీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు శంకుస్థాపన చేయగా, తొండకూర్ గ్రామంలో 28 లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి మాజీ సర్పంచ్ దేవన్న,గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంప్రదాయంగా ముగ్గు వేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు, మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూస్వంత ఇళ్లు కావాలని ఎన్నో ఏళ్లు ఎదురుచూసిన తమకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఈ పథకాన్ని మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చింది. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ దశలను 'ఇందిరమ్మ' యాప్‌లో జియో ట్యాగింగ్‌తో పాటు ఫోటోల రూపంలో అప్‌లోడ్ చేయాలి.ప్రతి దశలో పూర్తి సమాచారం అందించిన తరువాతే ప్రభుత్వం నిధులను విడుదల చేయనుంది. ఈ పథకం గ్రామీణ పేదలకు గృహ కలను నెరవేర్చేలా రూపొందించబడిందని స్థానికులు పేర్కొన్నారు.కంఠం, తొండకూర్ గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాలు స్థానిక ప్రజల ఆశలను గౌరవించి,వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు.



# దేశవ్యాప్తంగా అతి భారీ వర్షాలు : ఐఎండి



అమరావతి : దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. ఈసారి నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా దేశాన్ని తాకనున్నాయని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 24వ తేదీనే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఇవి అండమాన్ నికోబార్ దీవులందంతట విస్తరించాయని, అనుకున్న సమయం కంటే ఐదు రోజుల ముందుగానే ఇవి అండమాన్‌ను చేరాయని తెలిపారు. ముందుగా ఈ నెల 27వ తేదీన నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని ఐఎండి అంచనా వేసిన విషయం తెలిసిందే. నైరుతి రుతుపవనాల ప్రభావంతో కేరళ, కర్నాటక, గోవా, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తాంధ్ర, తెలంగాణకి కూడా వర్ష సూచన ఉందని చెప్పింది. అటు అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఇక ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల్లో ధూళి తుఫాన్లు వచ్చే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. ఇప్పటికే బెంగళూరులో కుండపోత వాన కురుస్తోంది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. ఆగ్నేయ బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగానే ఈ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ప్రకటించారు.

## గ్యాడ్జెట్స్?:

## ఫుట్ మసాజర్.. దీంతో కండరాలు.. మెడ నొప్పులు ఇట్టే తగ్గుతాయి..




రెగ్యులర్?గా వాకింగ్? చేసేవాళ్లకు అప్పుడప్పుడు పాదాల్లో నొప్పి వస్తుంటుంది. అలాంటప్పుడు దీనిపై కాసేపు నిలబడితే చాలు.. నిమిషాల్లో ఉపశమనం కలుగుతుంది. మిక్సెన్? అనే కంపెనీ ఈ ఆటోమెటిక్? ఎలక్ట్రిక్ ఫుట్ మసాజర్?ని మార్కెట్?లోకి తీసుకొచ్చింది. ఇది వైబ్రేట్అవుతూ పాదాలకు వేడిని ఇస్తుంది. దానివల్ల నొప్పి తగ్గడంతోపాటు రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది. వైబ్రేషన్? లెవల్?ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. పాదాలు చిన్నగా ఉన్నా, పెద్దగా ఉన్నా సౌకర్యవంతంగానే ఉంటుంది. ఈ మసాజర్?లో ఈఎంఎస్? టెక్నాలజీ వాడారు. అది కండరాల నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఇది పోర్టబుల్? సైజులో ఉండడమే కాకుండా ఫోల్డబుల్? డిజైన్?తో వస్తుంది. మడతపెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ధర : రూ. 1,999

### మెడ నొప్పికి..

ఈ మధ్య కాలంలో డెస్క్ జాబ్? చేసే చాలామంది నడుము, వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. గంటల తరబడి ఆఫీసుల్లో కూర్చోవడం వల్ల మెడ నొప్పి కూడా కామన్? అయిపోయింది. అలాంటి వాళ్లు ఈ మసాజర్?ని వాడితే నొప్పి నుంచి కాస్త ఉపశమనం పొందొచ్చు. ఫ్లిక్సీపై అనే కంపెనీ ఈ మసాజర్?ని తీసుకొచ్చింది. దీంతో నడుము, భుజాలు, మెడ భాగంలో మసాజ్? చేసుకోవచ్చు. దీనికి ఆరు మసాజ్ హెడ్స్? ఉంటాయి.

మసాజ్? చేసుకునే పార్ట్ని బట్టి మోడ్స్? మార్చుకోవాలి. మెడ నొప్పిని తగ్గించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫెషనల్ మసాజర్ ఇది. ఇందులో హీట్ ఫంక్షన్ కూడా ఉంది. రెండు హీట్ కంప్రెస్ సెట్టింగ్స్? ఉన్నాయి. దీన్ని ఆన్? చేసిన 10 నిమిషాల్లో మసాజ్? పూర్తి చేసి ఆటోమెటిక్?గా ఆఫ్? అవుతుంది. ఇది రీచార్జబుల్ లిథియం-అయాన్ బ్యాటరీతో పనిచేస్తుంది. కాబట్టి ఉపయోగించిన ప్రతిసారి కరెంట్కి ప్లగ్ చేయాల్సిన అవసరం లేదు. ఒకే చార్జ్పై 70-80 నిమిషాల వరకు మసాజ్ చేస్తుంది. ధర : రూ. 1,499



## చిట్టి పొట్టి స్వీట్స్.. పిల్లలైనా.. పెద్దలైనా సరదాగా హ్యాపీగా తినేవి ఇవే..

సమ్మర్? హాలిడేస్? కొనసాగు తున్నాయి. అమ్మా.. ఏదన్నా తింటానికి పెట్టు.. అంటూ పిల్లలు మారాం చేస్తుంటారు. కొందరైతే బయట పదార్థాలు తీసుకొచ్చి పెడతారు. అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని తెలిసినా .. పిల్లల గోల భరించలేక బయట దొరికే చిరుతిండ్లు తప్పడం లేదు. అలా కాకుండా ఇంట్లోనే వెరైటీగా చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను తయారు చేసుకోవచ్చు. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం .. . ఎంత వద్దన్నా... చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను పిల్లలు తినకమానరు. మరి అలాంటప్పుడు, బయట మార్కెట్లో దొరికే వాటికన్నా, ఇంట్లో తయారు చేసినవి మేలు కదా. అలా ఇంట్లోనే తయారు చేస్తే పిల్లలకే కాదు... తల్లులకు కూడా థ్రిల్? గా ఉంటుంది. చేయాలని ఉన్నా... ఎలా చేయాలో తెలియకే చాలామంది ఆగిపోతారు. అలాంటివాళ్ల కోసమే ఈ రెసిపీలు. మరింకెందుకు ఆలస్యం... వెంటనే ట్రై చేయండి.

### చాకొలెట్? తయారీకి కావాల్సినవి

కొకొవా పొడి : రెండు కప్పులు
మైదా పిండి : పావుటీ స్పూన్
బట్టర్ (వెన్న) : ముప్పావు కప్పు
నీళ్లు : ఒక కప్పు
పాలు : ముప్పావు కప్పు
చక్కెర పొడి: పావు కప్పు

తయారీ విధానం: కొకొవా పొడిని బట్టర్ తో కలిపి మిక్సీలో గ్రైండ్ చేయాలి స్టవ్ వెలిగించి పెద్ద గిన్నెలో నీళ్లు వేడి చేయాలి. అందులో మరో చిన్నగిన్నె పెట్టి కొకోవా మిశ్రమాన్ని వేయాలి. రెండు, మూడు నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. అందులో గోరువెచ్చని పాలు, చక్కెర పొడి, పిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చాకొలెట్ మౌల్ట్స్? లేదా ఫ్రిజ్ ఐస్? ట్రేలో వేయాలి. రెండు గంటల తర్వాత చాకొలెట్లను బయటికి తీసి, పిల్లలకు ఇవ్వండి సంతోషంగా తింటారు.



### గమ్మీ క్యాండీ తయారీకి కావాల్సినవి

జిలటిన్? షీట్స్? (మార్కెట్లో దొరుకుతాయి): ఆరు
నీళ్లు : అర కప్పు
చక్కెర : అర కప్పు
తా జా నిమ్మరసం : ఒక టేబుల్ స్పూన్
పండ్ల రసం (ఇష్టాన్ని బట్టి పండును ఎంచుకోవచ్చు): అరకప్పు

తయారీ విధానం: జెలటిన్ షీట్లను ఐదు నిమిషాల పాటు చల్లటి నీళ్లలో నానబెట్టాలి మరోవైపు స్టవ్ వెలిగించి పాన్ పెట్టాలి. అందులో మీకు నచ్చిన పండ్ల రసం... నీళ్లు, నిమ్మరసం వేసి కలపాలి. చక్కెర కూడా వేసి మరిగించాలి. మంటను తగ్గించి, చల్లటి నీళ్లల్లోంచి.. జిలటిన్ షీట్లను తీసి అందులో వేయాలి. రెండు నిమిషాల తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. మిశ్రమాన్ని ఏదైనా గిన్నెలోకి తీసుకుని ఐదారు గంటల పాటు ఫ్రిజ్ లో పెట్టాలి. ఆ పెద్దసైజు క్యాండీని నచ్చిన ఆకారం, సైజులో కట్? చేసుకోవాలి. కావాలనుకుంటే వాటిపై పల్చగా నూనె రాసి చక్కెర పొడి దొర్లించవచ్చు.

### టూటీ ఫ్రూటీ తయారీకి కావాల్సినవి

పచ్చి బొప్పాయి: అర కిలో
నీళ్లు :ఏడు కప్పులు
చక్కెర: రెండు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ : ఒక టీ స్పూన్
ఫుడ్ కలర్ (ఎరుపు, ఆరు పచ్చ, పసుపు రంగు): ఒక్కోటి నాలుగు చుక్కలు

తయారీ తయారీ విధానం: పచ్చి బొప్పాయి తొక్క తీసి ముక్కలుగా తరుగాలి. తరిగిన ముక్కల్ని నాలుగు కప్పుల నీళ్లలో అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. బొప్పాయి ముక్కలు మెత్తగా కాకుండా కొద్దిగా ఉడికితే చాలు ... స్టవ్ వెలిగించి పాన్? పెట్టి మిగిలిన మూడు కప్పుల నీళ్లు పోయాలి. అందులో చక్కెర వేసి కలపాలి. లేత పాకం అయ్యేవరకు... అంటే దాదాపు పదిహేను నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. తర్వాత దాంట్లో వెనిల్లా ఎసెన్స్, సగం ఉడికిన బొప్పాయి ముక్కలు వేయాలి. కొద్ది సేప య్యాక ముక్కలను మూడు విడివిడి గిన్నెలో తీసుకొని, ఒక్కోదాంట్లో ఒక్కో ఫుడ్ కలర్ వేయాలి. వాటిని పన్నెండు గంటలు అరబెట్టాలి. పిల్లలు, పెద్దలు.. ఎంతగానో ఇష్టపడే టూటీ ఫ్రేట్? రెడీ...



### లాలీపాప్? తయారీకి కావాల్సినవి

చక్కెర :ఒక కప్పు
కార్న్ సిరప్? (మార్కెట్లో దొరుకుతుంది) -:అర కప్పు,
నీళ్లు :పావు కప్పు
వెనిల్లా వెసెన్స్ : ఒకటీ స్పూన్
ఫుడ్ కలర్ (నచ్చినది) : తగినంత
పుల్లలు: సరిపడ

తయారీ విధానం: ఒక గిన్నెలో చక్కెర, కార్న్ సిరప్? నీళ్లు పోసి కలపాలి. స్టవ్ వెలిగించి ఆ గిన్నెను సన్నని మంటపై పెట్టాలి. మిశ్రమం చిక్కగయ్యే వరకు కలుపుతూనే ఉండాలి. అది మరుగుతున్నప్పుడు వెనిల్లా ఎసెన్స్, ఫుడ్ కలర్ వేసి బాగా కలిపి దింపేయాలి. ఆ మిశ్రమాన్ని లాలీపాప్ మౌల్ట్స్?, లేదా కాటన్ క్లాత్ మీద వేసి, పుల్లను మధ్యలో పెట్టి కొద్దిసేపు ఫ్రిజ్? లో పెట్టాలి. నోరూరించే

## గెలాక్సీ ఎస్-25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్లను ప్రారంభించిన సామ్సంగ్



భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఈరోజు తమ విభాగాన్ని -నిర్వచించే గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, సన్నని గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్ఫోన్ కోసం ప్రీ-ఆర్డర్లను ప్రారంభించింది. శైలి మరియు బలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, స్థిరమైన టైటానియం బాడీలో ప్రీమియం, ప్రో-లెవల్ పనితీరు యొక్క కొత్త సమతుల్యతను తాకుతుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ఎస్ సిరీస్ వారసత్వాన్ని అందిస్తుంది, ఐకానిక్ గెలాక్సీ ఏఐ -ఆధారిత కెమెరాను ఏకీకృతం చేస్తుంది, సౌకర్యవంతంగా పోర్టబుల్ పరికరంలో సృజనాత్మకత యొక్క కొత్త రంగాన్ని ఆవిష్కరిస్తుంది.

### అసాధారణమైన రీతిలో సొగసైన మరియు బలమైన డిజైన్

సన్నని 5.8ఎంఎం చాసిస్తో, స్మార్ట్ఫోన్ డిజైన్లోని దాదాపు ప్రతి అంశాన్ని పునరావిష్కరించే ఇంజనీరింగ్ యొక్క అద్భుతమైన ప్రదర్శన , గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ . దీని మెరుగైన ఫ్రేమ్ బ్రిడ్జెస్ కేవలం 163 గ్రాముల వద్ద రూపుదిద్దుకోవటంతో పాటుగా పనిచేస్తాయి, గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఏకీకృత డిజైన్కు అనుగుణంగా ఉంటూనే సన్నటి స్మార్ట్ఫోన్లను తదుపరి స్థాయికి తీసుకువెళతాయి. దాని స్ట్రీమ్లైన్డ్ సిల్హౌట్, అసాధారణమైన స్థిరత్వం వస్తుంది. మెరుగ్గా వంగిన అంచులు మరియు దృఢమైన టైటానియం ఫ్రేమ్ రోజువారీ ఉపయోగం కోసం శాశ్వత రక్షణను అందిస్తాయి. ఇంజనీరింగ్ స్థిరత్వంను అందించే కొత్త గ్లాస్ సిరామిక్ ఆఫరింగ్ అయిన తాజా కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ 2, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో ముందు డిస్ప్లే కోసం ఉపయోగించబడుతుంది.

### పాకెట్ చేయగల 200ఎంపి కెమెరాతో శక్తివంతమైన సృజనాత్మకత

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క సన్నటి మరియు తేలికపాటి డిజైన్ వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా చిరస్మరణీయ క్షణాలను ఒడిసిపట్టటానికి మరియు తమ సృజనాత్మకతను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. 200ఎంపి వైడ్ లెన్స్ గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఐకానిక్ కెమెరా అనుభవాన్ని మెరుగు పరుస్తుంది, నైటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. దాని అల్ట్రా-హై రిజల్యూషన్ దీనికి తోడ్పడుతుంది, వినియోగదారులు పెద్ద పిక్సెల్ పరిమాణంతో స్పష్టమైన షాట్లను తీయగలుగుతూనే చక్కటి ఫోటోలను పొందుతారు. తక్కువ-కాంతి వాతావరణంలో 40% కంటే ఎక్కువ మెరుగైన ప్రకాశంతో చిత్రాలను ఇది సంగ్రహిస్తుంది. 12ఎంపి అల్ట్రా-వైడ్ సెన్సార్ ఆటోఫోకస్ను కలిగి ఉంది, ఇది మరింత సృజనాత్మక సౌలభ్యం కోసం స్ఫుటమైన, వివరణాత్మక మాక్రో ఫోటోగ్రఫీకి శక్తినిస్తుంది. దుస్తులు లేదా మొక్కల కోసం



పదునైన వివరాలను నిర్ధారించడం మరియు పోర్ట్రెయిట్లలో సహజమైన, నిజమైన స్కిన్ టోన్ వంటి ప్రో-గ్రేడ్ మెరుగుదలలతో గెలాక్సీ ఎస్ 25 కోసం మెరుగుపరచబడిన అదే ప్రోవిజువల్ ఇంజిన్ నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రయోజనం పొందుతుంది. ఆడియో ఎరేజర్ మరియు డ్రాయింగ్ అసిస్ట్ వంటి అభిమానుల-ఇష్టమైన వాటితో సహా గెలాక్సీ ఏఐ -ఆధారిత ఎడిటింగ్ ఫీచర్లు అన్నీ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ నుండి తీసుకురాబడ్డాయి.

### అల్ట్రా-స్లిమ్ స్మార్ట్ ఫోన్ లో గరిష్ట పనితీరు నైపుణ్యంగా అందుబాటులోకి తీసుకురావటం జరిగింది

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ అనేది గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్ఫామ్తో ప్రారంభించి ప్రీమియం పనితీరును అందించడానికి నిర్మించబడింది. క్వాల్ కామ్ టెక్నాలజీస్ , ఇంక్. ద్వారా అనుకూలీ కరించబడిన, చిప్సెట్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క ఆన్-డివైస్ ఏఐ ప్రాసెసింగ్ సామర్థ్యాలకు శక్తినిస్తుంది మరియు రోజంతా విశ్వసనీయంగా వేగవంతమైన పనితీరును అందిస్తుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ నిరంతర ఉపయోగంలో కూడా చల్లగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఇప్పుడు రి కాన్ఫిగర్ చేయబడిన వాపర్ ఛాంబర్ కలిగి ఉంటుంది, అయితే స్థిరమైన రీతిలో వేడి వెదజల్లడానికి వెడల్పుగా ఉంటుంది. గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రోస్కేలర్తో అధునాతనమైన మరియు సమర్థవంతమైన ఏఐ ఇమేజ్ ప్రాసెసింగ్ను కలిగి ఉంది, ఇది డిస్ప్లే ఇమేజ్ స్కేలింగ్ నాణ్యతలో 40% మెరుగుదలను అందిస్తుంది, అదే సమయంలో సామ్సంగ్ యొక్క అనుకూలీకరించిన మొబైల్ డిజిటల్ నేచురల్ ఇమేజ్ ఇంజిన్ ను కలుపుతుంది.

### గెలాక్సీ ఏఐతో విశ్వసనీయ సహచరుడు

దాదాపు ప్రతి టచ్పాయింట్లో గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మా అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారులు తమ వ్యక్తిగత డేటా ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంటుందని మనశ్శాంతితో వ్యక్తిగతీకరించిన, మల్టీమోడల్ ఏఐ సామర్థ్యాలను పొందుతారు.

విస్తృత గెలాక్సీ ఎస్25 సిరీస్ను ప్రతిబింబిస్తూ, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ బహుళ యాప్లలో సజావుగా పనిచేసే ఏఐ ఏజెంట్లను ఏకీకృతం చేస్తుంది, పనులను మరింత సులభంగా పూర్తి చేయడానికి నిజమైన ఏఐ సహచరుడిగా సహాయపడుతుంది. గెలాక్సీ ఏఐ రోజువారీ దినచర్యలతో అను సంధానించడంలో కూడా మెరుగ్గా ఉంటుంది.

నౌ బ్రీఫ్ మరియు నౌ బార్ లో ఎక్కువ సౌలభ్యం కోసం , రోజువారీ ప్రయాణం, భోజనం మరియు మరిన్నింటి సమయంలో సహాయకరమైన రిమైండర్ల కోసం మూడవ పక్ష యాప్ ఇంటిగ్రేషన్లు ఉన్నాయి. గూగుల్తో గెలాక్సీ యొక్క లోతైన అనుసంధానం కారణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ జెమిని యొక్క తాజా పురోగతులను మరింత మంది వినియోగదారులకు తీసుకువస్తుంది. ఉదాహరణకు, జెమిని లైవ్ యొక్క కొత్త కెమెరా , స్క్రీన్ షేరింగ్ సామర్థ్యాలతో, వినియోగదారులు తమ స్క్రీన్పై లేదా తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో చూసే వాటిని జెమిని లైవ్కు చూపించవచ్చు, అదే సమయంలో లైవ్ సంభాషణలో దానితో సంభాషించవచ్చు.

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో గెలాక్సీ ఏఐ ద్వారా అందించబడే అనుభవాలు కేవలం అనుకూలమైనవి మాత్రమే కాదు, అవి గోప్యతతో రూపొందించబడ్డాయి.

పరికరంలోని ఏఐ ప్రాసెసింగ్ సామ్సంగ్ నాక్స్ ద్వారా డేటాను సురక్షితంగా ఉంచుతుందని నిర్ధారిస్తుంది, హైపర్-వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలు గోప్యతను ఎప్పుడూ త్యాగం చేయవని నిర్ధారించుకోవడానికి సామ్సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తుంది.

### ధర, లభ్యత మరియు ప్రీ-ఆర్డర్ ఆఫర్లు

అన్ని ప్రముఖ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ రిటైల్ స్టోర్లలో నేటి నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్ల కోసం సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్లు రూ. 12,000 విలువైన ఉచిత స్టోరేజ్ అప్గ్రేడ్ను అందుకుంటారు. కస్టమర్లు పరికరంపై 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ని కూడా పొందవచ్చు. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది - టైటానియం సిల్వర్ మరియు టైటానియం జెట్బ్లాక్. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మరియు గెలాక్సీ ఎస్25 సిరీస్ గురించి మరింత సమాచారం కోసం ,దయచేసి Sam sung.comని సంద ర్శించండి.

## ఈ పండు మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.. ఎందుకంటే?



: శరీరానికి అదనపు శక్తి ఇచ్చేందుకు రోజు తినే ఆహారం కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో పండ్లు అయితే శరీరానికి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సాధారణంగా పండ్లు తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ పండ్లలో కార్బోహైడ్రేట్లూ.. విటమిన్లు.. ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. అయితే అన్ని రకాల పనులలో కాకుండా కొన్ని రకాల్లో అధికమైన పోషకాలు ఉంటాయి. వాటిలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. డ్రాగన్ ఫ్రూట్ చూడడానికి బాగో లేకపోయినా.. ఇందులో పోషకాలు మెండు అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంతకీ డ్రాగన్ ఫ్రూట్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.. ఇటీవల





మార్కెట్లో డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏదైనా అనారోగ్యానికి గురైతే డ్రాగన్ ఫ్రూట్ తినాలని వైద్యుల సైతం సూచిస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల అనారోగ్యానికి గురైనప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల తక్షణ ఎనర్జీ వస్తుంది. అంతేకాకుండా ఇందులో కెరోటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నుంచి శుభవార్తలు ఉపశమనం చేసేలా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్స్ తినడం వల్ల షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో వస్తాయి. దీనిని రెగ్యులర్గా తీసుకోవడం వ్ల గుండె కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే కాకుండా సాధారణ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల నిత్యం ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇందులో ప్రోబయోటిక్స్ ఉండడం వల్ల జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ ను పెరగనియ్యకుండా చేసి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో శరీరానికి ఎలాంటి అదనపు కొవ్వు చేరకుండా ఆరోగ్యంగా ఉండగలు గుతారు. డ్రాగన్ ఫ్రూట్స్ లో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లలతో పాటు మహిళలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడేవారు డ్రాగన్ ఫ్రూట్ ను రెగ్యులర్ గా తీసుకోవాలి. ఎముకలు బలంగా ఉండాలంటే డ్రాగన్ ఫ్రూట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ప్రస్తుత కాలంలో కాలంతో సమయం లేకుండా అన్ని సమయాల్లో డ్రాగన్ ఫ్రూట్ అందుబాటులో ఉంటుంది. అయితే వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన డ్రాగన్ ఫ్రూట్ మాత్రమే తీసుకోవాలి. కల్తీగా మారిన డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వీటిని కొనుగోలు చేసే సమయంలో పాడైపోయినవి ఉన్నాయా లేవా అనేది చూడాలి. కడుపు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న



## రెండు పెగ్గులూ మంచిది కాదు.. క్యాన్సర్ వచ్చే అవకాశం..



: మద్యపానం హానికరం అని ఎన్నో రకాలుగా బోర్డులు కనిపించిన చాలామంది మద్యం తాగడం మారడం లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు.. రిలాక్స్ కావడానికి మద్యం తాగుతున్నామని చాలామంది చెబుతున్నప్పటికీ ఇది తాత్కాలికంగానే ఉపశమనం ఇస్తుందని.. దీర్ఘకాలికంగా అనేక వ్యాధులకు దారితీస్తుందని ఇప్పటికే ఎంతోమంది వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంతమంది గుండె సమస్యలు లేకుండా ఉండడానికి రోజుకు రెండు పెగ్గులు వేయడం నష్టం కాదని చెప్పినా.. మరి కొందరు మాత్రం రెండు పెగ్గులు కూడా ఇబ్బందికరమే అని.. మద్యం మొత్తం మానివేయడమే చాలా బెటర్ అని చెబుతున్నారు. అయితే తాజాగా నిర్వహించిన ఓ సర్వే ప్రకారం మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు లోకి వెళ్తే.. 2025 జనవరి లో అమెరికన్ సర్జన్ జనరల్ ప్రకారం.. లక్ష వరకు గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 20000 కేసులు మద్యం ద్వారా వచ్చిన వే అని గుర్తించారు. అలాగే అంతకుముందు 2023 సంవత్సరంలో ప్రచురించిన కొన్ని అధ్యయనాల ప్రకారం 70 శాతం మంది ఆల్కహాల్ బారినపడి ఆ తరువాత క్యాన్సర్ ముప్పునకు గురైనట్లు తేలింది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ప్రతి ఏడాది 7.5 లక్షల మంది మద్యం తాగిన వారు క్యాన్సర్కు గురైనట్లు తేలింది. ఇందులో భారత్లో 62,000, చైనాలో 2.8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలింది. మద్యం తాగడం వల్ల ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక సమస్యలు, కాలేయ సమస్యలు, నోటి క్యాన్సర్ వంటివి గుర్తించినట్లు కొందరు పరిశోధకులు తేల్చారు. అందువల్ల మద్యంలో ఎంతో కొంత అని అనకుండా మొత్తంగా మానివేయడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో మద్యంలో అనేక రకాల పదార్థాలు కలుస్తున్నాయని.. ఇవి ఒక్కోసారి విషయంగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా కల్తీ మద్యం సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. మొన్నటి వరకు బ్రాండెడ్ మద్యం మంచిదనే భావన ఉండేది. కానీ ఇప్పుడు మద్యం ఏదైనా శరీరానికి హానికరమే అని తెలుపుతున్నారు. చాలామంది మానసికంగా ప్రశాంతతకు అలాగే ఒత్తిడి నుంచి దూరం కావడానికి మద్యం సేవిస్తూ ఉంటారు. అయితే మద్యానికి బదులు ప్రత్యామ్నాయంగా ఇతర అలవాట్లు చేసుకోవాలని.. అవి ఆరోగ్యకరమైనవి ఉండాలని చెబుతున్నారు. మద్యం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందువల్ల దీనికి దూరంగా ఉండటమే మంచిది అని చెబుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో మహిళలు కూడా ఎక్కువగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇలా ఎక్కువగా మహిళలు మద్యం తాగిన వారిలో అధికంగా క్యాన్సర్ బారిన పడిన విషయాలు బయటకు వస్తున్నాయి. అంతేకాకుండా కొందరు సరదాగా వీకెండ్ లో తీసుకోవాలని అనుకున్న అది ముప్పుగానే పరిగణించాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే మద్యం అలవాటు ఉన్నవారు మానుకోవాలంటే మెల్లిగా దూరం కావాలని.. ఒకేసారి మద్యం మానివేయడం కూడా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

# 'మరణమాస్' టాక్: ఓటీటీ రెస్పాన్స్ ఎలా ఉంది?




ట్రైలర్ తోనే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసిన మలయాళ సినిమా 'మరణమాస్'. ఇటీవల OTT సోనీ లివ్ లో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. శివ ప్రసాద్ డైరెక్షన్‌లో రూపొందిన ఈ డార్క్ కామెడీ, కేరళలో ఒక నైట్ బస్సులో జరిగే అనూహ్య సంఘటనల చుట్టూ తిరుగుతుంది. బనానా కిల్లర్‌గా పిలిచే ఓ సీరియల్ కిల్లర్, స్థానిక ట్రబుల్‌మేకర్ లూక్ (బాసిల్ జోసెఫ్), అతని గర్ల్‌ఫ్రెండ్ జెస్సీ (అనిష్మ అనిల్‌కుమార్)తో సహా పలు పాత్రలు ఈ బస్సు ప్రయాణంలో చిక్కుకుంటాయి. సినిమా కథలో లూక్, ఓ వృద్ధుడి మరణంతో బస్సులో చిక్కుకుని, అనుమానిత కిల్లర్‌తో కలిసి ఈ రాత్రిని ఎలా గడుపుతాడనేది ఆసక్తికరంగా సాగుతుంది. బాసిల్ జోసెఫ్ తన డిఫరెంట్ పాత్రలో అద్భుతంగా నటించాడని, అతని కామెడీ టైమింగ్ సినిమాకు ప్లస్ అయ్యిందని ప్రేక్షకులు చెబుతున్నారు. అనిష్మ అనిల్‌కుమార్ కూడా జెస్సీగా తన వైబ్రంట్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంది. సిజు సన్నీ, రాజేష్ మాధవన్ పాత్రలు కూడా బాగున్నా యని, కానీ బాబు ఆంటోనీ పాత్రను మరింత బాగా ఉపయోగిం చుకోవచ్చని కొందరు అభిప్రాయ పడ్డారు. ట్రైలర్ లోనే హైలైట్ అయిన డార్క్ హ్యూమర్, సినిమా లో కూడా ప్రేక్షకులను నవ్విం చింది. ఈ సినిమా సీరియస్‌గా కనిపించే అంశా లను కూడా కామికల్‌గా చూపించడం బాగుంది, ముఖ్యంగా బస్సు జర్నీలో మధ్య భాగం ఆసక్తి కరంగా సాగింది అని నెటిజన్లు అంటున్నారు. నీరజ్ రెవి వైబ్రంట్ విజువల్స్, జెకె సంగీతం సినిమా క్విర్కీ టోన్‌కు సరిపోయాయని, కానీ సంగీతం లాంగ్ లాస్టింగ్ ఇంప్రెషన్ ఇవ్వలేదని కొందరు అభిప్రాయపడ్డారు. స్క్రీన్‌ప్లే కొన్ని చోట్ల నీరసంగా, డైలాగ్స్ సాగదీతగా ఉన్నాయని కొంతమంది విమర్శిం. సినిచారుమా మొదటి గంట కాస్త నెమ్మదిగా సాగినప్పటికీ, బస్సు జర్నీ మొదలైన తర్వాత కథలో వేగం, ఆసక్తి పెరిగాయని అంటున్నారు. లూక్-జెస్సీల రిలేషన్ షిప్‌ను ఒకే రాత్రిలో సరిచేయడం కొంత ఒప్పించ లేదని, ఎమోషనల్ డెప్త్ లోపించిందని కొందరు అభిప్రాయపడ్డారు. అయితే, సీరియల్ కిల్లర్ ఎస్కే, కండక్టర్ కథ, స్మశానంలో జరిగే సన్నివేశాలు ఆకర్షణీయంగా ఉన్నాయని ప్రేక్షకులు చెప్పారు. మొత్తంగా, 'మరణమాస్' ఒక టైమ్‌పాస్ డార్క్ కామెడీగా అందరినీ ఆకట్టుకుంది. మొదటి భాగం నెమ్మదిగా ఉన్నప్పటికీ, మధ్యలో డార్క్ హ్యూమర్, టెన్షన్‌తో సినిమా ఆసక్తికరంగా సాగుతుందని, అల్లరిగా సాగే డార్క్ కథలు ఇష్టపడే వారికి ఈ సినిమా నచ్చుతుందని పబ్లిక్ టాక్ నడుస్తోంది.

# ప్రభాస్ తో చేసినా లక్ కలిసి రాలేదు..!



మోడల్ గా రాణించి ఆ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి కెరీర్ మొదట్లో అవమానాలు ఎదుర్కొని ఆ తర్వాత వరుస విజయాలతో అదరగొట్టింది అందాల భామ కృతి సనన్. మోడలింగ్ లో ఆమె రేంజ్ వేరు అనిపించుకున్న తర్వాత తెలుగులో సూపర్ స్టార్ మహేష్ తో 1 నేనొక్కడినే సినిమాతో ఆమె సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చింది. ఐతే ఆ సినిమా కమర్షియల్ గా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు ఆ తర్వాత తెలుగులోనే నాగ చైతన్యతో దోచెయ్ సినిమా చేసింది కృతి సనన్. ఐతే అలా చిన్నగా బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంది. సినిమాలు వెబ్ సీరీస్ లు ఇలా హిందీ ఆడియన్స్ ని మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఏమైందో ఏమో కానీ సడెన్ గా అమ్మడి కెరీర్ గ్రాఫ్ పడిపోయింది. బాలీవుడ్ లో ఆమెకు ఉన్న క్రేజ్ ని చూసే రెబల్ స్టార్ చేసిన ఆదిపురుష్ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అందులో సీత పాత్రలో కృతి సనన్ ఇంప్రెస్ చేసింది. ఐతే ఆ సినిమా కూడా డిజాస్టర్ అవ్వడం వల్ల కృతి సనన్ మరింత ఇబ్బందుల్లో పడింది.

ఆదిపురుష్ తర్వాత మరో రెండు సినిమాలు చేసినా లాభం లేకుండా పోయింది ఐతే లాస్ట్ ఇయర్ వచ్చిన క్రూ సినిమాతో కాస్త బెటర్ అనిపించుకుంది కృతి సనన్. ప్రస్తుతం అమ్మడు తెరె ఇష్క్ మైన్ సినిమాలో నటిస్తుంది. ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో మరోసారి బాలీవుడ్ లో తన స్టామినా ప్రూవ్ చేసుకోవాలని చూస్తుంది కృతి సనన్. ఈ సినిమా టీజర్ తోనే ఆడియన్స్ కి షాక్ ఇచ్చేలా చేశారు మేకర్స్. కృతి సనన్ తో పాటు ఈ సినిమా ధనుష్ కి కూడా సంథింగ్ స్పెషల్ గా ఉంటుం దని అనిపిస్తుంది. కృతి సనన్ మాత్రం ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది.

తప్పకుండా అమ్మడు తన మార్క్ నటనతో ఆకట్టుకుంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఐతే ప్రభాస్ కృతి సనన్ జోడీ బాగుంది వాళ్లు చేసిన ఆదిపురుష్ ని పక్కన పెట్టి మళ్లీ ప్రభాస్ తో ఒక యాక్షన్ సినిమాలో కృతి సనన్ ని హీరోయిన్ గా ఫిక్స్ చేస్తే బాగుంటుందని ఆడియన్స్ అంటున్నారు. అలా జరిగితే మళ్లీ సౌత్ లో అదే ముఖ్యంగా తెలుగులో కృతి సనన్ కి మళ్లీ మంచి క్రేజ్ కొనసాగే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.

# కన్నడ స్టార్ ఇక్కడ అక్కడ బిజీ బిజీ..!

కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈమధ్య మళ్లీ తన దూకుడు పెంచారని చెప్పొచ్చు. UI సినిమాతో పాన్ ఇండియా అటెంప్ట్ చేసిన ఉపేంద్ర త్వరలో మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ తో రాబోతున్నారు. ఓ పక్క హీరోగా చేస్తూ మరోపక్క సపోర్టింగ్ రోల్ అది కూడా సినిమాలో ఇంపార్టెంట్ అనుకుంటే ఎలాంటి మొహమాటాలు లేకుండా చేస్తారు ఉపేంద్ర. ఈ క్రమంలో ఉపేంద్ర ప్రస్తుతం అటు తమిళ్ ఇటు తెలుగు రెండు క్రేజీ సినిమాల్లో వెరైటీ రోల్స్ చేస్తున్నారు. తెలుగులో రామ్ హీరోగా చేస్తున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో ఉపేంద్ర కటౌట్ కనిపించింది. అంటే సినిమాలో ఆయన రోల్ కూడా ఉంటుందనే టాక్ వినిపిస్తుంది. ఆంధ్రా కింగ్ తాలూకా లో ఉపేంద్ర ఉన్నాడా లేడా అన్నది త్వరలో తెలుస్తుంది. ఈ సినిమాతో రామ్ ఎలాగైనా హిట్ కొట్టాలని చూస్తున్నాడు. ఇదిలా ఉంటే మరోపక్క ఉపేంద్ర అటు తమిళ్ లో సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా చేస్తున్న కూలీ సినిమాలో కూడా ఒక సర్ ప్రైజ్ రోల్ లో కనిపించనున్నారు . లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వస్తున్న కూలీ సినిమాలో ఉపేంద్ర రోల్ అదిరిపోతుందని అంటున్నారు. సో కన్నడలో సోలో సినిమాలు చేస్తూనే మరోపక్క తెలుగు, తమిళ్ లో తన దాకా వచ్చిన సపోర్టింగ్ రోల్స్ లో మెప్పించాలని చూస్తున్నాడు ఉపేంద్ర.

తెలుగులో అయితే ఉపేంద్ర త్రివిక్రమ్ డైరెక్షన్ లో తెరకెక్కిన సన్నాఫ్ సత్యమూర్తి సినిమాలో నటించారు. ఆ సినిమాలో ఆ రోల్ కి ఆయనే పర్ఫెక్ట్ అనేలా చేశారు . ఇక ఇప్పుడు రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకాతో పాటు అటు రజినీ కూలీలో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు . ఈ సినిమాలతో మరోసారి సౌత్ ఆడియన్స్ ని ఆకట్టుకోనున్నారు ఉపేంద్ర. ఇక కన్నడలో ఆల్రెడీ ఆయన చేస్తున్న బుద్ధివంత, త్రిశూలం తో పాటు 45వ సినిమా కూడా సెట్స్ మీద ఉన్నాయి. ఈ సినిమాల తో మరో సారి ఉపేంద్ర తన వర్సటాలిటీ చూపించాలని చూస్తు న్నారు.

సౌత్ లో ఉన్న డ్యాషింగ్ యాక్టర్స్ లో ఉపేంద్ర ఒకరు. ఆయనకు తగిన పాత్ర పడితే మాత్రం రఫ్ఫాడిం చేస్తాడు.

సోలో గానే కాదు చిన్న రోల్ చేసినా దానికి పర్ఫెక్ట్ ఇంపాక్ట్ కలిగేలా చేస్తాడు ఉపేంద్ర. మరి రాబోతున్న ఈ సినిమాలతో ఉపేంద్ర ఎలా ప్రేక్షకులను ఆకట్టుకుంటారన్నది చూడాలి.



# సినిమా చిత్రం

# ఒక్క లిప్‌లాక్‌తో హీట్ పుట్టించిన కమల్



సీరియల్ కిస్సర్ గా ఇమ్రాన్ హష్మి ఒక బ్రాండ్ వేస్తే, అంతకుముందే కమల్ హాసన్, అమీర్ ఖాన్ లాంటి సీనియర్లు ఇలాంటి విద్యల్లో ఆరితేరి ఉన్నారు. ముఖ్యంగా సౌత్ నుంచి వెళ్లి బాలీవుడ్ కూడా లిప్ లాక్ వేయడం ఎలానో నేర్పిన ఘనుడు కమల్ హాసన్. నిజానికి నేటి బాలీవుడ్ సూపర్ స్టార్లు అందరూ కమల్ హాసన్ ముందు ఒకప్పుడు అరదండం వేసిన వాళ్లే. ఒక సౌత్ స్టార్ నార్త్ లో ఎదగడం ఇష్టం లేని కొందరు చేసిన కుట్రల కారణంగా కమల్ హాసన్ చివరికి సౌత్ కి వచ్చేయాల్సి వచ్చింది కానీ.... అసలు సిసలు కిస్సుల కిక్కు ఎలా ఉంటుందో హిందీ చిత్రసీమకు బాగా నేర్పించగలిగే ఘనుడిగా కమల్ పేరు చిరస్థాయిగా నిలిచేది. ఇప్పుడు మరోసారి లిప్ కిస్ కారణంగా కమల్ హాసన్ పేరు మార్మోగుతోంది. 60 ప్లస్ ఏజ్ లోను కమల్ ఘాటైన అదరచుంబనంతో అదరగొట్టేసాడు. మణిరత్నం - థగ్ లైఫ్ - లో చాలా అంశాలు చర్చగా మారగా, ఇందులో ప్రధానంగా కమల్ హాసన్ లిప్ లాక్ కూడా హైలైట్ అయింది. అసలు కమల్ లిప్ లాక్ వేసింది ఎవరితో? అంటూ ఆరాలు తీసారు. త్రిష లాంటి క్యూట్ గాళ్ తో అదిరిపోయే రొమాన్స్ చేస్తున్న కమల్, సీనియర్ నటి అభిరామితో ఘాటైన అదరచుంబనం లాగించేయడం ట్రైలర్ లో సెకను పాటు మెరిసే గ్లింప్స్ లా కనిపిస్తుంది. అయినా చాలా మంది దీనిని జూమ్ చేసి చూడటానికి కారణం కమల్ లిప్ లాక్ వేసింది త్రిషతో కాదు కదా! అని సందేహించడమే. త్రిషతో కమల్ సర్ ఘాటైన సన్నివేశాలకు కొదవేమీ లేదు. కానీ, దానిని కూడా కేవలం అరసెకను గ్లింప్స్ లా ట్రైలర్ లో పరిచయం చేసి వదిలేసారు మణి సర్. థగ్ లైఫ్ తో మరోసారి పాత ఫర్ములానే తిరిగి వాడేస్తున్న మణిరత్నం తండ్రి కొడుకుల వైరం నేపథ్యంలో రక్తి కట్టించే కథనే అల్లారు. థగ్స్ సామ్రాజ్యంలో ఆస్తులు, అంతస్తులు, అధికారానికి సంబంధించిన గొడవలను తెరపై రక్తి కట్టించేలా తెరకెక్కించారని అర్థమవుతోంది. ఇంతకుముందు - నవాబ్ - చిత్రంలో ఆస్తులు, అంతస్తుల కోసం అన్నదమ్ములు కొట్టుకుని చస్తారు. ఇప్పుడు ఏకంగా తండ్రి కొడుకులే తన్నుకు చస్తారు. మొత్తానికి రక్తి కట్టించే థగ్స్ కథలో కూడా తండ్రి కొడుకు సెంటిమెంటును జోడించి మణిరత్నం థియేటర్లలో హీట్ పుట్టించబోతున్నారు. ఈ చిత్రంలో మరోసారి కమల్ హాసన్, శింబు లాంటి స్టార్ల నుంచి అవార్డ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ చూడటం ఖాయమని ట్రైలర్ చెబుతోంది. మోస్ట్ అవైటెడ్ థగ్ లైఫ్ జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ట్రైలర్ సినిమాకి మంచి హైప్‌ను సృష్టించింది.

ఈ చిత్రాన్ని నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి శ్రేష్ట్ మూవీస్ ద్వారా తెలుగులో విడుదల చేస్తున్నారు. విక్రమ్ లాంటి హై ఇంటెన్స్ మూవీ తర్వాత కమల్ దానిని మరో స్థాయికి తీసుకెళతారా లేదా? అన్నది వేచి చూడాలి.

# సల్మాన్, అక్షయ్‌లని వెనక్కి నెట్టిన దళపతి!





పదేళ్ల క్రితం ఓ హీరో వంద కోట్ల క్లబ్‌లో చేరడం అంటే మామూలు విషయం కాదు. ఆ నెంబర్ గురించి ఆలోచించే వారే కాదు. కానీ - బాహుబలి- తరువాత సినిమాల బిజినెస్‌కు సంబంధించిన గేమ్ మొత్తం మారిపోయింది. బిజినెస్‌ని కొత్త కోణంలో చూడటం మొదలు పెట్టారు. లెక్కలూ మారిపోయాయి. ఇప్పుడు టాప్ స్టార్ల సినిమా హిట్ అంటే రూ.500 కోట్లు లేదా రూ.కోట్లు అనే ట్రెండ్ మొదలైంది. దీంతో స్టార్ హీరో సినిమా వంద కోట్లు రాబట్టడం అన్నది చాలా సర్వసాధరణగా మారింది. ఇప్పుడు రూ.200 కోట్లు రాబడితేనే గొప్పగా భావిస్తున్నారు. గత పదేళ్లలో %-%బాహుబలి%-%ని మిన హాయించి రూ.200 కోట్లు రాబట్టిన సినిమాలు తక్కువే. చాలా వరకు స్టార్లు ఈ మొత్తాన్ని దక్కించు కోవాలని ప్రయత్నించి విఫలమయ్యారు కూడా. కానీ తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ మాత్రం ఎనిమిది సార్లు ఈ ఫీట్‌ని సాధించిన హీరోగా నిలిచి ఆశ్చర్యపరిచాడు. బాలీవుడ్ హీరోలు సల్మాన్‌ఖాన్, అక్షయ్ కుమార్‌లకు సాధ్యం కానీ ఫీట్‌ని దక్కించుకుని వారిని రేసులో వెనక్కి నెట్టడం విశేషం. 2017లో విజయ్, అట్లీల కాంబినేషన్‌లో వచ్చిన - మెర్సల్ - మూవీ రూ. 200 కోట్ల మార్కుని దాటి వసూళ్లని రాబట్టింది. అదే తరహాలో సర్కార్, బిగిల్, మాస్టర్, బీస్ట్, వారీసు, లియో చిత్రాలు కూడా 200 కోట్లకు మించి వసూళ్లని దక్కించుకని విజయ్ సత్తా ఏంటో నిరూపించాయి. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో లోకేష్ సినిమాఇక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.600 కోట్లకు మించి వసూళ్లని సొంతం చేసుకుంది. ఇక వెంకట్ ప్రభుతో చేసిన - ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ - రూ.400 కోట్లకు పైనే రాబట్టింది. ప్రస్తుతం విజయ్ నటిస్తున్నభారీ పాన్ ఇండియా మూవీ - జన నాయగన్ - . హెచ్ వినోద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీతో విజయ్ సినిమాలకు గుడ్‌బై చెప్పబోతున్నాడు. ఈ సినిమా తరువాత రాజకీయాలకే పరిమితం కాబోతున్నాడు. రాజకీయపార్టీని ఇటీవలే ప్రకటించి వచ్చే తమిళనాడు ఎన్నికల కోసం సిద్ధం అఉవతున్నాడు. దీంతో - జన నాయగన్ - పై సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పూజా హెగ్డే, శృతిహాసన్, ప్రియమణి, బాబీ డియోల్, - ప్రేమలు - ఫేమ్ మమితా బైజు, వరలక్ష్మీ శరత్‌కుమార్, నరేన్, ప్రకాష్ రాజ్, గౌతమ్ మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీపై ఉన్న క్రేజ్‌తో నాన్ థియేట్రికల్ హక్కులు భారీ మొత్తానికి అమ్ముడు పోయాయి. ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలకు గానూ అమెజాన్ ప్రైమ్ రూ.121 కోట్లకు దక్కించుకోగా, శాటిలైట్ హక్కుల్ని సన్ టీవీ రూ.68 కోట్లకు సొంతం చేసుకుంది. అంటే థియేట్రికల్ బిజినెస్‌కు ముందే - జన నాయగన్ - రూ189 కోట్లని దక్కించుకోవడం విశేషం.

# వారికి చుక్కలు చూపిస్తున్న డిజిటల్ ప్లాట్‌ఫామ్స్!



కరోనా మహమ్మారి కారణంగా ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు మంచి క్రేజ్ ఏర్పడింది. నచ్చిన సినిమాలు, సిరీస్‌లు థియేటర్‌కు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి చూసే ఫెసిలిటీ ఉండటంతో చాలా వరకు ప్రేక్షకులు ఓటీటీలకు ఎడిక్ట్ కావడం మొదలైంది. దీంతో సినిమాలు, సిరీస్‌లని భారీ స్థాయిలో కొనడం ప్రారంభించిన ఓటీటీ ప్లాట్ ఫామ్‌లు వాటి ప్రవాహం భారీగా పెరగడంతో క్రమ క్రమంగా సినిమాలు, సిరీస్‌లని కొనడం తగ్గించి మేకర్స్‌కు షాక్ ఇవ్వడం మొదలు పెట్టాయి. కేవలం స్టార్ హీరోలు, స్టార్ ప్రొడక్షన్ కంపనీలు నిర్మించిన సిరీస్‌లు, సినిమాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ కొత్త మేకర్స్‌ని పక్కన పెడుతుండటంతో చాలా వరకు మేకర్స్ తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. అంతకు ముందు డిజిటల్ రైట్స్ కోసం భారీ మొత్తాన్ని అందించి చాలా వరకు నిర్మాతలకు లాభాల్ని అందించి సిరీస్‌లు, ఓటీటీ మూవీస్‌కు ఊతం ఇచ్చిన ఓటీటీలు ఇప్పుడు కేవలం సెలక్టీవ్‌గా సినిమాలు, సిరీస్‌లని మాత్రమే కొంటూ మిగతావారికి చుక్కలు చూపిస్తున్నాయి. తక్కువ బడ్జెట్‌లో ఓ మోస్తారు పేరున్న నటీనటులతో నిర్మించిన వాటికి పెద్దగా ఇంపార్టెన్స్ ఇవ్వడం లేదు. దీంతో చిన్న సినిమాలు, సిరీస్‌లు నిర్మిస్తున్న మేకర్స్ ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాకుండా ఈ మధ్య డిజిటల్ ప్లాట్ పామ్స్ కొత్త పద్ధతిని కూడా అనుసరిస్తున్నాయి. చాలా మంది సినిమాలు తీసివాటిని థియేటర్లలో రిలీజ్ చేసుకునే వీలు, డబ్బులు లేకపోవడంతో ఓటీటీలని ఆశ్రయిస్తున్నారు. అలా తీసుకొచ్చిన సినిమాలని పే పర్ వ్యూ పద్ధతిలో తీసుకుంటూ కొత్త తరహాలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు మేకర్స్ వాపోతున్నారు. చిన్న బడ్జెట్ సినిమాల నిర్మాతలకు తమ చిత్రాలని థియేటర్లలో రిలీజ్ చేయడానికి సరిపడా డబ్బులు ఉండటం లేదు. అంతే కాకుండాకాకుం పబ్లిసిటీకి బడ్జెట్ కేటాయించలేకపోతున్నారు. దీంతో ఓటీటీలు కూడా ఈ సినిమాలని తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. దీంతో దాదాపు 300 సినిమాలు ప్రస్తుతం రిలీజ్‌కు నోచుకోక పీకల్లోతు కష్టాల్ని ఎదుర్కొంటున్నాయని ఇన్ సైడ్ టాక్. శాటిలైట్ మార్కెట్ కూడా వీరికి డోర్లు క్లోజ్ చేయడంతో చిన్న సినిమాలు నిర్మించిన నిర్మాతలంతా ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారట. ఇది ఇప్పుడు టాలీవుడ్‌లో ప్రధాన సమస్యగా మారిందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ం

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620